ॐ

శ్రీః

# అష్టప్రాసహరిస్తవః

( లఘుటీకయా సహ )

కథాశేషయో రస్మత్పిత్రోః

జోగాంబాసుబ్బారాయయోః

స్మృత్యర్థమితి

సభక్తిక మర్పితో ఽయం గ్రంథః

శక సంవత్సరః-1946-క్రోధీ. చైత్ర-శుక్ల-నవమీ.

17-04- 2024

రచయితా

బొడ్డుచెర్ల మార్కణ్డేయ ప్రసాదః

101, ప్రైమ్ ఎంక్లేవ్,

అలకాపురి .

భాగ్యనగరమ్ - 500035

చరవాణీ : 9440260163

ॐ

శ్రీః

# అష్టప్రాసహరిస్తవః

( లఘుటీకతో)

ఈ గ్రంథం

మా తల్లిదండ్రులు, కీర్తిశేషులైన

జోగమ్మ, సుబ్బారావు వారలకు

భక్తితో అంకితం.

శక సంవత్సరము - 1946 క్రోధి - చైత్ర – శుక్ల - నవమి.

17-04-2024

రచయిత

బొడ్డుచెర్ల మార్కణ్డేయ ప్రసాద్

101, ప్రైమ్ ఎంక్లేవ్

అలకాపురి

భాగ్యనగరమ్ - 500035

చరవాణీ : 9440260163

## విజ్ఞప్తిః

మమ పదవిరమణానంతరం , 2016 తమవర్షే, భావపుర్యాం (ఆంధ్రదేశే బాపట్ల పట్టణే) నివసన్, కించిదివ గ్రంథానుశీలనం కుర్వన్, రామభద్రదీక్షితస్య కృతిం రామాష్టప్రాసస్తోత్రం అపఠమ్. అత్ర సర్వే చ శ్లోకాః శార్దూలవిక్రీడితాన్యేవ. విశేషతః – పాదే పాదే చ, యత్ ప్రాసాక్షరం తదేవాక్షరం పున ర్యతిస్థానానంతరం చ, స్వరవ్యంజనయో రుభయో రపిసామ్యేన కీలితం. అర్థాత్ – యది ప్రాసాక్షరం 'వ్యా' ఇతి చేత్, పాదచతుష్టయేఽపి ద్వితీయచతుర్దశస్థానేషు 'వ్యా' ఇత్యక్షరమేవ నిబద్ధం. తతః, సర్వేషు పద్యేషు చ, అష్టసు స్థానేషు ఏకమేవాక్షరం పునఃపున రాయాతి, శ్రావ్యతాం పుష్ణాతి చ. ఉపరి, ప్రాయశః, సంయుక్తాక్షరైః దుష్కరప్రాసనిబంధేన దీక్షితమహాశయాః శ్లోకానాం శ్రావ్యతాం అతీవ పర్యపోషయన్.

కాళిదాసకృత దేవీస్తుతి రశ్వధాటీవృత్తేషు నిబద్ధా. తస్మిన్ వృత్తే పాదే పాదే చ త్రిషు స్థానేషు ఏకమేవాక్షరం **అనువర్త్య**, కర్ణసుభగత్వం కరోతీతి సుప్రసిద్ధమేవ(ద్వైపాయనప్రభృతిశాపాయుధత్రిదివసోపానధూళిచరణామ్...).అన్యత్ర చ, భాగవతే గోపికాగీతవత్, కేషుచిత్ గ్రంథేషు క్వచిత్ క్వచిత్ ప్రాసనిబంధనం దృశ్యత ఏవ. కింతు, సంస్కృతశ్లోకేషు ప్రాసబంధ ఏవ అనియతే సతి, అష్టప్రాస నిబంధనం రుచిరమితి మమ అనుభూతి రభవత్. తథావిధేన శబ్దరామణీయకేన ఆకృష్టయా ధియా చ, ఆంధ్రేషు కోఽపి ఏతద్విధ మష్టప్రాసరచనం నాకరోదితి భావేన చ, అహమపి అష్టప్రాసహరిస్తవమ్ రచయితు ముత్సుకోఽభవమ్. మమ అశక్తతాం స్ఫుటం జానన్నపి కుతూహలజితమనసా రచనం ప్రారభే. కింతు, అనేకై రతర్కితై ర్విఘ్నైః ద్విత్రాణాం పద్యానాం రచనస్య పశ్చాత్, అస్య రచనం స్తబ్ధ మభవత్. బహువర్షానంతరం, మమ భాగ్యనగరే నివసతః, 2022 తమే వర్షే అసకృత్ రుగ్ణోఽపి బహుకార్యసక్తోఽపి, కథమపి గ్రంథ మిముం సమాపయమ్.

అధునా కానిచిత్ పద్యాని పునః సంయుజ్య గ్రంథమముం కించిదివ విస్తృత మకరవమ్.

శబ్దచమత్కారలేశం వినా, అస్మిన్ కోఽపి కవిత్వగంధ స్తు నాస్తీతి స్పష్ట మేవ. అల్పజ్ఞస్య మమ ప్రమాదాన్ క్షంతవ్యీకృత్య బుధాః ఏతత్కావ్యం సలీలమపి వీక్షంతే చేత్, మమ సాహసం ధన్య మిత్యేవ మన్యే.

మమ గ్రంథై రన్యైః సహ గ్రంథ మముం చ, మమ స్వస్రీయాయాః వైష్ణవీ కృష్ణాయాః స్మృత్యర్థం మయా భ్రియమాణాయాం జగద్వేద్యాం (website) న్యక్షిపమ్. www.vyshnavikrishnamemorial.in ఇత్యత్ర పశ్యత.

**ఇతి**

**మార్కణ్డేయప్రసాదః.** **భాగ్యనగర్యామ్,**

**1946 తమే శక సంవత్సరే. క్రోధిచైత్రశుక్లపంచమీతిథౌ, 13-04-2024**

## విజ్ఞప్తి

పదవిరమణం తరువాత 2016 వ సంవత్సరంలో బాపట్లలో ఉండగా ఏవో గ్రంథాలను చదువుతూ ఉండగా రామభద్రదీక్షితుడు వ్రాసిన రామాష్టప్రాసస్తోత్రాన్ని చదివాను. ఇందులో అన్ని శార్దూలవిక్రీడితవృత్తాలే. పైగా, ప్రతి శ్లోకంలో, ప్రాస స్థానంలో ఉన్న అక్షరం యతిస్థానం తరువాత కూడ స్వరసామ్యంతోసహా వస్తుంది. అంటే, ప్రాసాక్షరం కనుక 'వ్యా' ఐతే, పద్యం నాలుగు పాదాలలోను రెండవ పదునాలుగవ అక్షరాలు 'వ్యా' అనే వస్తాయి. ఆ రకంగా అన్ని శ్లోకాలలోను ఎనిమిది చోట్ల ఒకే అక్షరం పునరుక్తమౌతూ శ్రావ్యతను పెంచుతుంది. ఇదికాక, ఎక్కువగా దుష్కరప్రాసను వేస్తూ దీక్షితులు పద్యాల శ్రావ్యతను బాగా నిలిపారు.

కాళిదాసు రచించిన దేవీస్తుతి అశ్వధాటి వృత్తాలలో ఉన్నది. అందులో ప్రతిపాదంలో మూడేసి చోట్ల ఒకే హల్లు (ఒకే అచ్చుతో సహ) వస్తూ కర్ణసుభగత్వం కలిగిస్తూఉండటం ప్రసిద్ధమైన విషయమే ( ద్వైపాయనప్రభృతిశాపాయుధత్రిదివ సోపానధూళిచరణా...).ఇంక కొన్ని గ్రంథాలలో కూడ అక్కడక్కడ, భాగవతంలోని గోపికాగీతలలోలాగ, ప్రాసనిబంధనం కనబడుతూనే ఉంది.

కాని, సంస్కృతంలో మొదలు ప్రాసనియమమే అనియతమై ఉండగా అష్టప్రాసనియమం నడపటం చాల బాగున్నట్లు నాకు అనిపించింది. అటువంటి శబ్దరామణీయకం మీది వేడుకతోను , ఇటువంటి అష్టప్రాసను తెలుగుకవులలో ఎవరూ రచించలేదనే ఉద్దేశంతోను, నేను ఈ అష్టప్రాసహరిస్తవం వ్రాయటానికి పూనుకొన్నాను. నా అశక్తత నాకు బాగా తెలిసినా, కుతూహలానికి మనసు లొంగి, రచన మొదలు పెట్టాను. కాని, అనుకోని విఘ్నాలు ఎన్నో వచ్చి, రెండు మూడు పద్యాలు కాగానే ఈ రచన ఆగిపోయింది. ఇన్నేళ్ళ తర్వాత నేను భాగ్యనగరంలో నివసిస్తూ ఉండగా, తరచు అనారోగ్యం కలుగుతూ ఉన్నప్పటికి, చాలపనులలో మునిగి ఉన్నప్పటికీ, ఏదో విధంగా ఈ గ్రంథాన్ని **2022** లో ముగించాను. ఇప్పుడు

మరికొన్ని పద్యాలను కలిపి, గ్రంథాన్ని కొద్దిగా విస్తరించాను.

ఏదో కొంచెం శబ్దచమత్కారం తప్ప ఈ గ్రంథంలో కవిత్వవాసన ఏ మాత్రం లేదనేది స్పష్టమే. ఎరుక చాలని నా పొరబాట్లను క్షమిస్తూ, పండితులు ఈ గ్రంథాలను అలవోకగానైనా చూస్తే నా సాహసం ధన్యం అనే భావిస్తాను.

నా మిగిలిన పుస్తకాలతో పాటు దీనిని కూడ, నేను నా మేనగోడలు వైష్ణవీకృష్ణ స్మృత్యర్థం నడిపే జగద్వేదిలో (website లో) ఉంచాను. www.vyshnavikrishnamemorial.in లో చూడండి.

**మార్కణ్డేయప్రసాద్ .** **భాగ్యనగరం,**

**శక సంవత్సరం 1946-క్రోధి చైత్ర శుక్ల పంచమి. 13-04-2024.**

ఓం

శ్రీః

# అష్టప్రాసహరిస్తవః

## (లఘుటీకతో)

1. శ్రీకాంతాహృదయంగమం, శ్రితపదం నాకాధిపేన స్వయం ,
రాకాసోమసమానభాసిముఖ మస్తోకానుకంపాలయమ్,
స్వీకార్యార్తజనం స్వభక్తహృదయప్రాకార గుప్తం స్మరా-
మ్యేకాగ్రేణ హృదా భవాబ్ధితరణే నౌకాయితం తం హరిమ్

*చూ: అక్కడక్కడ స్పష్టతకొరకు తప్ప , ఈ టీకలో ప్రాయశః సంస్కృత సంప్రదాయప్రయోగాలకు తెలుగు భావమే వ్రాసాను . .*

టీక: శ్రీకాంతా-హృదయంగమమ్ = లక్ష్మికి మనోహరుడైనవాడిని,

స్వయమ్, నాక-అధిపేన, శ్రిత-పదమ్ = సాక్షాత్తు ఇంద్రుడే ఆశ్రయించిన పాదాలు గలవాడిని,

రాకా-సోమ-సమాన-భాసి-ముఖమ్ = పున్నమి చంద్రుడి వంటి ముఖం గలవాడిని,

అస్తోక-అనుకంపా-ఆలయమ్ = ఎంతో దయకు నెలవైనవాడిని,

స్వీకార్య-ఆర్త-జనమ్ = తనవారిగ చేసుకోదగ్గ ఆపన్నులు గలవాడిని,

స్వ-భక్త-హృదయ-ప్రాకార-గుప్తమ్ = తన భక్తుల హృదయాలు అనే కోటలో దాగి ఉన్న వాడిని,

భవా-అబ్ధి-తరణే, నౌకాయితమ్ = జన్మలు అనే సముద్రాన్ని దాటటానికి నౌక లాగ అయ్యే వాడిని,

తమ్, హరిమ్, ఏకాగ్రేణ, హృదా, స్మరామి = ఆ విష్ణువును, తదేకలగ్నమైన మనసుతో స్మరిస్తున్నాను.

ఇక్కడనుండి ఎనుబది పద్యాలలో కృష్ణస్తుతి.

2. **అష్టమ్యాముదితోఽష్టమో, హరితను ర్దృష్ట శ్చ, మా కంసతో**
**నష్టః స్యా దితి, నందమందిర మపాకృష్టశ్చ పిత్రా రహః,**
**ఇష్టః ప్రీతయశోదయా బహువిధైః పుష్టశ్చ మృష్టాశనై-,**
**రష్టప్రాస మిదం ప్రకృష్ట మవతా దష్టప్రియావల్లభః**

టీక: అష్టమ్యామ్, అష్టమః, ఉదితః = అష్టమి నాడు, ఎనిమిదవ కొడుకుగా పుట్టినవాడు,

పిత్రా, హరితనుః, దృష్టః, చ = తండ్రికి విష్ణురూపంతో కనబడ్డవాడును,

కంసతః. మా, నష్టః, స్యాత్, ఇతి = 'కంసుని వలన వీడు చావగూడదు' అని,

పిత్రా, రహః, నంద-మందిరమ్, అపాకృష్టః = తండ్రి చేత చాటుగా నందుడి ఇంటికి చేర్చబడ్డవాడు,

ప్రీత-యశోదయా, ఇష్టః, బహు-విధైః. మృష్ట-అశనైః, పుష్టః, చ = సంతోష పడ్డ యశోదకు ఇష్టుడై, ఆమె చేత రకరకాల మంచి తిండ్లచేత పెంచబడ్డవాడును,

అష్ట-ప్రియా-వల్లభః = ఎనిమిది మంది భార్యలకు నాథుడును, ఐనవాడు, అంటే కృష్ణుడు,

ఇదమ్, అష్టప్రాసమ్, ప్రకృష్టమ్, అవతాత్ = ఈ అష్టప్రాసం అనే కవితను బాగా కాపాడాలి.

*దీనిలో కృష్ణుడి జన్మవృత్తాంతం ఉంది.*

3. **లీలాలోకనజాలజాతభువనం, హేలాగతిశ్రీశ్రితం,**
**వ్యాలాగ్రేసరదేహ క్లృప్త తలిమం, వ్యాలాహితారోహిణమ్,**
**ఆలానాయితభక్తహృద్గతగజం, హాలాహలాశిప్రియం,**
**కాలాతీత మహం నమా మ్యసురరాట్కోలాహలధ్వంసినమ్.**

టీక: లీలా-ఆలోకన-జాల-జాత-భువనమ్ = అలవోక చూపులతోనే (పుట్టిన లోకములు గలవానిని) లోకాలను పుట్టించిన వానిని,

హేలా-గతి-శ్రీ-శ్రితమ్ = విలాసపు నడకతో వచ్చిన లక్ష్మి ఆశ్రయించిన వానిని,

వ్యాల-అగ్రేసర-దేహ-కల్ ప్త-తలిమమ్ = నాగులలో శ్రేష్ఠుడైన శేషుని పరపుగా చేసుకొన్న వానిని,

వ్యాల-అహిత-ఆరోహిణమ్ = నాగులకు శత్రువైన గరుడునిపై ఎక్కేవాడిని (అంటే, గరుడుడు వాహనంగా ఉన్న వానిని),

ఆలానాయిత-భక్త-హృత్-గత-గజమ్ = తనకు కట్టుకొయ్యలలాగ ఔతున్న భక్తుల మనసులను చేరిన ఏనుగువంటి వానిని,

హాలాహల-ఆశి-ప్రియమ్ = హాలాహలాన్ని తిన్న శివుడికి ఇష్టుడైన వానిని,

కాల-అతీతమ్ = కాలానికి అందని వానిని,

అసుర-రాట్-కోలాహల-ధ్వంసినమ్ = రాక్షసరాజుల హడావిడిని పోగొట్టే (వానిని గురించి ) వానికి , అంటే విష్ణువుకు,

అహమ్, నమామి = నేను నమస్కరిస్తున్నాను.

4. దుష్టాన్ హంతు, మపారభారహరణాత్ తుష్టాం చ కర్తుం క్షితిం,
శిష్టాన్ పాతు మసద్భయాత్, కలయితుం నష్టాం చ ధర్మక్షతిం
సృష్టా యేన యుగే యుగే బహువిధా ఇష్టావతారాః స్వకాః,
సాష్టాంగం ప్రణమామి తం పదవిధౌ స్పష్టార్థసంసిద్ధయే

టీక: దుష్టాన్, హంతుమ్ = చెడ్డవాళ్ళను చంపటానికి,

అపార-భార-హరణాత్, క్షితిమ్, తుష్టామ్, కర్తుమ్, చ = పెనుబరువును తొలగించటంద్వారా భూమిని సంతోషపెట్టటానికి,

అసత్-భయాత్, శిష్టాన్, పాతుమ్ = చెనటుల వలన కలిగే భయం నుండి మంచివాళ్ళను కాపాడటానికి,

ధర్మ-క్షతిమ్, నష్టామ్, కలయితుమ్, చ = ధర్మానికి కలిగిన హానిని పోగొట్టటానికి,
యుగే, యుగే, బహు-విధాః, స్వకాః, ఇష్ట-అవతారాః = ప్రతియుగంలోను, రకరకాలైన తనకు కావలసిన తన అవతారాలు
యేన, సృష్టాః, తమ్ = (ఎవనిచేత సృష్టించబడ్డాయో) ఎవడు సృష్టించాడో, (వానిని గురించి) వానికి ,
పదవిధౌ, స్పష్ట-అర్థ-సంసిద్ధయే, స-అష్ట-అంగమ్, ప్రణమామి = శబ్దనిర్మాణంలో స్ఫుటమైన అర్థం సిద్ధించటం కోసం సాష్టాంగప్రణామం చేస్తున్నాను.

5. మూర్ధాలంకృతమౌళిరత్నరుచిభిః స్వర్ధామరాట్ త్వత్పదం,
వార్ధారాభి రగాత్ పయోభవభవో, నిర్ధార్య శక్తిం తవ,
గీర్ధారాభిరహం తు నౌమి లఘుధీ ర్దుర్ధాతృకల్పా దహో,
స్పర్ధాళుక్షణదాచరాన్ గమయతో దుర్ధామ, తద్ధామ, తే .

టీక: తవ, శక్తిమ్, నిర్ధార్య,త్వత్-పదమ్ = నీ శక్తిని నిశ్చయించుకొని,నీ పాదాన్ని,
స్వః-ధామ-రాట్, మూర్ధ-అలంకృత-మౌళి-రత్న-రుచిభిః, అగాత్ = స్వర్గరాజైన ఇంద్రుడు, తన తలమీది కిరీటపు రత్నాల కాంతులతో చేరాడు
(ఇంద్రుడు తన కిరీటపు తల నీ పాదాలకు తాకించి నమస్కరించాడు.)
పయోభవ-భవః, వాః-ధారాభిః, త్వత్-పాదమ్-అగాత్ = (పద్మం నుండి పుట్టిన) బ్రహ్మ , నీటి ధారలతో నీ పాదాన్ని చేరాడు (అంటే, నీ పాదాలను నీటితో కడిగాడు.)
అహో! దుః-ధాతృ-కల్పాత్, దుః-ధీః, అహమ్, తు = అబ్బా! పాడు బ్రహ్మ సంకల్పం వల్ల అల్ప బుద్ధినైన నేను మాత్రం,
స్పర్ధాళు-క్షణదాచరాన్, దుః-ధామ, గమయతః, తే, తత్, ధామ = శత్రువులైన రాక్షసులను దుర్గతి పట్టించే నీ ప్రసిద్ధమైన పరాక్రమాన్ని,
గీర్ధారాభిః, నౌమి = వాగ్ధారలతో స్తుతిస్తాను.

*బ్రహ్మ,ఇంద్రుడు, ఇద్దరూ కృష్ణుడి మహిమను తెలుసుకొన్న ఘటనల ప్రసక్తి ఇది.*

6. ఆరాద్బ్రహ్మముఖైః స్తుతం సురవరై రారాధనార్థాగతైః,
శ్రీరామారమణం, ఫణీశశయనే వారాం నిధౌ శాయినం,
ధారాపాతవిముక్తశాతవిశిఖై ర్ఘోరాహవే రక్షసాం
వీరాన్ ఘ్నంత, మనంతసజ్జనసుఖద్వారావతారం భజే.

టీక: ఆరాధన-అర్థ-ఆగతైః = సేవించటానికి వచ్చిన

బ్రహ్మ-ముఖైః, సుర-వరైః, ఆరాత్, స్తుతమ్ = బ్రహ్మ మున్నగు దేవతాముఖ్యులు చేరువనుండి స్తుతించేవానిని,

వారాం నిధౌ, ఫణీశ-శయనే, శాయినమ్ = సముద్రంలో శేషతల్పం మీద శయనించే వానిని,

ఘోర-ఆహవే, ధారా-పాత-విముక్త-శాత-విశిఖైః = దారుణమైన యుద్ధంలో తెంపు లేక వదిలిన వాడి బాణాలతో

రక్షసామ్, వీరాన్, ఘ్నంతమ్ = రాక్షసవీరులను చంపే వానిని,

అనంత-సత్-జన-సుఖ=ద్వార-అవతారమ్ = లెక్క లేనంత మంది సజ్జనుల సుఖానికి మార్గాలైన అవతారాలను కలిగిన (=తాల్చిన)వానిని,

శ్రీ-రామా-రమణమ్, భజే = శ్రీకాంతకు భర్త ఐన విష్ణువును సేవిస్తాను.

7. యం ఖ్యాంతి ప్రభురి త్యశేషఋషయః సంఖ్యానదూరాస్పదం,
తం ఖ్యాతుం న మమాస్తి శక్తి, రరిభృత్-శంఖ్యాదినామస్తుతమ్,
సంఖ్యాతీతగుణో ఽవదత్, స్వగురుతాం సంఖ్యావదిష్టః స్వయం
స్వాం ఖ్యాతిం స తు దేవహూతితనయః సాంఖ్యాఖ్యయోగం సృజన్

టీక: అశేష-ఋషయః, యమ్, ప్రభుః, ఇతి, ఖ్యాంతి = సమస్తఋషులు ఎవడిని ఈశ్వరుడని చెప్పుతారో,

సంఖ్యాన-దూర-ఆస్పదమ్ = చెప్పటానికి అందని స్థానంలో ఉన్నవాడు,

అరిభృత్-శంఖీ-ఆది-నామ-స్తుతమ్ = చక్రధారి, శంఖధారి మొదలైన పేర్లతో పొగడబడ్డవాడు, ఐన

తమ్, ఖ్యాతుమ్, మమ, శక్తిః, న, అస్తి = అతడిని గురించి చెప్పటానికి నాకు శక్తి లేదు.

సంఖ్యావత్-ఇష్టః, సంఖ్యా-అతీత-గుణః = విద్వాంసులకు ఇష్టుడు, ఎన్నరానన్ని గుణాలు ఉన్నవాడు, ఐన

దేవహూతి-తనయః, సః, తు, పురా = ఆ దేవహూతితనయుడు మునుపు,

సాంఖ్య-ఆఖ్య-యోగమ్, సృజన్, స్వ-గురుతామ్, స్వామ్, ఖ్యాతిమ్, స్వయమ్, అవదత్ = సాంఖ్యయోగాన్ని సృష్టిస్తూ *(తద్ద్వారా)*, తన ఆచార్యత్వాన్ని, తన గొప్పదనాన్ని తానే చెప్పాడు.

*ఇది కపిలావతారకథాప్రసక్తి.*

8. గ్రాహాకృష్టసరోనిమగ్నకరిరాట్-హాహారవాన్ శృణ్వతో,
గేహాత్ తత్క్షణమేవ నిర్గతవతో, వాహాదికాన్ న్వేచ్ఛతః
ఊహాతీతదయాం శ్రయే తవ, మయి స్నేహాదరం దర్శయన్
మోహాఖ్యాతిబలిగ్రహచ్ఛిదభయవ్యాహారదానం కురు.

టీక: గ్రాహ-ఆకృష్ట-సరః-నిమగ్న-కరి-రాట్-హాహారవాన్, శృణ్వతః = మొసలి లాగగా సరస్సులో మునిగిపోయిన ఏనుగు చేసిన హాహారావాలను విని,

వాహ-ఆదికాన్, న, ఇచ్ఛతః, తతత్-క్షణమ్, ఏవ, గేహాత్, నిర్గతవతః. తవ, = వాహనం మొదలైనవాటికోసం చూడకుండ, ఆ క్షణమే ఇల్లు వెలువడ్డ నీయొక్క,

ఊహ-అతీత-దయామ్, శ్రయే = ఊహకందని దయను ఆశ్రయిస్తాను.

మయి, స్నేహ-ఆదరమ్, దర్శయన్ = నా పట్ల ప్రేమతో ఆదరాన్ని చూపిస్తూ,

మోహ-ఆఖ్య-అతిబలి-గ్రహ-ఛిత్-అభయ-వ్యాహార-దానమ్, కురు = మోహం అనే

అతిశక్తిమంతమైన మొసలిని నరకటానికి అభయవాక్యదానం చేయి.

*ఇది గజమోక్షణకథ.*

9. ఆదావబ్జభవప్రతారణపటుం వేదాపహారోద్ధతం
మాదాక్రాంతహృదం పయోధిశరణాసాదాధికం సోమకమ్,
ఆదాయానిమిషాకృతిం దివిషదాం హ్లాదాయ హత్వా, పున-
ర్వేదాన్ యో విధయే దదౌ సతు మమ స్యాదాశ్రయః శ్రీహరిః

టీక: ఆదౌ, అబ్జభవ-ప్రతారణ-పటుమ్=ముందుగా బ్రహ్మను మోసగించ గలిగినవానిని,

వేద-అపహార-ఉద్ధతమ్ = వేదాలను దొంగిలించటంతో విర్రవీగుతున్న వానిని,

మాద-ఆక్రాంత-హృదమ్ = మదానికి లోబడ్డ మనసు గలవానిని,

పయోధి-శరణ-ఆసాద-అధికమ్ = సముద్రాన్ని ఆశ్రయించటం ద్వారా అధికుడైన వానిని,

సోమకమ్ = సోమకుడనే రాక్షసుడిని,

దివిషదామ్, హ్లాదాయ, అనిమిష-ఆకృతిమ్, ఆదాయ, హత్వా = దేవతల సంతోషం కోసం, చేపరూపాన్ని ధరించి చంపి,

వేదాన్, పునః, విధయే, యః, దదౌ, సః, శ్రీహరిః, మమ, ఆశ్రయః, స్యాత్ = వేదాలను మరల బ్రహ్మకు ఎవడు ఇచ్చాడో, ఆ శ్రీహరి నాకు ఆశ్రయం కావాలి.

*ఇది మత్స్యావతార కథ.*

10. క్షీరాబ్ధౌ మథితే సుధార్థ మృభుభి ర్గీరాంగకై ర్దానవైః,
నీరాంతఃపతితే చ మందరగిరౌ త్రై రాహితే మంథవత్,
ఆరాద్ధ స్స్వ మభూ ర్నిమగ్నకుధరోద్ధారాయ కూర్మాకృతిః
సారాసామ్య! సుధాప్రతర్పితసురం నారాయణం త్వాం నుమః

టీక: ఋభుభిః, ఘోర-అంగకైః, దానవైః = దేవతలు, ఘోరాకారులైన దానవులు (దేవతల చేత, దానవుల చేత ),

సుధా-అర్థమ్, క్షీర-అబ్ధౌ, మథితే = అమృతం కోసం పాలకడలినిని చిలుకగా (పాల కడలి చిలుకబడగా),

తైః, మంథవత్, ఆహితే, మందర-గిరౌ, నీర-అంతః, పతితే = వాళ్ళు కవ్వం లాగ ఉంచిన మందరపర్వతం నీటిలో పడిపోతే,

ఆరాద్ధః, త్వమ్ = వాళ్ళచేత  ఆరాధించబడిన నీవు,

నిమగ్న-కుధర-ఉద్ధారాయ, కూర్మ-ఆకృతిః, అభూః = ఆ మునిగిన కొండను పైకి ఎత్తటానికి తాబేలురూపం గలవాడివైనావు.

సార-అసామ్య! సుధా-ప్రతర్పిత-సురమ్, నారాయణమ్, త్వామ్, నుమః =శక్తిలో సాటిలేని వాడా!అమృతంతో దేవతలను (దేవతలనే, రాక్షసులను కాదు) సంతోషపెట్టిన నారాయణుడివైన నిన్ను స్తుతిస్తాము.

*ఇది కూర్మావతారకథ.*

11. స్వౌజఃప్రాభవతో, వరా దపి విధే ర్భ్రాజన్ హిరణ్యాక్షకో,
నైజక్రూరతయాంబుధౌ నిహితవాన్ క్ష్మాం జంతుభీకృత్, యదా,
వ్యాజస్వీకృతయజ్ఞపోత్రివపుషో రాజంతి పూజా స్తదా
తేజఃక్రాంతదిశో హరే తవ మరుద్రాజప్రధానైః కృతాః

టీక: హరే! = ఓ విష్ణూ!

స్వ-ఓజః-ప్రాభవతః, విధేః, వరాత్, అపి, భ్రాజన్, హిరణ్యాక్షకః = తన బలం ప్రభావంవలన, బ్రహ్మ వరంవలన కూడ వెలుగొందుతున్న హిరణ్యాక్షుడు,

నైజ-క్రూరతయా, జంతు-భీ-కృత్, క్ష్మామ్, అంబుధౌ, నిహితవాన్, తదా = తన సహజక్రూరత్వంతో జీవులకు భయం కలిగించేవాడై, భూమిని నీటిలో ముంచినప్పుడు,

వ్యాజ-స్వీకృత-యజ్ఞ-పోత్రి-వపుషః, తేజః-క్రాంత-దిశః, తవ = ఒక నెపంతో యజ్ఞవరాహరూపం ధరించి , తేజస్సుతో దిక్కులన్నిటినీ నింపుతున్న నీకు,
మరుత్-రాజ-ప్రధానైః, కృతాః, పూజాః, రాజంతి = ఇంద్రుడు మొదలైన వాళ్ళు చేసిన పూజలు ప్రకాశిస్తూ ఉన్నాయి (గొప్పగా ఉన్నాయి.).
*ఇది వరాహావతారకథ.*

12. డింభం దైత్యవిరోధివిష్ణుభజనారంభం, సకోపోగ్రసం
రంభం భర్జయతో హిరణ్యకశిపోః, స్తంభం హఠాత్ భిందతః
" కిం భక్తాత్ర హరి స్తవే" తి వదతో, దంభం మహత్, మందిర-
స్తంభప్రోత్థనృసింహరూప మశుభాళిం భంక్తు మీడే సదా.

టీక: దైత్య-విరోధి-విష్ణు-భజనా-ఆరంభమ్, డింభమ్ = దైత్యులకు శత్రువైన విష్ణువును సేవించే పనిలో ఉన్న బాలుడిని,
స-కోప-ఉగ్ర-సంరంభమ్, భర్జయతః = కోపంతో భీకరమైన ఆరభటంతో బెదిరిస్తూ (ఉండగా),
భక్త, అత్ర, తవ, హరిః, కిమ్, ఇతి, వదతః = "భక్తుడా!, ఇక్క డ నీ విష్ణువు ఉన్నాడా?" అని అంటూ
హిరణ్యకశిపోః,స్తంభమ్, హఠాత్, భిందతః, = హిరణ్యకశిపుడు గభాలున స్తంభాన్ని పగులగొట్టగా,
మందిర-స్తంభ-ప్రోత్థ-నృసింహ-రూపమ్ , మహత్, దంభమ్ = భవనపు స్తంభం నుండి పుట్టినది, గొప్పది, ఐన మాయానరసింహరూపాన్ని,
అ-శుభ-ఆళిమ్, భంక్తుమ్, సదా, ఈడే =అశుభాలను నాశనం చేయటానికని, ఎల్లప్పుడు భజిస్తాను.
*ఇది నరసింహావతారకథ.*

13. సంజాతవ్యసనేషు నాకిషు బలేః, కంజాసనాద్యర్థితః
త్వం జాతః ఖలు వామనోఽదితిసుతః , కంజాక్ష! యాతో బలిమ్
త్వాం జానన్నపి, తే దదౌ స త్రిపదాం క్ష్మాం జాత్వదాతా, ఽథ గాం .
భుంజాన స్త్వమభూ స్త్రివిక్రమతనుః కంజాతజాణ్డాతిగః

టీక: కంజాక్ష = పద్మాలవంటి కన్నులు ఉన్నవాడా!

బలేః, నాకిషు, సంజాత-వ్యసనేషు = బలి వలన దేవతలు కష్టలపాలైఉండగా,

కంజాసన-ఆది-అర్థితః, త్వమ్ = బ్రహ్మాదులు కోరగా, నీవు

అదితి-సుతః, వామనః, సంజాతః, బలిమ్, యాతః, ఖలు = అదితికి కొడుకుగా

వామనుడివై పుట్టావు, బలి దగ్గరకు వెళ్ళావు గదా!

జాతు, అ-దాతా, సః = ఏనాడూ దానం ఇవ్వటం మానని ఆ బలి,

త్వామ్, జానన్, అపి, తే, త్రిపదామ్, క్ష్మామ్, దదౌ = నిన్ను తెలిసిఉండికూడ, నీకు

మూడు అడుగుల భూమిని ఇచ్చాడు.

అథ, గామ్, భుంజానః, త్వమ్ = ఆ తరువాత, ఆ భూమిని నీ ఆధీనతలోనికి

తీసుకొంటూ, నీవు

త్రివిక్రమ-తనుః, కంజాతజ-అణ్డ-అతిగః, అభూః = త్రివిక్రమరూపంతో బ్రహ్మాణ్డాలను

మించి పోయావు.

*ఇది వామనావతారకథ.*

14. భూమీభారహరో, వధే నృపతినాం వామీభవచ్చేతసాం
కామీ త్వం, జమదగ్నిసూను రభవో భూమీశ! రామాఖ్యయా,
భూమీశాన్ పితృదోషభీషణరుషా భూమీతలే ఽపాతయః.
స్వామీ త్వం రిపురక్తతర్పితపితా సామీక్షణైః రక్ష మామ్.

టీక: భూమీ-ఈశ = భూమికి భర్త ఐనవాడా!

భూమీ-భార-హరః, త్వమ్ = భూమికి భారాన్ని పోగొట్టే నీవు,

వామీభవత్-చేతసామ్, నృపతినామ్, వధే, కామీ = దుష్టమనస్కులైన రాజులను చంపటం మీద కోరికతో,

రామ=ఆఖ్యయా, జమదగ్ని-సూనుః, అభవః = రాముడు అనే పేరుతో జమదగ్నికి కొడుకుగా పుట్టావు.

పితృ-దోష-భీషణ-రుషా, భూమీ-ఈశాన్, భూమీ-తలే, అపాతయః = తండ్రిపట్ల చేసిన దోషంవలన వచ్చిన భయంకరకోపంతో, భూములను ఏలే రాజులను నేలగూల్చావు.

రిపు-రక్త-తర్పిత-పితా, స్వామీ, త్వమ్ = శత్రువుల రక్తంతో పితరులకు తర్పణాలు ఇచ్చిన ఏలికవు నీవు,

సామి-ఈక్షణైః, మామ్, రక్ష = నీ అరచూపులతో (కడగంటి చూపులతో) నన్ను కాపాడు.

*ఇది భార్గవరామావతారకథ.*

15. ఆశాధీశజయోద్ధురాశరపతే ర్నాశాయ జాతో నరో,
యోऽశాంతా నవధీద్వనే మునిసవక్లేశావహాన్ రాక్షసాన్,
ఐశానం చ ధను ర్బభంజ, పితృవాక్యావశాత్ యయౌ యో వనం,
కీశానీకసహాయకో దశముఖం యోऽశాతయత్, తం నుమః

టీక: ఆశా-అధీశ-జయ-ఉద్ధుర-ఆశర-పతేః, నాశాయ = దిక్పాలకులను గెలవటంతో విర్రవీగే రాక్షసరాజుయొక్క నాశనానికై

నరః, జాతః , యః = నరుడిగా పుట్టిన ఎవడు,

వనే, ముని-సవ-క్లేశా-ఆవహాన్ = అడవిలో ముని (విశ్వామిత్రుడు) యాగానికి ఇబ్బందులు కలిగించే

అ-శాంతాన్, రాక్షసాన్, అవధీత్ = అశాంతులైన రాక్షసులను చంపాడో,

యః, ఐశానం, చ, ధనుః, బభంజ = ఎవడు, శివుని వింటిని కూడ విరిచాడో,

యః, పితృ-వాక్-పాశాత్, వనమ్, యయౌ = ఎవడు తండ్రిమాటకు కట్టుపడి అడవికి పోయాడో,

కీశ-అనీక-సహాయకః, యః, దశముఖమ్, అశాతయత్ = కోతుల సేన సైదోడుగా ఎవడు రావణుడిని చంపాడో,

తమ్, నుమః = వానిని స్తుతిస్తాం.

*ఇది రఘురామావతారకథ.*

16. క్షేమార్థం జగతాం దురాత్మదనుజస్తోమాన్ బహూన్ నాశయన్,
భూమాతుః సుఖమావహన్ యదనుజః శ్రీమాన్ సుధీమానితః,
రామాఖ్యం యదువంశవారిధివిధుం భామాభిరామం చ తం,
సీమాహీనపరాక్రమం భుజబలోద్దామారిభీమం నుమః .

టీక: జగతామ్, క్షేమ-అర్థమ్ = లోకాల క్షేమం కోసం,

దుః-ఆత్మ-దనుజ-స్తోమాన్, బహూన్, నాశయన్ = దుష్టులైన ఎందరో రాక్షసుల సమూహాలను నాశనం చేస్తూ,

భూ-మాతుః, సుఖమ్. ఆవహన్ = భూమాతకు సుఖాన్ని కలిగించేవాడు,

శ్రీమాన్, సుధీ-మానితః, యత్-అనుజః, తమ్ = గొప్పవాడు, సజ్జనులు ఆదరించేవాడు ఐన వాడు, ఎవరి తమ్ముడో, వానిని,

రామ-ఆఖ్యమ్ = రాముడు అనే పేరున్న వానిని,

యదు-వంశ-వారిధి-విధుం= యదువంశం అనే సముద్రానికి చంద్రుడివంటి వానిని,

భామా-అభిరామమ్, చ, = స్త్రీలకు మనోహరుడైనవాడిని,

సీమా-హీన-పరాక్రమమ్ = అవధిలేని పరాక్రమం గలవానిని,

భుజ-బల-ఉద్దామ-అరి-భీమమ్, నుమః = భుజబలంతో ఉద్దండులైన శత్రువులకు సైతం భయంకరుడైన వానిని, స్తుతిస్తాము.

*ఇది బలరామావతారకథ.*

17. హింసాయాయసతాం చ ధర్మవిహతిధ్వంసాయ యః ప్రోద్యతో,
హంసాబ్జాక్షియుగో, గతి ర్మతిమతాం సంసారబంధచ్ఛిదామ్,
యం సాంబాదిసురాః స్తువంతి,విహతాఽఘం సాత్వతానాం ప్రభుం,
తం సాందీపనిశిష్య మేవ శరణం కంసారి మేకం భజే

టీక: హంస-అబ్జ-అక్షి-యుగః= సూర్యుడు, చంద్రుడు, రెండు కనులుగా ఉన్నవాడు,
సంసార-బంధ-ఛిదామ్, మతిమతామ్, గతిః = సంసారబంధాన్ని తెంచుకొనే బుద్ధిమంతులకు దిక్కైనవాడు,
ధర్మ-విహతి-ధ్వంసాయ = ధర్మహానిని పోగొట్టటానికి,
అ-సతామ్, హింసాయై, చ = దుర్మార్గులను వధించటానికి
ప్రోద్యతః, యః = ఉద్యుక్తుడైనవాడు ఎవడో,
విహత-అఘమ్,సాత్వతానామ్, ప్రభుమ్, యమ్ = పాపాలను పోగొట్టే వాడు, యాదవులకు ప్రభువు, ఐన ఎవరిని,
సాంబ-ఆది-సురాః, స్తువంతి = శివుడు మున్నగు దేవతలు స్తుతిస్తూ ఉంటారో,
సాందీపని-శిష్యమ్, తమ్, కంస-అరిమ్, ఏకమ్ ఏవ, శరణమ్, భజే = సాందీపని శిష్యుడైన ఆ కంసారిని (కృష్ణుడిని) ఒక్కడిని మాత్రమే శరణు పొందుతాను.

*దీనిలో కృష్ణావతారంలోని కొన్ని సంగతుల ప్రసక్తి ఉంది.*

18. కంసాదేశవశాం, నిజప్రభురిపుధ్వంసార్థినీ మాగతాం,
హింసాయై స్తనపాయినాం వ్రజవధూత్తంసాకృతిం పూతనామ్
తాం సాకం పయసా ఽసుభిశ్చ రహితాం హంసార్చితో యోఽకరోత్,
సంసారార్ణవతారణాయ నిరతం తం సాభిలాషో భజే

టీక: కంస-ఆదేశ-వశామ్ = కంసుని ఆనతికి లోబడినదీ,

నిజ-ప్రభు-రిపు-ధ్వంస-అర్థినీమ్ = తన స్వామి శత్రువుల నాశనాన్ని కోరుతున్నదీ,

స్తన-పాయినామ్, హింసాయై = పాలు తాగే పిల్లలను చంపటానికి

వ్రజ-వధూ-ఉత్తంస-ఆకృతిమ్, ఆగతామ్, తామ్, పూతనామ్ = చక్కని గొల్ల పడుచు రూపంలో వచ్చినదీ, ఐన ఆ పూతనను,

పయసా,సాకం, అసుభి,చ,రహితామ్= పాలతోపాటు ప్రాణాలు కూడ లేనిదానినిగా

హంస-అర్చితః,యః, అకరోత్, తమ్ = యోగులు పూజించిన వాడు ఎవడు చేసాడో, అతనిని,

సంసార-అర్ణవ-తారణాయ, నిరతమ్, స-అభిలాషః, భజే = జన్మమరణచక్రమనే సముద్రాన్ని దాటించటానికని, ఎప్పుడూ ఆసక్తి కలిగి సేవిస్తాను.

*దీనిలో పూతనావధప్రసక్తి ఉంది.*

19. నానావస్తుయుతం త్రిమాసశిశునా స్వేనాంఘ్రిణా లీలయా
మానాతీతబలేన తాడిత మనో యేనాభవ చ్చూర్ణితమ్,
' కేనాభూ త్కథమేత' ది త్యతిభయాధీనాత్మనా క్రందతీ
దీనా నందసతీ య మాప్య జగృహే నో౽నాథనాథో౽వతు.

టీక: మాన-అతీత-బలేన, యేన, త్రి-మాస-శిశునా = లెక్కకందనంత బలమున్న, మూడు నెలల వయసున్న, ఏ శిశువుచేత –

స్వేన, అంఘ్రిణా, తాడితః = తనకాలితో తన్నబడి,

నానా-వస్తు-యుతమ్, అనః = రకరకాలైన వస్తువులతో కూడిన (నిండిన) బండి,

చూర్ణితమ్, అభవత్ = పిండి ఐపోయిందో,

ఏతత్, కేన, కథమ్, అభవత్ = “ఇది ఎవనివలన/ఎందుకు ఐంది? ఎట్ల ఐంది?” అని,

అతి-భయ-అధీన-ఆత్మనా, క్రందతీ, దీనా, నంద-సతీ = ఎంతో భయానికి లోనైన మనసుతో అరుస్తూ, దైన్యంతో యశోద,

యమ్, ఆప్య, జగృహే = ఎవనిని చేరి పట్టుకొన్నదో,

సః, అ-నాథ-నాథః, అవతు = అనాథరక్షకుడు, కాపాడాలి.

20. భృత్యో బాలజిఘాంసుకంసనృపతే ర్వాత్యోగ్రరూపం వహ-
 న్నేత్యోపాంత ముపాంశు యం ఖలు వియద్గత్యోరువేగో ऽహరత్ ,
 దైత్యో యస్య శిశో ర్వపుర్గురుతయా వ్రాత్యో గళగ్రాహిణః,
 మృత్యో రేవ వశం జగామ, స బుధస్తుత్యో ऽస్తు నాథో మమ .

టీక: బాల-జిఘాంసు-కంస-నృపతేః, భృత్యః, వ్రాత్యః, దైత్యః = చిన్న పిల్లలను చంపగోరే కంసరాజు సేవకుడైన దుష్ట రాక్షసుడు (తృణావర్తుడు),

వాత్యా-ఉగ్ర-రూపమ్, వహన్, ఉపాంశు, ఉపాంతమ్, ఏత్య = భయంకరమైన సుడిగాలి రూపంతో ఏకాంతంగా దగ్గరకు వచ్చి,

ఉరు-వేగః, వియత్-గత్యా, యమ్ ఖలు, అహరత్ = చాల వేగంగా ఆకాశమార్గాన, ఎవరిని అపహరించుకొని పోయాడో,

గళ-గ్రాహిణః, యస్య, శిశోః, వపుః-గురుతయా = గొంతు పట్టుకొన్న ఏ బాలుడి శరీరభారానికి

మృత్యోః, ఏవ, వశమ్, జగామ = ఆ రాక్షసుడు చావు పాలే ఐనాడో,

బుధ-స్తుత్యః, సః, మమ, నాథః, అస్తు = విద్వాంసులు స్తుతించిన ఆ శిశువు, నాకు దిక్కు కావాలి.

ఇది తృణావర్తవధం.

21. దుర్గాధోత్సుకకంసశంకితహృదో మార్గాంతరం పశ్యతో
 గర్గా ద్యః స్వకులార్హసంస్కృతి మగాత్ స్వర్గాధిపేడ్యో రహః
 సర్గాదిప్రళయాంతవిశ్వరచనావర్గాధికారీ చ యో,
 భర్గాదిప్రణుతః స మాం కరుణయా దుర్గాణి సంతారయేత్.

టీక: స్వర్గ-అధిప-ఈడ్యః, యః = ఇంద్రుడిచేత సైతం పొగడదగ్గ (వాడు) ఎవడు, దుః-గాథా-ఉత్సుక-కంస-శంకిత-హృదః, గర్గాత్ = పాడు వార్తలపట్ల ఆసక్తి చూపించే కంసుడికి భయపడ్డ గర్గుడి ద్వారా

రహః, స్వ-కుల-అర్హ-సంస్కృతిమ్, అగాత్ = రహస్యంగా తన కులానికి తగ్గ సంస్కార క్రియలను (నామకరణాదులు) పొందాడో,

సర్గ-ఆది-ప్రళయ-అంత-విశ్వ-రచనా-వర్గ-అధికారీ, చ, యః = సృష్టి మొదలుకొని ప్రళయం వరకు, లోకనిర్మాణానికంతటికీ అధికారి కూడయునో,

భర్గ-ఆది-ప్రణుతః, సః = శివుడు మొదలైనవారిచేత నుతించబడ్డవాడు ఐన అతడు,

కరుణయా, మామ్, దుర్గాని, సంతారయేత్ = దయతో నన్ను కష్టాలు దాటించాలి.

*ఇందులో, కంసుడికి తెలియకుండ రహస్యంగా గర్గుడు వచ్చి కృష్ణుడికి నామకరణాదులు చేసిన వృత్తాంతం ప్రసక్తం.*

22. పుత్రస్తే వ్రజమందిరేషు కురుతే హ్యత్ర స్తవ ద్దుష్క్రియాః,
చిత్రం లబ్ధు మశక్య ఏష నితరా, మత్ర స్థితః సాధువత్,
కుత్ర స్యాత్ శిశు రేవ, మి త్యుపగతా మాత్రంతికే గోపికాః
పుత్రం యం ప్రతి సంవదంతి  స మమ స్తోత్రస్య పాత్రం భవేత్

టీక: 'తే, పుత్రః, అ-త్రస్త-వత్, వ్రజ-మందిరేషు, దుః-క్రియాః, కురుతే' = "నీ కొడుకు, భయమే లేనివాడిలాగ, వ్రేపల్లెలోని ఇళ్ళలో పాడు పనులు చేస్తున్నాడు."

"చిత్రం! ఏష, లబ్ధుమ్, నితరామ్, అ-శక్యః " = " వింత! ఇతడు పట్టుకోవటానికి ఏ మాత్రం వల్లగానివాడు!"

"సాధువత్, అత్ర, స్థితః" = "మంచివాడిలాగా, ఇక్కడ నిలబడ్డాడు."

"శిశుః, ఏవం, కుత్ర, స్యాత్? " ,ఇతి= "పిల్లవాడు ఇలా (ఇటువంటి పిల్లవాడు) ఎక్కడ ఉంటాడు? " అని,

ఉపగతాః, గోపికాః = చెంతచేరిన గోపికలు,

మాతృ-అంతికే, యం, పుత్రమ్, ప్రతి, సంవదంతి = తల్లి దగ్గర ఏ బిడ్డను గురించి మాటలాడుతున్నారో,

సః, మమ, స్తోత్రస్య, పాత్రమ్, భవేత్ = వాడు, నా స్తోత్రానికి పాత్రం కావాలి.

23. ఏతే ఖ్యాంతి మృదం త్వ మత్సి కిల కిం జాతేతి పృష్టోంబయా
నైతే సత్యగిరో ఽత్ర పశ్య వదనే మా తేఽస్తు శంకేతి యః
భూతేజఃఖజలానిలార్కశశిభవ్రాతేన మాత్రే జగత్,
భూతేశః స్వముఖే ప్రదర్శిత మధాత్, పాతేష్టద శ్చాస్తు సః

టీక: "ఏతే, ఖ్యాంతి, త్వమ్, మృదమ్, అత్సి కిల! కిమ్, జాత!" ఇతి = "వీళ్ళు అంటున్నారు, నీవు మట్టి తింటున్నావట! ఏం నాయనా! " అని,

అంబయా, పృష్టః = తల్లి అడిగితే (తల్లిచేత అడుగబడినవాడు),

"ఏతే, సత్య-గిరః, న. = "వీళ్ళు నిజంచెప్పేవాళ్ళు కారు.

అత్ర, వదనే, పశ్య = ఇక్కడ నోటిలో చూడు.

తే, శంకా, మా, అస్తు " ఇతి = నీకు సందేహము వద్దు. " అని,

భూత-ఈశః, యః, = సమస్తభూతపతి ఐనవాడు ఎవడు,

భూ-తేజః, ఖ, జల, అనిల, అర్క, శశి, భ-వ్రాతేన, జగత్ = భూమి, అగ్ని, ఆకాశం, నీరు, వాయువు, సూర్యుడు, చంద్రుడు, నక్షత్రాల గుంపులతో సహ , విశ్వాన్ని ,

స్వ-ముఖే, మాత్రే, ప్రదర్శితమ్, అధాత్, సః = తన నోటిలో తల్లికి ప్రత్యక్షంగా కనబడేటట్లు చేసాడో, వాడు

పాతా, ఇష్టదః, చ, అస్తు = కాపాడే వాడు, కోరికలను ఇచ్చేవాడు కూడ కావాలి.

24. మాత్రా ధూర్త ఉలూఖలే నియమితో విత్రాసనార్థం గుణైః,
సత్రా తేన గతోఽర్జునాగయుగళం, తత్రాంతరాఽఽవిశ్య, యః,

**సూత్రాకర్షణభగ్నతత్తరుయుగ, స్తత్రాగరూపస్థితౌ**

**పుత్రావర్థపతే రమోచయ దుభౌ, స త్రాయతాం మాం విభుః.**

**టీక: విత్రాసన-అర్థమ్, మాత్రా, గుణైః, ఉలూఖలే, నియమితః, యః, ధూర్తః =**
**భయపెట్టటానికని, తల్లిచేత తాళ్ళతో రోటికి కట్టబడ్డ ఏ తుంటరి,**
**తేన, సత్రా, అర్జున-అగ-యుగళమ్, గత్వా, తత్ర, అంతరా, ఆవిశ్య = దానితో (రోటితో)**
**సహ జంట మద్ది చెట్ల దగ్గరకు పోయి, అక్కడ వాటి మధ్యలో దూరి,**
**సూత్ర-ఆకర్షణ-భగ్న-తత్-తరు-యుగః = తాడు లాగటం ద్వారా ఆ జంట చెట్లను**
**కూలిచాడో,**
**తత్ర, అగ-రూప-స్థితౌ, అర్థపతేః-పుత్రౌ, ఉభౌ, అమోచయత్ = అక్కడ చెట్లరూపంలో**
**ఉన్న కుబేరుడి కొడుకుల నిద్దరినీ విడిపించాడో,**
**సః, విభుః, మామ్, త్రాయతామ్ = ఆ స్వామి నన్ను కాపాడాలి.**

***కృష్ణుడు చిన్నప్పుడు, తన తల్లి తనను కట్టివేసిన రోటిని లాగుతూ మద్దిచెట్లను కూల్చి, నారదశాపవశాత్ అక్కడ ఆ చెట్ల రూపంలో ఉన్న నలకూబరుడిని, మణిగ్రీవుడిని, ఆ శాపం నుండి విడిపించిన కథ ఇందులో ప్రసక్తం.***

25. **క్షేప్తా విక్రయిణీగృహీతపిటకే క్ల్ప్తాంజలే స్తణ్డులాస్ ,**

**ప్రాప్తాయాం ఫలసంతతౌ తు పిటకే దీప్తాస్ మణీస్ యో వ్యధాత్**

**తృప్తా సా ఫలవిక్రయిణ్యపి యతః ప్రాప్తా ముదం విస్మితా,**

**గోప్తా స వ్రజవాసినాం మమ ధియో లుప్తా మహంతాం క్రియాత్.**

**టీక: క్ల్ప్త-అంజలేః, తణ్డులాన్, విక్రయిణీ-గృహీత-పిటకే, క్షేప్తా, యః =**
**కూర్చిపట్టిన దోసిటి నుండి ధాన్యాన్ని, (పండ్లు ) అమ్ముకొనే స్త్రీ చేతిలోని గంపలో**
**పోసే వాడు ఎవడు,**
**ఫల-సంతతౌ, ప్రాప్తాయాం, తు = పండ్లు తనకు అందగానే,**
**పిటకే, దీప్తాస్, మణీస్, వ్యధాత్ = గంపలో మెరిసిపోయే మణులను కలిగించాడో,**

యతః, సా, ఫల-విక్రయిణీ, అపి, తృప్తా, విస్మితా, ముదమ్, ప్రాప్తా = దేనివలన ఆ పండ్లు అమ్ముకోనే స్త్రీ కూడ తృపిపడి, ఆశ్చర్యంతో సంతోషపడ్డదో,

వ్రజ-వాసినామ్, గోప్తా, సః = వ్రేపల్లెలో నివసించే వాళ్ళకు రక్షకుడైన వాడు,

మమ, ధియః, అహంతామ్, లుప్తామ్, క్రియాత్ = నా మనసునుండి అహంకారాన్ని పోగొట్టాలి.

*కృష్ణుడు ఒకసారి, దోసెడు ధాన్యంతో పండ్లను కొని, తనచేతిలో ఆ పండ్లు పడగానే ఆ పండ్లగంపను రత్నాలతో నింపిన కథ ఇక్కడ* ప్రసక్తం. భాగవతంలో ఈ విషయాన్ని చెప్పే శ్లోకాలను కొందరు ప్రక్షిప్తాలు *అంటారు.*

26. నందాత్రాస్య తవాత్మజస్య విపదో, బృందావనం గమ్యతాం
నందాయే త్యుపనందబోధనవశా, ద్యం దారకం రక్షితుమ్
నందాద్యాః సకళత్రధేను మనసాం బృందాని బద్ధ్వా యయుర్-
బృందాం ప్ర, త్యఖిలాః యమేవ చ జగు శ్ఛందాత్ స్త్రియః ,సోఽవతు.

టీక: "నంద! అత్ర, అస్య, తవ, ఆత్మజస్య, విపదః." = నందా! ఇక్కడ, నీ కొడుకు ఐన వీడికి ఆపదలు (వస్తూ ఉన్నవి.).

"నందాయ, బృందావనం,గమ్యతామ్.ఇతి"=" సంతోషంకోసం ( = హాయిగా), బృందావనానికి పోదాం." అని,

ఉపనంద-బోధన-వశాత్ = ఉపనందుడు అనే ఆయన ఉపదేశాన్ని బట్టి,

యమ్, దారకమ్, రక్షితుమ్, నంద-ఆద్యాః = ఏ శిశువును రక్షించుకోవటానికి, నందుడు మొదలైన వాళ్ళు,

స-కళత్ర-ధేనుమ్, అనసామ్, బృందాని, బద్ధ్వా, బృందామ్, ప్రతి, యయుః = కుటుంబాలతోను, ఆవులతోను, బండ్లు కట్టుకొని బృందావనానికి వెళ్ళిపోయారో,

యమ్, ఏవ, అఖిలాః, స్త్రియః,చ, ఛందాత్, జగుః = ఎవడి గురించి మాత్రమే స్త్రీలందరూ తమకిష్టమైనట్లు పాడారో/కీర్తించారో,

సః, వాడు, అవతు = కాపాడాలి.

*ఇందులో, నందాదులు బృందావనానికి తమ నివాసాన్ని మార్చుకొన్న కథ ప్రసక్తం.*

27. ధావ న్నగ్రభువా సహోపయమునం గోవర్ధనాద్ర్యంతికే
ధావద్భిః సఖిభి శ్చ గోపతనయై ర్యో వత్సపాలోఽభవత్,
దేవః ప్రాకృతవ చ్చచార వివిధై ర్యో వర్తనై ర్మానుషైః,
సోఽవ త్వంతరమిత్రతో, బహువిధశ్రీవర్ధనోఽప్యస్తు నః

టీక: అగ్రభువా, సహ, ధావన్ = అన్నతో సహ పరుగు తీస్తూ,

ధావద్భిః, సఖిభిః, గోప-తనయైః, చ, సహ = పరుగులు పెట్టుతున్న తన మిత్రులైన గోపబాలకులతో కూడ కలసి,

ఉపయమునమ్, గోవర్ధన-అద్రి-అంతికే, యః, వత్స-పాలః, అభవత్ = యమునా నది దగ్గరలో, గోవర్ధనపర్వతానికి సమీపంలో,ఎవడు ఆవుదూడల కాపరిగా ఐనాడో,

యః, దేవః, వివిధైః, మానుషైః, వర్తనైః, ప్రాకృతవత్, చచార = ఏ దేవుడు రకరకాలైన మానవచేష్టలతో సాధారణుడిలాగా మెలిగాడో,

సః, అంతః-అమిత్రతః, అవతు = వాడు, అంతఃశత్రువుల బారినుండి కాపాడాలి,

సః,నః, బహు-విధ-శ్రీ-వర్ధనః, అపి, అస్తు = అతడు మాకు వివిధసంపదలను పెంచే వాడు కూడ కావాలి.

ఇందులో, శ్రీకృష్ణుడు పసివయసులో ఆవుదూడలను కాసిన కథ ప్రసక్తం.

28. వత్సాకారధరే నరాశిని శనై ర్వత్సావనం త్వాం గతే,
వత్సాసుగ్రహణోత్కకంసదయితే త్వత్సాదనేచ్ఛావతి,
మృత్సాలీన మథా హి తం కరయుగే నోత్సార్య వృక్షే క్షిపన్
యత్సాధ్వీ త్యనదన్ హి గోపతనయా స్తత్సాధుహృ త్స్వద్య చ .

టీక: వత్స-అసు-గ్రహణ-ఉత్క-కంస-దయితే, నరాశిని= పసిపిల్లల ప్రాణాలను

తీయటానికి ఉత్సహించే కంసుడికి ఇష్టుడైన రాక్షసుడు,

**త్వత్-సాదన-ఇచ్ఛవతి, వత్స-ఆకార-ధరే = నిన్ను చంపాలనే కోరిక కలిగి, ఆవు దూడ రూపం ధరించి**

**వత్స-అవనం, త్వామ్, శనైః, గతే = ఆవుదూడలను కాస్తూ ఉన్న నిన్ను మెల్లగా చేరగా,**

**తమ్, కర-యుగేన, ఉత్సార్య, వృక్షే, క్షిపన్ = వాడిని రెండుచేతులతో ఎత్తి చెట్టుమీద విసరికొట్టుతూ**

**మృత్స్నా-లీనమ్, అధాః, హి = మట్టిలో కలిసిపోయేటట్లు చేసావు కదా!**

**యత్, గోప-తనయాః, సాధు, ఇతి, అనదన్, తత్ = దేనిగురించి ఐతే గోపబాలకులు “భలె భలే” అని అరచారో, అది,**

**అద్య, చ, సాధు-హృత్సు = ఇప్పటికి కూడ సజ్జనుల మనసులలో ఉన్నది. (ఆ విషయాన్ని ఇప్పటికీ భక్తులు తలచుకొంటూనే ఉన్నారు.)**

***ఇందులో, కృష్ణుడు వత్సాసురుడిని చంపిన కథ ఉన్నది.***

**29. పారేగ్రామ ముపస్థితస్య సరస స్తీరే వయస్యై ర్వృతో,**
**నీరేచ్ఛాపరవత్సపాయితజలో నీరేణ తృప్తః స్వయమ్,**
**ఘోరే హంతు ముపాగతే ఘనబకాకారే నరాదే, సుహృ-**
**ద్వారే పశ్యతి తం దదార తృణవ, ద్వ్యే౽రే ర్యమః సో౽వతు.**

**టీక: నీర-ఇచ్ఛాపర-వత్స-పాయిత-జలః = దప్పిగొని ఉన్న ఆవుదూడలకు** నీటిని త్రాగించినవాడు,

**స్వయమ్, నీరేణ, తృప్తః = స్వయంగా తాను సైతం నీటిని త్రాగి తృప్తిచెందినవాడు,**

**పారేగ్రామమ్, సరసః, తీరే, వయస్యైః, వృతః, స్థితః = ఊరిబయట చెరువు గట్టున మిత్రులు చుట్టుకూడగా ఉన్నవాడు,**

**ఘన-బక-ఆకారే, ఘోరే, నరాదే, హంతుమ్, ఉపాగతే = పెద్ద కొంగ రూపంతో**

భయంకరుడైన రాక్షసుడు తనను చంపటానికి రాగా,

అరేః, యమః, యః = శత్రువుపాలిటి యముడైన ఎవడు,

సుహృత్-వారే, పశ్యతి = తన మిత్రబృందం చూస్తూ ఉండగా

తమ్, తృణవత్, దదార = ఆ రాక్షసుడిని గడ్డిపోచ లాగా చీల్చివేసాడో,

సః, అవతు = అతడు, కాపాడాలి.

ఇందులో కృష్ణుడు బకాసురుడిని చంపిన కథ ప్రసక్తం.

30. మత్వా త్వద్వధ మాగతే త్వజగరో భూత్వా స్థితే ఽఘే ఽసురే ,
గత్వా తద్గళగహ్వరం పృథుతను ర్భూత్వా ఽథ నిర్భిద్య తం,
సత్త్వానాం సఖినాం చ రక్షణ మధాః , ధృత్వా మయీషద్దయాం
స త్వాశు త్వ ముపేత్య మా మవ, హతాఘత్వా త్తతః శం లభే

టీక: అఘే, అసురే,త్వత్-వధమ్,మత్వా, ఆగతే = అఘుడు అనే రాక్షసుడు, నిన్ను చంపదలచి వచ్చి ,

అజగరే, భూత్వా, స్థితే = కొండచిలువగా ఐ ఉండగా,

తత్-గళ-గహ్వరమ్, గత్వా, అథ, పృథు-తనుః, భూత్వా, నిర్భిద్య, తమ్ =వాడి గొంతు అరలోనికి దూరి, ఆ తరువాత నీ శరీరాన్ని పెద్దదిగా చేసి, వాడిని చీల్చి,

సత్త్వానామ్, సఖినామ్ చ, రక్షణమ్, అధాః = జంతువుల యొక్క, నీ మిత్రుల యొక్క రక్షణను చేసావు.

సః తు, త్వమ్,మయి, ఈషత్. దయామ్, ధృత్వా = అట్లాంటి వాడవైననీవు, నా పట్ల కొంచెం దయదాల్చి,

ఆశు, ఉపేత్య, మామ్, అవ = త్వరగా వచ్చి నన్ను కాపాడు.

తతః, హత-అఘత్వాత్, శమ్, లభే = అందువలన, పాపాలను పోగొట్టుకోవటం ద్వారా మేలు పొందుతాను.

ఇందులో కృష్ణుడు అఘాసురుడిని చంపిన కథ ప్రసక్తం.

31. గోపై స్త్వం పశుపాలనే ఽర్కకరసంతాపైధితక్షుద్బృహత్
తాపైః పర్యుషితం బుభోజిథ సుహృల్లాపై ర్హసన్ హాసయన్ ,
భూపైరప్యనవాప్య మేవ మునిభి ర్జాపైకలోలై శ్చ తత్.
పాపైకప్రవణం సమస్తదురితాక్షేపై ర్విభో! రక్ష మామ్!

టీక: పశు-పాలనే, త్వమ్ = పసులను కాస్తూ ఉన్నప్పుడు, నీవు,
అర్క-కర-సంతాప-ఏధిత-క్షుత్-బృహత్-తాపైః,గోపైః = ఎండవేడికి ఆకలి హెచ్చి ఉన్న గోపకులతో కలసి,
సుహృత్-లాపైః, హసన్, హాసయన్ = మిత్రులతో చేసే సరదా సంభాషణలతో నవ్వుతూ నవ్విస్తూ,
పర్యుషితం, బుభోజిథ = చలిది అన్నాన్ని తిన్నావు.
భూపైః, అపి, జాప-ఏక-లోలైః, మునిభిః, అపి = రాజులకు గాని, జపాలలో మునిగి ఉండే మునులకుగాని,
తత్, అ-అవాప్యం, ఏవ = అది (నీతో కలసి తినటం) అందరానిదే.
విభో! పాప-ఏక-ప్రవణమ్, మామ్ = స్వామీ! పాపాలలో మాత్రమే నిమగ్నుడనై ఉండే నన్ను,
సమస్త-దురిత-ఆక్షేపైః, రక్ష = అన్ని పాపాలనూ తోసివేయటం ద్వారా కాపాడు.
కృష్ణుడు గోపులతో కలసి గోవులను కాస్తూ, వారితోపాటు చలిది తిన్న కథ ఇది.

32. పూర్వాచారవిరుద్ధశైలభజనాత్ దుర్వారకోపాకులే
సర్వాన్ భీషయితుం వ్రజే బహుఘనౌఘైర్వాసవే వర్షతి,
దూర్వాకాణ్డసుఖం ధృతః కుధరభిద్గర్వాద్రిదంభోళినా
గీర్వాణస్తుత! సప్తరాత్ర మచలో వార్వారణార్థం త్వయా

టీక: సర్వ-అధిప! గీర్వాణ-స్తుత! = అందరికీ అధిపుడవైనవాడా! దేవతలందరిచే

పొగడబడినవాడా!

పూర్వ-ఆచార-విరుద్ధ-శైల-భజనాత్ = పూర్వాచారానికి వ్యతిరేకమైన కొండ పూజ వలన (గోవర్ధనపర్వతాన్ని అర్చించటం వల్ల)

వ్రజే, సర్వాన్, భీషయితుమ్ = వ్రేపల్లెలో అందరినీ భయపెట్టాటానికి,

వాసవే, దుర్వార-కోప-ఆకులే, బహు-ఘన-ఓఘైః, వర్షతి = ఇంద్రుడు పట్టరాని కోపంతో కలవరపడి పెక్కు మేఘాలద్వారా వర్షిస్తుంటే,

కుధర-భిత్-గర్వ-అద్రి-దంభోళినా, త్వయా = కొండలను నరకిన ఇంద్రుడి గర్వం అనే కొండకు వజ్రం వంటి నీ చేత,

వాః-వారణ-అర్థమ్, సప్త-రాత్రమ్, అచలః = నీటిని అడ్డగించటానికి, ఏడు దినాల పాటు, కొండ,

దూర్వా=కాణ్డ-సుఖమ్, ధృతః! = గడ్డికాడను పట్టుకొన్నంత సుకరంగా పట్టుకొనబడింది! ( = నీవు కొండను పట్టుకొన్నావు.)

*ఇది గోవర్ధనపర్వతోద్ధరణ కథ.*

33. మాహాత్మ్యం తవ వీక్షితుం కమలజోఽ పీహాం వహన్ సంవ్యధాత్
మాహావత్సకగోపవస్తుహరణం, స్వోహా త్త్వమావిద్య తత్,
మాహావత్సకగోపకాదికతనువ్యూహాన్ త్వమేవోఢవాన్ ,
హా హా త్వాం శరదంతదృష్టవిభవో మోహాకులోఽస్తౌ ద్విధిః

టీక: కమలజః, అపి, తవ, మాహాత్మ్యమ్, వీక్షితుమ్. ఈహామ్, వహన్ = బ్రహ్మ కూడ, నీ గొప్పతనాన్ని చూడటానికి కోరిక పూని,

మాహా-వత్సక-గోప-వస్తు-హరణం, సంవ్యధాత్ = ఆవుల, దూడల, గోపకుల, వస్తువుల అపహరణాన్ని కలిగించాడు.

త్వమ్, స్వ-ఊహాత్, తత్, ఆవిద్య = నీవు నీ ఊహద్వారా ఆ విషయాన్ని తెలుసుకొని,

మాహా-వత్సక-గోపక-ఆదిక-తను-వ్యూహాస్, త్వమ్, ఏవ, ఊఢవాస్ (ఊహిథ) = ఆవులు, లేగలు, గోపకులు మొదలైనవాటి  దేహాల రూపాలను, నీవే ధరించావు.

హా హా! = ఆహా! ఆశ్చర్యం!

శరత్-అంత-దృష్ట-విభవః, మోహ-ఆకులః, విధిః, త్వామ్, అస్తౌత్ =  ఏడాది చివరన, నీ గొప్పతనాన్ని చూచిన బ్రహ్మ, తికమక పడి, వికలుడై, నిన్ను స్తుతించాడు.

కృష్ణావతారమప్పుడు, బ్రహ్మ గోగోపకులను దాచి , కృష్ణుడిని పరీక్షించబోయి భంగపడినకథ ఇది.

34. మిత్రాభీష్టకృతే త్వమగ్రజయుతో యత్రాసురో ధేనుక-
స్తత్రాగాః, స సమాపతత్ ఖరతను ర్విత్రాసయస్ పశ్యతః.
త్రాత్రా సానుచరో బలేన స హతః, సుత్రామవంద్య! త్వయా
సత్రా తాళవనే ఫలాని బుభుజు ర్గోత్రాః యథేష్టం హరే!

టీక: మిత్ర-అభీష్ట-కృతే, అగ్రజ-యుతః,త్వమ్ = మిత్రుల కోరినదానికోసం, అన్నతోకలసి నీవు

అసురః,ధేనుకః, యత్ర, తత్ర, అగాః = అసురుడైన ధేనుకుడు ఉన్నచోటకు వెళ్ళావు.

సః, ఖర-తనుః, పశ్యతః, విత్రాసయస్, సమాపతత్ = అతడు ( ధేనుకుడు), గాడిద మేనితో, చూసేవాళ్ళను భయపెట్టుతూ వచ్చి పడ్డాడు.

త్రాత్రా, బలేన, స-అనుచరః, సః, హతః = కాపాడుతూ ఉన్న బలరాముడిచేత, తన అనుచరులతో సహ వాడు చంపబడ్డాడు.

సుత్రామ-వంద్య! హరే! = ఇంద్రుడు పొగడదగ్గ  ఓ హరీ!

త్వయా, సత్రా, గో-త్రాః, యథా-ఇష్టమ్, తాళ-ఫలాని, బుభుజుః = నీతో సహ, గోపకులందరూ ఇష్టం వచ్చినట్లుగా తాటికాయలను తిన్నారు.

గాడిద రూపంలో ఉన్న ధేనుకుడిని బలరాముడు చంపగా, గోపకులందరు అక్కడి తాటితోపులలోని  తాటికాయలను తిని ఆనందించిన కథ ఇది.

35. ఘోరక్ష్వేళవిమోక్షదూషితపయఃపూరం ప్రాదాత్ కాళియం
దూరం ద్రావయితుం తదాయతఫణావారం పదా ఽఽక్రమ్య యః
వారంతఃఫణిశీర్షరంగతలనృత్యారంభధుర్యోఽమరై-
ర్వారంవార మభిష్టుతః స దయయా మాం రంజయత్వంజసా

టీక: ఘోర-క్ష్వేళ-విమోక్ష-దూషిత-పయః-పూరమ్, కాళియమ్ =భయంకరమైన విషాన్ని విడువటంద్వారా నీటిని కలుషితం చేసిన కాళియుడిని
ప్రాదాత్, దూరమ్, ద్రావయితుమ్ = నీటి మడుగునుండి దూరంగా తరమటానికి,
తత్-ఆయత-ఫణా-వారమ్, పదా, ఆక్రమ్య, యః = ఆ కాళియుడి విశాలమైన పడగలను కాళ్ళతో త్రొక్కి, ఎవడైతే
వాః-అంతః-ఫణి-శీర్ష-రంగ-తల-నృత్య-ఆరంభ-ధుర్యః = నీటి మధ్యన, పాము పడగలనే రంగస్థలంమీద నృత్యం ఆరంభించటంలో మొనగాడో,
అమరైః, వారం వారం, అభిష్టుతః = దేవతలచేత మరల మరల స్తుతించబడ్డాడో,
సః, దయయా, మామ్, అంజసా, రంజయతు = వాడు, దయతో నన్ను వెంటనే సంతోషపరచుగాక!
ఇది కాళియమర్దనకథ.

36. గోపాకారధరం ప్రలంబ మసురం పాపాశయేనాగతం ,
గోపాన్ నిర్జితకార్యజేతృవహనవ్యాపారకేళీజుషః,
కోపావిష్టహృదా బలేన బలినా వ్యాపాదయద్యః స మాం
పాపాంధుస్థితముద్ధరేత్ సదయహృత్ గోపాలరూపో హరిః.

( జేతృజితాధిరోహవహన )

టీక: నిర్జిత-కార్య-జేతృ-వహన-వ్యాపార-కేళీజుషః, గోపాన్ = ఓడినవాళ్ళు గెలిచినవాళ్ళను మోయటం అనే చర్య గల ఆటలో ఉన్న గోపకులను,

గోప-ఆకార-ధరమ్, పాప-ఆశయేన, ఆగతమ్, ప్రలంబమ్, అసురమ్ = గోపవేషం ధరించి పాపపుటుద్దేశంతో వచ్చి చేరిన ప్రలంబుడు అనే రాక్షసుడిని,

కోప-ఆవిష్ట-హృదా, బలినా, బలేన, యః, వ్యాపాదయత్ = కోపం పూనిన మనసుగల బలవంతుడైన బలరామునిచేత ఎవడు చంపించాడో,

సః, గోపాల-రూపః, హరిః, సదయ-హృత్ = ఆ గోపాలరూపంలో ఉన్న విష్ణువు, దయదాల్చిన మనసుగలవాడై,

పాప-అంధు-స్థితమ్,మామ్, ఉద్ధరేత్= పాపపు బావిలో ఉన్న నన్ను పైకి తెచ్చుగాక!

బలరాముడు ప్రలంబుడిని చంపిన వృత్తాంతం ఇది.

37. కాంతారే వసతః సతీసుతయుతాస్ శ్రాంతాస్ సమస్తాస్ సగో-
సంతానాస్ వ్రజవాసినో దిశి దిశి క్రాంతాత్ దవా ద్బిభ్యతః ,
“శాంతా స్థే” తి వదస్  సమున్నతశిఖోద్దాంతాతిభీష్మం దవం
ప్రాంతా ద్యో రసవత్పపౌ స మహితః సంతారయే న్మాం భయాత్

టీక: స-గో-సంతానాస్, సతీ-సుత-యుతాస్, = గోవుల మందలతో కలసి ఉన్న వాళ్ళు, ఆలుబిడ్డలతో కలసి ఉన్నవాళ్ళు,

శ్రాంతాస్, కాంతారే, వసతః = అలసిఉన్నవాళ్ళు, అడవిలో ఉన్నవాళ్ళు,

దిశి దిశి, క్రాంతాత్, దవాత్, బిభ్యతః = అన్నిదిక్కుల వ్యాపించిన కారుచిచ్చుకు భయపడుతూ ఉన్నవాళ్ళు, ఐన

వ్రజ-వాసినః, సమస్తాస్  = వ్రేపల్లె వాసులందరను ఉద్దేశించి,

‘శాంతాః, స్థ’, ఇతి, వదస్ = ‘శాంతులై ఉండండి.’ అని చెప్పుతూ,

సమున్నత-శిఖా-ఉద్దాంత-అతిభీష్మమ్, దవమ్ = పెద్ద పెద్ద మంటలతో ఉద్దామమై అతి భయంకరంగా ఉన్న దావాగ్నిని,

ప్రాంతాత్, రసవత్, యః, పపౌ = చెంగటనుండి నీళ్ళలాగా ఎవడు త్రాగాడో,

సః, మహితః, మామ్, భయాత్, సంతారయేత్ = ఆ గొప్పవాడు నన్ను

భయము  బారినుండి దాటించును గాక!

ఇది, కృష్ణుడు దావాగ్నిని మ్రింగి వ్రేపల్లె నివాసులను కాపాడిన కథ.

38. వర్షర్తౌ యతి వేణువాదనసుధావర్షప్రమోదైః సమా-
కర్షంతం వ్రజబాలికావ్రజహృదో, హర్షప్రదం రూపతః
వర్షంతం కరుణారసం నిజదృశ-, స్తర్షం హరంతం సతా-,
మార్షప్రస్తుతిపాత్ర మేమ్యహ మఘాధర్షం చికీర్షు ర్హరిమ్.

టీక: వర్షర్తౌ, యతి = వర్షర్తువు గడచిపోతూ ఉండగా (శరత్ప్రారంభంలో), వేణు-వాదన-సుధా-వర్ష-ప్రమోదైః = పిల్లనగ్రోవి పాట అనే అమృతవర్షపు సంతోషాలతో

వ్రజ-బాలికా-వ్రజ-హృదః, సమాకర్షంతమ్ = వ్రేపల్లెలోని బాలికల మనస్సులను ఆకర్షిస్తూ ఉన్నవాడు(వానిని),

రూపతః, హర్ష-ప్రదమ్ =  తన రూపాన్నిపట్టి ఆనందాన్ని ఇచ్చే వాడు (వానిని),

నిజ-దృశః, కరుణా-రసమ్, వర్షంతమ్ = తన చూపునుండి  దయారసాన్ని కురిపించేవాడు (వానిని),

సతామ్, తర్షమ్, హరంతమ్ = సజ్జనుల ఆర్తిని పోగొట్టుతూ ఉన్నవాడు (వానిని),

ఆర్ష-ప్రస్తుతి-పాత్రమ్, హరిమ్ = ఋషుల స్తోత్రాలకు పాత్రుడైనవాడు ఐన హరిని,

అఘ-ఆధర్షమ్, చికీర్షుః, అహమ్, ఏమి = పాపాల ధిక్కారం చేయగోరుతున్న నేను, చేరుతాను.

ఇది, కృష్ణుడు వేణుగానంతో వ్రజబాలికలను ఆకర్షించిన కథ.

39. మాసాంతవ్రతకాళికార్చనధృతాయాసా వ్రజే దారికాః,
వాసాంసి వ్యపనీయ యామునజలే ఉత్రాసా నిమగ్నాః  ప్రగే,

యాసాం  తా నహరః పటాన్ సఖియుతో హాసాభిరామ , స్తటే

తాసా ముద్యతహస్తవందనకృతాం వాసాం స్యదా  స్త్వం హరే!

టీక: ప్రజే, దారికాః = వ్రేపల్లెలో బాలికలు,

మాస-అంత-వ్రత-కాళికా-అర్చన-ధృత-ఆయాసాః = నెలతో ముగిసే వ్రతంతో కాళికను కొలవటంతో శ్రమపడి ఉండి,

ప్రగే,వాసాంసి, వ్యపనీయ, యామున-జలే, అ-త్రాసాః, నిమగ్నాః = ఉదయాననే, తాము ధరించిన వస్త్రాలను విడచి, యమునానది నీటిలో నిర్భయంగా (ఆ సమయంలో అక్కడ ఎవరు ఉండరుగదా అని) దిగారు.

త్వమ్, సఖి-యుతః, హాస-అభిరామః, యాసామ్, తాన్, పటాన్, అహరః = నీవు, మిత్రులతో కలసి, మనోహరంగా నవ్వుతూ, ఏ బాలికలయొక్క ఆ వస్త్రాలను కాజేసావో,

తటే, ఉద్యత-హస్త-వందన-కృతామ్, తాసామ్, వాసాంసి, అదాః = ఒడ్డున రెండు చేతులెత్తి నమస్కారం చేస్తూ ఉన్న ఆ బాలికలకు ఆ వస్త్రాలను ఇచ్చావు.

ఇది, కృష్ణుడు గోపబాలికల వస్త్రాలను అపహరించిన కథ.

40. సత్రాసక్తసుధీతిరస్కృతభవన్మిత్రాన్నసంప్రార్థనే

శ్రోత్రాయాతభవత్కథోత్సుకహృద స్తత్రాంగనాః సత్రిణామ్

పాత్రానీత చతుర్విధాన్ననిచయాః పుత్రాదరాత్ త్వయ్యహో!

నేత్రానందకరత్వదుత్కటకృపాపాత్రాణి భూత్వా యయుః

టీక: సత్ర-ఆసక్త-సుధీ-తిరస్కృత-భవత్-మిత్ర-అన్న-సంప్రార్థనే = యాగంలో ఆసక్తులై ఉన్న విప్రులు, అన్నంకొరకు నీ మిత్రులు చేసిన ప్రార్థనను తిరస్కరించగా,

తత్ర, సత్రిణామ్, అంగనాః = అక్కడి యజమానుల భార్యలు,

శ్రోత్ర-ఆయాత-భవత్-కథా-ఉత్సుక-హృదః,  = తమ చెవి సోకి ఉన్న నీ విషయమై

ఉత్సుకత కలవారై,

త్వయి, పుత్ర-ఆదరాత్, పాత్ర-ఆనీత-చతుః-విధ-అన్న-నిచయాః = నీ పట్ల పుత్రప్రేమతో, నాలుగు రకాల భోజనపదార్థాలను పాత్రలతో తెచ్చి,

అహో! = ఆహా!

నేత్ర-ఆనంద-కర-త్వత్-ఉత్కట-కృపా-పాత్రాణి, భూత్వా, యయుః = కనులకు ఆనందం కలిగించే నీయొక్క అతిశయమైన దయకు పాత్రులై వెళ్ళారు.

ఇది, కృష్ణుడు, తమకు ఆహారాన్ని తెచ్చిన విప్రభార్యలను అనుగ్రహించిన కథ.

41. తాతం తే హరివాసరవ్రతపరం యాతం నిశాయాం నదీం,
స్నాతం పాశ్యనుగేన తత్ర తు హృతం నీతం ప్రచేతోజగత్,
స్వాతంత్ర్యా ద్వరుణార్చితేన పునరానీతం త్వయా గోపకాః
ప్రీతం వీక్ష్య జగు ర్యశ స్తవ, మనః పూతం కురు త్వం స మే.

టీక: హరివాసర-వ్రత-పరమ్,నిశాయామ్, నదీమ్, యాతమ్, స్నాతమ్ = ఏకాదశీవ్రతంలో ఉండి, రాత్రి నదికి పోయి స్నానం చేసి (నవానిని),

తత్ర తు, పాశి-అనుగేన, హృతమ్, ప్రచేతః-జగత్, నీతమ్, తే, తాతమ్ = అక్కడ వరుణుడి అనుచరుడిచేత అపహృతుడై వరుణలోకానికి కొనిపోబడిన నీ తండ్రిని,

స్వాతంత్ర్యాత్, వరుణ-అర్చితేన, త్వయా,పునః, ఆనీతమ్, ప్రీతమ్, వీక్ష్య = నీ స్వతంత్రతవలన, వరుణుడి పూజలందిన నీచేత మరల తేబడినవానిగా చూచి,

గోపకాః, తవ, యశః, జగుః = గోపకులు నీ కీర్తినిగురించి గానం చేసారు (పొగిడారు).

సః, త్వమ్, మే, మనః, పూతమ్, కురు = అట్టి నీవు, నా మనస్సును పవిత్రమైన దానినిగా చేయి.

వరుణలోకానికి తీసుకొనిపోబడ్డ నందుడిని కృష్ణుడు మరల తెచ్చిన కథ ఇది.

42. పిత్రాద్యైః సహితో గతః పశుపతే ర్యాత్రాకృతే త్వం వనం ,
తత్రాహిః పితరం తవాగ్రస దహో! రాత్రా వవార్యో జనైః.

తత్త్రాణాయ పదాఽస్పృశ స్తమురగం పాత్రా, జహౌ సోఽప్యహిః
సత్రా త్వజ్జనకేన శాపధృతదృక్ఛ్రోత్రాకృతిం చ క్షణాత్.

టీక: త్వమ్, పితృ-ఆద్యైః, సహితః = నీవు నీ తండ్రి మొదలైనవాళ్ళతో కలసి, పశుపతేః,యాత్రా-కృతే, వనమ్, గతః = పశుపతి పూజ (దేవుని జాతర) కొరకు, అడవికి వెళ్ళావు.

తత్ర, రాత్రౌ, జనైః, అ-వార్యః, అహిః, తవ, పితరమ్, అగ్రసత్ = అక్కడ రాత్రి వేళ, జనం చేత అడ్డగించరాని సర్పం ఒకటి నీ తండ్రిని పట్టుకొన్నది.

త్వమ్, ఘృణీ, తత్-త్రాణాయ, త్రాత్రా, పదా, తమ్, ఉరగమ్, అస్పృశః = దయగల నీవు, అతడిని కాపాడటానికి, రక్షకమైన నీ పాదంతో ఆ పామును తాకావు.

సః, అహిః, అపి, క్షణాత్ = ఆ పాము కూడ, ఒక క్షణంలో,

త్వత్-జనకేన, సత్రా = నీ తండ్రితోపాటు,

శాప-ధృత-దృక్-శ్రోత్ర-ఆకృతిమ్, చ, జహౌ = శాపం వలన ధరించిన తన పాము రూపాన్ని కూడ వదలివేసింది.

దీనిలో, సుదర్శనుడనే విద్యాధరుడికి అంగిరసుడి శాపంవలన వచ్చిన సర్పరూపాన్ని కృష్ణుడు పోగొట్టిన కథ ప్రసక్తం.

43. స్వశ్శం కుర్వతి గాయతి త్వయి వనాంతశ్శంసనీయస్థలే
భాశ్శంపాసమగోపికాః ప్రణయినో గీశ్శర్మదా స్త్వాం శ్రితాః,
నిశ్శంకం నిరసారయత్ ధనపతే స్తా శ్శంఖచూడోఽనుగో,
య శ్శమ్యాసమితౌ త్వయా స హి హతో, న శ్శంకర స్త్వం భవ.

టీక: వన-అంతః-శంసనీయ-స్థలే = అడవిలోపల మంచి ప్రదేశంలో, త్వయి, గాయతి, స్వః-శం, కుర్వతి = నీవు పాడుతూ స్వర్గసుఖం కలిగిస్తూ ఉండగా, భాః-శంపా-సమ-గోపికాః, ప్రణయినః = కాంతిలో మెరుపులతో సమానలైన గోపికలు

గీః-శర్మదాః, త్వామ్, శ్రితాః = తమ మాటలతో ఆనందాన్ని ఇస్తూ నిన్ను చేరారు.
ధనపతేః, అనుగః, శంఖచూడః, యః = కుబేరుడి అనుచరుడు శంఖచూడుడనేవా డెవడైతే,
తాః, నిశ్శంకమ్, నిరసారయత్, సః= ఆ గోపికలను జంకు లేకుండ తరిమాడో,వాడు,
శమ్యా-ఆస-మితౌ,త్వయా, హతః, హి = శమ్యను విసరితే పోయే అంత దూరపు అవధిలోనే నీ చేత హతుడైనాడు గదా!
త్వమ్, నః, శంకరః, భవ = నీవు మాకు మేలుచేసేవాడవు కా.
(శమ్య అంటే ఒక కొయ్య చీల. దానిని విసరితే అది పోయి పడేటంత దూరాన్ని శమ్యాక్షేపః/శమ్యాపాతః  అంటారు. యయాతి అనే రాజు, ఒక యాగం చేసిన ప్రదేశానికి , మరొక యాగం చేసిన ప్రదేశానికి మధ్య శమ్యాపాతం అంత దూరం కూడ లేనన్ని యాగాలు చేసాడట.)
కృష్ణుడితో వనంలో విహరిస్తూ ఉన్న గోపికలను తరిమిన శంఖచూడుడనే యక్షుడిని కృష్ణుడు చంపిన కథ ఇది.

44. ఉక్షాకార మరిష్ట ఏత్య దితిజో రూక్షారపై రాపతత్,
వీక్షాఘోరఖురై ర్లిఖన్ వసుమతీం సాక్షా ద్వధార్థం తవ.
దక్షా,ఽఽగృహ్య పదై, ర్నిపీడ్య చ యథా ప్రక్షాళితార్ద్రాంబరం,
మోక్షాయాసుగణస్య తం వివశసర్వాక్షం క్షితౌ వక్షిపః.

టీక: సాక్షాత్, వధ-అర్థమ్, తవ =  స్వయంగా నిన్ను చంపటానికని,
దితిజః, అరిష్టః, ఉక్ష-ఆకారమ్, ఏత్య = రాక్షసుడైన అరిష్టుడు, ఎద్దు రూపాన్ని పొంది,
వీక్షా-ఘోర-ఖురైః, వసుమతీమ్, లిఖన్ = చూడటానికి వెరపు పుట్టించే భయంకరమైన గిట్టలతో నేలను గీరుతూ
రూక్ష-అరపైః, ఆపతత్ = కఠినమైన అరపులతో వచ్చిపడ్డాడు.
దక్ష! తమ్, పదైః, ఆగృహ్య = ఓ నేర్పరీ! వాడిని  నాలుగుకాళ్ళనుకలిపి పట్టుకొని,

ప్రక్షాళిత-ఆర్ద్ర-అంబరమ్, యథా, విమర్ద్య, చ = ఉదికిన తడిబట్టలాగా పిండి,
వివశ-సర్వాక్షమ్, తమ్ = అన్ని ఇంద్రియాలూ వశం తప్పి ఉన్న వాడిని,
అసు-గణస్య, మోక్షాయ, క్షితౌ, అక్షిపః = ప్రాణాలు పోవటానికి/పోయేటట్లు
నేలమీదకు విసరికొట్టావు.
ఎద్దు రూపంలో వచ్చిన అరిష్టాసురుడిని కృష్ణుడు చంపిన కథ ఇది.

45. భూర్యశ్వాకృతికేశినామదనుజో ఽనార్యః, స కంసేప్సితం
కార్యం సాధయితుం వధం తవ, జనావార్య స్త్వయి ప్రాద్రవత్.
నిర్యత్నం విపులే ప్రసార్య జగతీధుర్యం కరం తన్ముఖే,
వైర్యంతం, త మవర్ధయో, ధృతమరుచ్చర్యః స దీర్ణో హతః.

టీక: భూరి-అశ్వ-ఆకృతి-కేశి-నామ-దనుజః, అనార్యః = పెద్ద గుర్రం రూపం
గలవాడు ఐన కేశి అనే రాక్షసుడు, చెడ్డవాడు.
సః, కంస-ఈప్సితమ్, కార్యమ్, తవ, వధమ్, సాధయితుమ్ = వాడు, కంసుని
కోరిక ఐన, నీ వధం అనే పనిని సాధించటానికి,
జన-అవార్యః, త్వయి-ప్రాద్రవత్ = జనానికి ఆపవల్లగాకుండ నీ మీదకు
పరుగెత్తుకొని వచ్చాడు.
విపులే, తత్-ముఖే, జగతీ-ధుర్యం, కరమ్, నిర్యత్నమ్, ప్రసార్య = విశాలమైన వాడి
నోటిలో, లోకభారాన్ని వహించే నీ చేతిని, ఏ మాత్రం ప్రయత్నం లేకుండ, చొనిపి,
వైరి-అంతమ్,తమ్,అవర్ధయః= శత్రువులకు చావు ఐన ఆ చేతిని పెద్దదిగా పెంచావు.
ధృత-మరుత్-చర్యః,సః,దీర్ణః,హతః= వాయుసంచారం బిగిసి, వాడు చీలిపోయి
చచ్చాడు.
గుర్రం రూపంలో వచ్చిన కేశిని కృష్ణుడు చంపిన కథ ఇది.

46. తుంగోర్వీరుహహారితీరయమునాభంగోజ్జ్వలే సైకతే
సాంగోపాంగమనంగకేళికలనై రంగోజ్జ్వలాః కామినీః

స్వాంగోద్యత్పులకా వచోఽతిగముదం సంగోత్సుకా భావయస్
సంగోత్సర్జనశాలిసంయమిసమా స్త్వం గోపబాలా వ్యధాః

టీక: తుంగ-ఉర్వీరుహ-హారి-తీర-యమునా-భంగ-ఉజ్జ్వలే, సైకతే = ఎత్తైన చెట్లతో అందమైన ఒడ్డు గల యమున అలలవలన ఉజ్జ్వలంగా ఉన్న ఇసుక తిన్నె మీద, స-అంగ-ఉపాంగమ్, అనంగ-కేళి-కలనైః = పరిపూర్ణమైన మన్మథవిహారాలు చేయటం ద్వారా,

అంగ-ఉజ్జ్వలాః,సంగ-ఉత్సుకాః, స్వ-అంగ-ఉద్యత్-పులకాః = సుందరశరీరాలు గల, కలసి ఉండాలని ఉత్సుకత గల, తమ శరీరాల మీద పులకరింతలు గలిగిన,

కామినీః, గోప-బాలాః = కామినులైన, గోపబాలికలను,

వచస్-అతిగ-ముదమ్,భావయస్, త్వమ్ = మాటలకు అందని ఆనందాన్ని అనుభవింపజేస్తూ, నీవు,

సంగ-ఉత్సర్జన-శాలి-సంయమి-సమాః, వ్యధాః = బంధాలను వదలటంతో శోభించే మునులతో సమమైనవాళ్ళనుగా చేసావు.

*సంగం మీద ఉత్సుకత ఉన్న వాళ్ళను గూడ , సంగాన్ని వదలగలిగిన వాళ్ళతో సమానంగా ఆనందింపజేయటం విశేషం.*

*ఇది కృష్ణుడు గోపికలతో రాసం చేసిన ఘట్టం.*

47. సక్రూరానుగకంసభూమిమధురా మక్రూరభావాత్మనా,
యోఽక్రూరేణ నిజాగ్రజేన చ సహాఽవక్రప్రతాపో యయౌ,
వక్రోక్తిం రజకం జఘాన, సుతనుం చక్రే త్రివక్రాంగనాం,
నక్రగ్రస్తగజావనః స నివసే దాక్రమ్య చిత్తం మమ.

(అక్రూరుడిమీది ఆదరంవలన,ఇక్కడ అష్టప్రాసనియమానికి సొట్ట పడి భ్రష్టమైంది!)

టీక: యః, అ-వక్ర-ప్రతాపః = ఏ గొప్ప పరాక్రమశాలి,

అ-క్రూర-భావ-ఆత్మనా, అక్రూరేణ, నిజ-అగ్రజేన, చ, సహ= చెడు ఆలోచనలు లేని మనసుగల అక్రూరుడితోను, తన అన్నతోనుకలిసి,

స-క్రూర-అనుగ-కంస-భూమి-మధురాం, యయౌ = క్రూరులైన అనుచరులు గల కంసుడి తావైన మధురకు వెళ్ళాడో,

వక్ర-ఉక్తిం, రజకం, జఘాన = పెడసరంగా మాటలాడిన చాకలిని చంపాడో,

త్రి-వక్ర-అంగనామ్, సుతనుం, చక్రే = మూడు వంకరలతో  వంకరటింకరగా ఉన్న స్త్రీని అందగత్తెగా చేసాడో,

నక్ర-గ్రస్త-గజ-అవనః, సః = మొసలి నోటపట్టుకొన్న ఏనుగును కాపాడిన అతడు,

మమ, చిత్తం , ఆక్రమ్య, నివసేత్ = నా మనసులోనికి ప్రవేశించి ఉండాలి.

48. రాడాజ్ఞప్తనిషాదినా కువలయాపీడాఖ్య మాధోరితం
 పీడార్థం, సహ హస్తిపేన చ గజం క్రీడాసమం యో ఽవధీత్,
 వ్రీడాం కంసనృపస్య కామపి నవాం క్ష్వేడారవైః కల్పయన్
 చూడాబంధవిలోకనీయతనువిభ్రాడాశయే సోఽస్తు మే .

టీక: పీడా-అర్థం, రాట్-ఆజ్ఞప్త-నిషాదినా, ఆధోరితం = తనను బాధించటానికి, రాజు (కంసుడు) ఆనతి ఇచ్చిన మావటిచేత తోలబడిన

కువలయాపీడ-ఆఖ్యం, గజం= కువలయాపీడం అనే ఏనుగును,

హస్తిపేన, చ, సహ, క్రీడా-సమం, యః అవధీత్ = మావటితో సహ,  ఆట ఆడినట్లు ఎవడు చంపాడో,

క్ష్వేడా-ఆరవైః, కంస-నృపస్య, కామ్, అపి, నవామ్,వ్రీడామ్, కల్పయన్ = తన గర్జనలతో కంసరాజుకు ఒకానొక కొత్త సిగ్గును కలిగిస్తూ ఉన్నవాడు,

చూడా-బంధ-విలోకనీయ-తను-విభ్రాట్, సః = జుట్టు బాగ కట్టి ఉండటంతో చూడదగ్గ శరీరంతో విరాజిల్లేవాడు, ఐన అతడు,

మే, ఆశయే, అస్తు = నా భావంలో ఉండాలి.

49. హంసారాధ్యపదం మదా దుపగతాః కంసాశ్రితా యోధినో
యం సాధారణవ న్నియుద్ధకుశలా హింసాం వధం చాఽఽపితాః.
కంసాధర్మవిరోధిదర్శిజనతాశంసాసుమైరర్చితం
తం సాక్షాత్ పరమం ప్రభుం భవభరధ్వంసాయ నిత్యం భజే.

టీక: హంస-ఆరాధ్య-పదం, యం= యోగులు ఆరాధించే పదాలు గలిగిన ఎవనిని,
సాధారణవత్,మదాత్, ఉపగతాః= సామాన్యుడైన బాలునిలాగా, పొగరుకొలది చేరిన,
నియుద్ధ-కుశలాః = మల్లయుద్ధంలో నిపుణులైన,
కంస-ఆశ్రితాః, యోధినః = కంసుని అనుచరులైన యోధులు,
హింసాం, వధం, చ, ఆపితాః = పీడను, చావును కూడ పొందించబడ్డారో,
కంస-అధర్మ-విరోధి-దర్శి-జనతా-శంసా-సుమైః, అర్చితం = కంసుని అధర్మాన్ని నచ్చని ప్రేక్షకజనుల మాటలు అనే పూవులతో పూజించబడిన(వానిని),
సాక్షాత్, పరమం, ప్రభుం = సాక్షాత్తు పరాత్పరుడైన(వానిని),
తమ్ =వానిని,
భవ-భర-ధ్వంసాయ, నిత్యం, భజే =పాపాల అతిశయాన్ని పోగొట్టుకోవటానికి, ఎల్లప్పుడు సేవిస్తాను.

50. గోపోఽసా వపసార్యతా మవినయీ పాపో, ఽథ నందాదికాన్
క్ష్మాపోక్తివ్యతిరేకిణో నిహత మత్తాపోద్భవాన్నా నితి,
కోపోద్రేకవశం వదంత మమనస్తాపో ఽవధీ న్మాతులం,
మాపో యో, మనసో నిహంతు స తమో దీపో ఽన్ధకారం యథా.

టీక: పాపః, అవినయీ,అసౌ, గోపః, అపసార్యతామ్ = 'పాపి, పొగరుబోతు ఐన ఈ గోపకుడిని వెళ్ళగొట్టండి.

ఝ్మాప-ఉక్తి-వ్యతిరేకిణః, మత్-తాప-ఉద్భవాస్ = రాజు మాటకు ఎదురు చెప్పేవాళ్ళు, నా దుఃఖానికి కారణమూ ఐన

తాస్, నంద-ఆదికాస్, అథ,నిహత, ఇతి = ఆ నందాదులను ఇక చంపండి.' అని

కోప-ఉద్రేక-వశం, వదంతం,మాతులం = కోపాతిరేకానికి లోనై అంటూ ఉన్న మేనమామను,

అ-మనః-తాపః, యః, మాపః, అవధీత్, సః= తన మనసులో ఏ బాధ లేకుండ, ఏ లక్ష్మీపతి మట్టుపెట్టాడో,

సః, దీపః, అంధకారం, యథా,మత్-మనసః, తమః, నిహంతు = అతడు, దీపం చీకటిని పోగొట్టినట్లు, నా మనసులోని అజ్ఞానాన్ని నశింపజేయాలి.

51. కారాగారనివాసఖిన్నపితరౌ దూరాత్ సుతానాం సదా,
క్రూరాలోచనకంసపీడితహృదా వారా త్సమాగత్య యః
వీరారిక్షపణాత్మజోత్కమనసో ర్ఘోరాం వ్యథాం ద్రాక్ తయో-
ర్దోరాశ్లేషసుఖేన యో ఉహర దసౌ శ్రీరాజితో మా మవేత్.

టీక: కారా-అగార-నివాస-ఖిన్న-పితరౌ = చెరలో ఉండటంవలన దిగులుపడిఉన్న తల్లిదండ్రులను,

సదా, సుతానాం, దూరాత్ = ఎప్పుడూ కొడుకులకు దూరంగా ఉన్నవాళ్ళను,

క్రూర-ఆలోచన-కంస-పీడిత-హృదౌ = క్రూరమైన ఆలోచనలు ఉన్న కంసుడిచేత మనసు బాధపడి ఉన్నవాళ్ళను,

ఆరాత్, సమాగత్య = దగ్గరకు వచ్చి చేరి

వీర-అరి-క్షపణ-ఆత్మజ-ఉత్క-మనసోః = వీరులైన శత్రువులను చంపిన కొడుకునుగురించి ఉత్సుకమైన మనసులుగల

తయోః, ఘోరాం, వ్యథాం = వాళ్ళయొక్క ఘోరమైన బాధను,

దోః-ఆశ్లేష-సుఖేన, ద్రాక్, యః, అహరత్ = చేతులార కౌగిలించుకోవటం అనే సుఖం

ద్వారా ఎవడు పోగొట్టాడో,

శ్రీరాజితః, అసౌ మాం, అవేత్ = లక్ష్మితో విలసిల్లేవాడైన అతడు, నన్ను కాపాడాలి.

52. హ్లాదార్థం స్వజనస్య పూర్వజయుతో వేదాన్ కలా శ్చాఖిలాః
ఆదాయ స్వగురో ర్దినైః కతిపయై ర్మోదాయ సాందీపనేః,
స్వోదారం గురునిష్క్రయం మృతసుతం ఖేదాపనోదీ గురోః
ప్రాదాద్యః పునరాహృతం, మనసి మే వేదాంతవేద్యోఽస్తు సః

టీక: స్వజనస్య, హ్లాద-అర్థం= తనవారి సంతోషంకొరకు,

పూర్వజ-యుతః = అన్నతోకలసి,

స్వ-గురోః, సాందీపనేః, మోదాయ = తన గురువైన సాందీపనికి ఆనందం కలిగించటానికి,

కతిపయైః, దినైః, వేదాన్, అఖిలాః, కలాః, చ, ఆదాయ = కొద్ది దినాలలో వేదాలను, అన్ని కళలను గ్రహించి,

గురోః, ఖేద-అపనోదీ = తన గురువుయొక్క ఖేదాన్ని పోగొట్టేవాడై,

మృత-సుతం, పునః-ఆహృతం = మరణించిన కొడుకును, మరల తెచ్చినవానిని

స్వ-ఉదారం,గురు-నిష్క్రయం,యః, ప్రాదాత్ = తన గొప్ప గురుదక్షిణగా ఎవడు ఇచ్చాడో,

సః,వేదాంత-వేద్యః, మనసి, మే,అస్తు = ఆ వేదాంతవేద్యుడు నా మనసులో ఉండాలి.

53. ప్రత్యాగత్య గురో ర్వసన్ మధుపురే, ప్రీత్యా వ్రజస్త్రీషు యః ,
ప్రత్యాయామితి వాచ ముద్ధవముఖా దత్యాదరాత్ ప్రాహిణోత్
సత్యా ఽస్మాసు రతి ర్న నందతనయ స్యే త్యాలపంత్యస్తు తాః
స్వత్యాగవ్యథయా నినింద రపి యం, నిత్యాం స కుర్యా న్ముదం

టీక: గురోః, ప్రత్యాగత్య, మధుపురే, వసన్, యః = గురువుదగ్గరనుండి మరలి

వచ్చి మధురలో ఉంటూ, ఎవడు,

వ్రజ-స్త్రీషు, ప్రీత్యా = వ్రేపల్లెలోని స్త్రీలమీది ప్రేమతో,

' ప్రత్యాయామ్' , ఇతి , వాచమ్ = ' మరల వస్తాను.'  అనే మాటను/వార్తను,

ఉద్ధవ-ముఖాత్,అతి-ఆదరాత్,ప్రాహిణోత్= ఉద్ధవునిద్వారా చాల ఆదరంతో పంపాడో,

'నందతనయస్య, అస్మాసు, సత్యా, రతిః, న' ఇతి, ఆలపంత్యః, తాః, తు = 'కృష్ణుడికి మాపట్ల నిక్కమైన ప్రేమ లేదు.' అని అంటూ ఆ స్త్రీలేమో

స్వ-త్యాగ-వ్యథయా = తమను వదలినందుకు బాధతో,

యమ్, నినిందుః, అపి = ఎవడినైతే నిందించారు కూడనో,

సః, నిత్యాం, ముదం, కుర్యాత్ = అతడు, నిత్యానందాన్ని కలిగించాలి.

54. రుంధానే యవనే బలేన మధురా మింధానశౌర్యే  చ, ది-
గ్బంధాధాయిని మాగధేఽపి చ జరాసంధే, బహి ర్యో గతః
సంధావ న్ననుధావికాలయవనం సంధాయ నీత్వా గుహాం,
మాంధాత్రాత్మజదృష్టిదగ్ధ మకరోత్ బంధాపహం తం నుమః.

టీక: ఇంధాన-శౌర్యే, యవనే, చ, బలేన, మధురామ్, రుంధానే = గొప్ప శౌర్యవంతుడైన యవనుడు కూడ సైన్యంతో మధురను ముట్టడించగా,

మాగధే, జరాసంధే, అపి చ, దిక్-బంధ-ఆధాయిని = మగధదేశ రాజైన జరాసంధుడు కూడ అన్ని వైపుల లగ్గలు పెట్టగా,

యః, బహిః, గతః, సంధావన్ = ఎవడు బయటకు వచ్చి, పరుగు తీస్తూ.

అనుధావి-కాలయవనమ్, సంధాయ, గుహామ్, నీత్వా = వెంబడి తరుముతున్న కాలయవనుడిని   తన వెంట  లంకించుకొని, గుహకు తీసుకొని పోయి,

మాంధాతృ-ఆత్మజ-దృష్టి-దగ్ధమ్, అకరోత్ =  మాంధాత కొడుకైన ముచుకుందుడి చూపులతో దగ్ధుడిని చేసాడో,

బంధ-అపహామ్, తమ్, నుమః = బంధాలను పోగొట్టే అతడిని, స్తుతిస్తాము.

సూర్యవంశంలో యువనాశ్వుడి కొడుకు మాంధాత/యౌవనాశ్వుడు, మాంధాత కొడుకు ముచుకుందుడు.

దీనిలో, కృష్ణుడు కాలయవనుడిని వంచించి, అతడి చేత గుహలో నిద్రించి ఉన్న ముచుకుందుడిని మేలుకొలిపించి, మేల్కొన్న ఆ రాజు చూపులకు గురై వాడు కాలిపోయేటట్లు చేసిన కథ ప్రసక్తి ఉంది.

55. " **వామీభూతమనాః జిహీర్షతి హి మాం కామీ బలాత్ చేదిరాట్,**
**త్వామీహే ప్రియ! మాం హరే " తి వచనం భూమీసురాదాదరాత్,**
**భైమీప్రేషిత మాకలయ్య, తరుణీం తా మీప్సితాం యో౽ హరత్**
**భూమీశాన్ సమరే విజిత్య, త మహం నౌమీష్టసంసిద్ధయే**

ఇక్కడనుండి ఎనిమిది పద్యాలలో శ్రీకృష్ణుని అష్టవివాహాల కథలు.

టీక: 'వామీభూత-మనస్, కామీ, చేది-రాట్ = "వక్ర బుద్ధి, కాముకుడు ఐన చేదిరాజు (శిశుపాలుడు),

మామ్, బలాత్, జిహీర్షతి,హి'ఇతి= నన్ను బలవంతంగా హరిస్తున్నాడు సుమా!

ప్రియ! త్వామ్, ఈహే. మామ్, హర = ప్రియా! నేను నిన్ను కోరుతున్నాను. నన్ను తీసుకొని పో." అని,

భైమీ-ప్రేషితమ్, వచనమ్, భూమీసురాత్, ఆదరాత్, ఆకలయ్య = (భీమరాజు కుమార్తె) రుక్మిణి పంపిన వార్తను బ్రాహ్మణుడి ద్వారా ఆదరంతో అందుకొని,

భూమీ-ఈశాన్, సమరే, విజిత్య = రాజులను యుద్ధంలో గెలిచి,

ఈప్సితామ్. తామ్, తరుణీమ్, యః, అహరత్ = తాను కోరుకొన్న ఆ యువతిని ఎవడు అపహరించుకొని తెచ్చుకొన్నాడో,

తమ్, అహమ్. ఇష్ట-సంసిద్ధయే, నౌమి = అతడిని, నేను కోరికలు సిద్ధించటానికి స్తుతిస్తాను.

*దీనిలో, రుక్మిణీపరిణయకథ ప్రసక్తి ఉంది.*

56. వన్యాం మత్సహజం ప్రసేన మవధీ న్మణ్యాశయా కృష్ణ ఇ-

త్యన్యాయ్యం వదతేఽపి దోషకథనం, ధన్యాయ సత్రాజితే,

అన్యాసాధ్యగవేషణాహృతమణిం యోఽన్యార్థనుత్ తం దదౌ,

కన్యాం తస్య జగామ య స్త మనిశం మన్యామహే ఽస్మద్విభుమ్.

టీక: "మణి-ఆశయా, కృష్ణః = "మణి మీది ఆశతో కృష్ణుడు

వన్యామ్, మత్-సహజమ్, ప్రసేనమ్, అవధీత్ " ఇతి = అడవిలో నా తమ్ముడు ప్రసేనుడిని చంపాడు. " అని,

అన్యాయ్యమ్, దోష-కథనమ్, వదతే, అపి, ధన్యాయ, సత్రాజితే = అన్యాయంగా అపరాధప్రచారం చేస్తున్నవాడైనప్పటికీ, అదృష్టవంతుడైన సత్రాజిత్తుకు,

అన్య-అసాధ్య-గవేషణ-ఆహృత-మణిమ్, తమ్ = ఇతరులకు సాధ్యం గాని అన్వేషణతో తెచ్చిన మణిని,

అన్య-అర్థ-నుత్, యః, దదౌ = అపార్థాన్ని పోగొడుతూ ఎవడు ఇచ్చాడో,

యః, తస్య, కన్యామ్ , జగామ = ఎవడు ఆ సత్రాజిత్తు కూతురినికూడ పొందాడో,

తమ్, అనిశమ్, అస్మత్-విభుమ్, మన్యామహే = అతడిని, ఎల్లప్పుడు, మా ప్రభువుగా భావిస్తాము.

*దీనిలో స్యమంతకమణి కథ, సత్యావివాహకథ, ఉన్నాయి.*

57. మణ్యన్వేషణజాతయుద్ధవిజితో గణ్యః సతాం జాంబవాన్

ధన్యః స్వాం తనయాం దదౌ తవ యదా ఽఽగణ్యస్వరూపాం తదా,

మణ్యర్థం వయ మత్ర నైవ లలనామణ్యర్థ మిత్యాలపన్,

గుణ్యగ్రేసరభల్లుకేశవచనాత్ ఘృణ్యగ్రహీ స్త్వం తు తామ్

టీక: సతాం, గణ్యః, జాంబవాన్ = సజ్జనులలో ఎన్నదగ్గవాడైన జాంబవంతుడు,

మణి-అన్వేషణ-జాత-యుద్ధ-విజితః, ధన్యః = మణిని వెదకుతున్నప్పుడు యుద్ధంలో (నీచేత) ఓడి ధన్యుడై,

అగణ్య-స్వరూపాం, స్వాం, తనయాం, తవ, యదా, దదౌ,తదా = ఎన్నలేనట్టి రూపంతో ఉన్న తన కుమార్తెను (జాంబవతిని) నీకు ఇచ్చినప్పుడు,

వయం, అత్ర, మణి-అర్థమ్, లలనా-మణి-అర్థమ్,న, ఏవ, ఇతి, ఆలపన్ = 'నేను ఇక్కడకు మణికొరకు వచ్చానుగాని లలనామణికొరకు కానే కాదు' అని అంటూ,

ఘృణీ, త్వమ్, తు = దయాగుణంగల నీవు,

గుణీ-అగ్రేసర-భల్లుకేశా-వచనాత్ = గుణవంతులలో ముఖ్యుడైన ఆ జాంబవంతుని మాటమేరకు,

తాం, అగ్రహీః = ఆమెను (జాంబవతిని) గ్రహించావు.

ఇది జాంబవతీవివాహకథ.

58. కాళిందీతటకాననేషు మృగయాకేళిం చరన్ సార్జునః,
కాళిందీం తపనాత్మజాం ధృతతపఃపాళిం హరిప్రాప్తయే
యో లిప్సాసహితాం విలోక్య బహుకాంతాళిప్రియః ప్రాప, ధీ-
శాలిశ్రేష్ఠమునిప్రియః స శశభృన్మౌళిస్తుతో మా మవేత్.

టీక: కాళిందీ-తట-కాననేషు, స-అర్జునః, మృగయా-కేళిం, చరన్ = యమునానది ఒడ్డున అడవులలో అర్జునునితోపాటు వేట వేడుకలో ఉంటూ

హరి-ప్రాప్తయే, ధృత-తపః-పాళిం = విష్ణువును పొందటానికి తపస్సులను చేసినది,

లిప్సా-సహితామ్, తపన-ఆత్మజామ్, కాళిందీమ్, విలోక్య = ఆ కోరికతో ఉన్నది, ఐన సూర్యతనయను కాళిందిని చూచి,

బహుకాంతా-ఆళి-ప్రియః, యః, ప్రాప = ఎందరో స్త్రీలకు ఇష్టుడైన ఎవడు పొందాడో,

ధీశాలి-శ్రేష్ఠ-ముని-ప్రియః =ధీశాలులైన మునివరులకు ఇష్టమైనవాడు,

శశభృత్-మౌళి-స్తుతః, సః = శివునిచేత పొగడబడ్డవాడు ఐన అతడు,

మాం, అవేత్ = నన్ను కాపాడాలి.

దీనిలో కాళిందీవివాహకథ ప్రసక్తి ఉన్నది.

59. స్వామిత్రస్య హరేః ప్రదాతు మనుజాం యామిచ్ఛతో నాగ్రజౌ,
తామిష్టాం తరుణీం పితృష్వస్సుతాం యో మిత్రవిందాభిధాం,
భూమిస్వామిజయీ స్వయంవరరణే క్షేమిస్వలోకో ఽవ్రజత్
స్వామిచ్ఛాం పరిపూరయ; న్నవతు మాం సోఽమిత్రజైత్రో విభుః

టీక: యాం, అనుజామ్, అగ్రజౌ = ఏ చెల్లెలినైతే, ఆమె అన్నలిద్దరు,

స్వ-అమిత్రస్య, హరేః, ప్రదాతుమ్, న , ఇచ్ఛతః = తమకు శత్రువైన కృష్ణునకు ఇవ్వటానికి కోరుకోవటం లేదో,

పితృషస్సు-సుతాం, ఇష్టామ్, మిత్రవింద-అభిధామ్, తామ్, తరుణీమ్ = తన మేనత్త కూతురు, తనకు ఇష్టమైనది, మిత్రవింద అనే పేరు ఉన్నది, ఐన ఆ యువతిని,

క్షేమి-స్వ-లోకః, యః = క్షేమంగాఉండే తనవారుగలవాడు(=తనవారిని క్షేమంతో ఉంచేవాడు), ఎవడైతే

స్వయంవర-రణే, భూమి-స్వామి-జయీ = స్వయంవరయుద్ధంలో రాజులను గెలిచినవాడై,

ఇచ్ఛామ్, పరిపూరయన్, స్వామ్,అవ్రజత్ = (తనయొక్క/ఆమెయొక్క) కోరికను నెరవేర్చుతూ (ఆమెను) తనదానినిగా పొందాడో,

(లేదా, “స్వాం, ఇచ్ఛాం, పరిపూరయన్, అవ్రజత్ = తన ఇష్టాన్ని నెరవేర్చుకొంటూ ఆమెను సాధించుకొన్నాడో” అని ఐన కాని.)

అమిత్ర-జైత్రః, సః = శత్రువులను గెలిచే అతడు, మాం, అవతు = నన్ను కాపాడాలి.

ఇది మిత్రవిందావివాహకథ.

60. పుత్రీ నగ్నజిత శ్చ కోసలపతే ర్జైత్రీ  హృదాం భూభుజాం,
ఏత్రీ  దుర్దమసప్తగోవృషజయా ఽఽధాత్రీశితు ర్దారతాం,
ధాత్రీశేన వృషాన్ వినీయ,  వపుషా  భాత్రీ జితా సా త్వయా ;
ధాత్రీశాః పథిరోధినోఽర్జునహతాః  యాత్రీ  గృహం త్వం గతః

టీక: కోసలపతేః, నగ్నజితః, చ, పుత్రీ = కోసలరాజైన నగ్నజిత్తు కుమార్తె (సత్య/నాగ్నజితి),

భూ-భుజాం, హృదాం, జైత్రీ = రాజుల మనసులను గెలిచినది,

దుర్దమ-సప్త-గోవృష-జయ-ఆధాత్ృ-ఈశితుః = లొంగదీయరాని ఏడు ఎద్దుల గెలుపును చేసే/సాధించే సమర్థునికి

దారతాం, ఏత్రీ = భార్యాత్వాన్ని పొందేది ( = ఏడు  ఎద్దులను అణచినవానికి భార్య అయ్యేది).

ధాత్రీ-ఈశేన, త్వయా, వృషాన్, వినీయ = భూమికి భర్తవైన నీవు ఆ ఎద్దులను లొంగదీసి,( నీచేత, ఆ ఎద్దులు లొంగదీయబడి)

వపుషా, భాత్రీ, సా, జితా = అందమైన దేహంతో ప్రకాశించే ఆమెను గెలుచుకొన్నావు (ఆమె గెలువబడ్డది).

పథి-రోధినః, ధాత్రీశః, అర్జున-హతాః = (ప్రయాణంలో) దారిని అడ్డగించిన రాజులు, అర్జునుని చేత చంపబడ్డారు.

యాత్రీ, త్వం, గృహం, గతః = ప్రయాణం చేస్తూ నీవు ఇంటికి వెళ్ళావు.

ఇది నాగ్నజితీవివాహకథ.

నాగ్నజితి మొదటి పేరు సత్య. నగ్నజిత్తు కుమార్తె కనుక నాగ్నజితి ఐంది. సత్య అని అంటే సత్యభామ అనుకొని తికమక పడకుండ, మనవాళ్ళు ఈమెను నాగ్నజితి అనే పేరుతోనే చెపుతారు.

61. చార్వాకారవతీం సులక్షణతయా సర్వాధికాం లక్షణాం
సర్వాభీప్సితమద్రరాజతనయాం పూర్వార్థినీం జహ్రిషే,
గర్వాంధాన్ నృపతీన్ విజిత్య సమరే గుర్వాగ్రహాన్ యోధినః,
స్వర్వాసిస్తుతశౌర్య మామవ హరన్ దుర్వారపాపాని మే.

టీక: చారు-ఆకారవతీమ్, సులక్షణతయా, సర్వ-అధికామ్ =చక్కని రూపంగలది, మంచి లక్షణాలతో అందరినీ మించినది,

పూర్వ-అర్థినీమ్,సర్వ-అభీప్సిత-మద్రరాజ-తనయామ్, లక్షణామ్ = ముందే (నిన్ను) కోరినదీ, అందరూ కోరుకొన్న మదరాజపుత్రిక ఐన లక్షణను,

గురు-ఆగ్రహాన్, యోధినః, గర్వ-అంధాన్, నృపతీన్, సమరే, విజిత్య,జహ్రిషే = గట్టి పట్టుదలతో పోరురున్న గర్వాంధులైన రాజులను యుద్ధంలో గెలిచి, హరించుకొన్నావు.

స్వః-వాసి-స్తుత-శౌర్య = దేవతలు పొగడిన శౌర్యంగలవాడ!

మే,దుర్వార-పాపాని, హరన్, మామ్, అవ.= నా దుర్వారమైన పాపాలను హరిస్తూ, నన్ను కాపాడు.

ఇది లక్షణాపరిణయకథ.

62. భద్రాఖ్యా మపరాం పితృష్వసృసుతాం భద్రాకృతీం కైకయీం,
తద్భ్రామాగ్రజసంప్రదానవిధినా ముద్రాజితో యోఽవ్రజత్,
రుద్రాజేంద్రసమర్చిత, స్త్రిజగతాం భద్రాయ నిత్యం స్థితః,
స ద్రాక్ మాం బహుజన్మజాతదురితౌఘద్రావణాద్రక్షతు.

టీక: కైకయీమ్, భద్ర-ఆకృతీమ్, భద్రా-ఆఖ్యామ్ = కేకయరాజపుత్రి, అందమైన రూపంగలది, భద్ర అనే పేరుగలది, ఐన,

అపరామ్, పితృష్వస్ృ-సుతామ్ = మరొక మేనత్తకూతురిని

(కృష్ణుడికి , రాజాధిదేవి అనే మేనత్త కూతురు మిత్రవింద, ఈమె అవంతిరాజపుత్రిక. శ్రుతకీర్తి అనే మేనత్త కూతురు  భద్ర, ఈమె  కేకయరాజపుత్రిక.)

తత్-రామా-అగ్రజ-సంప్రదాన-విధినా = ఆమెయొక్క అన్నలు కన్యాప్రదానం చేయటం అనే విధానంద్వారా (=ఆమె అన్నలు తమకు ఈయగా)

ముత్-రాజితః, యః, అవ్రజత్ = ఆనందంతో వెలిగిపోతూ,ఎవడు పొందాడో,

రుద్ర-అజ-ఇంద్ర-సమర్చితః = శివబ్రహ్మేంద్రులచేత పూజించబడ్డవాడు,

నిత్యం, త్రిజగతాం, భద్రాయ, స్థితః, సః =ఎల్లప్పుడు ముల్లోకాల క్షేమంకొరకు ఉండేవాడు, ఐన అతడు,

బహు-జన్మ-జాత-దురిత-ఓఘ-ద్రావణాత్ = ఎన్నో పుట్టుకలలో కలిగిన పాపాల సమూహాలను పారద్రోలటంద్వారా,

మాం, ద్రాక్, రక్షతు = నన్ను త్వరగా రక్షించాలి.

ఇది భద్రాపరిణయకథ. దీనితో  ( 55-62 ఎనిమిది పద్యాలలో ) కృష్ణుడి అష్టమహిషీవివాహకథలు పూర్తి ఐనవి.

63. దుష్టం నిర్జరమాతృకుండలహరం కష్టక్రియం భూసుతం
రుష్ట స్త్వం నరకం నిహత్య యుధి దేవేష్టం విధాయాగతః
నష్టం దుష్టబలం తదేతి జనతాభీష్టం దినం తత్ స్మృతం,
శిష్టవ్రాతమనఃప్రవిష్ట కురుమాం జుష్టశ్రియం త్వత్స్మృతేః

టీక: నిర్జర-మాతృ-కుండల-హరం, కష్ట-క్రియం,దుష్టం,నరకం = దేవమాత కుండలాలను హరించినవాడు, పాపపు పనిని చేసినవాడు, దుష్టుడు ఐన ఆ నరకుడిని,

రుష్టః, త్వం, యుధి, నిహత్య, దేవ-ఇష్టం, విధాయ, ఆగతః =క్రుద్ధుడవైన నీవు యుద్ధంలో చంపి, దేవతలు కోరినదానిని చేసి వచ్చావు.

తదా, దుష్ట-బలం, నష్టం, ఇతి = అప్పుడు/ఆనాడు, దుర్మార్గుల శక్తి నశించింది అని,

తత్, దినం, జనతా-అభీష్టం, స్మృతం = ఆ దినం, జనులకు ఇష్టమై గుర్తు పెట్టుకోబడ్డది.

శిష్ట-వ్రాత-మనః-ప్రవిష్ట! = సజ్జనుల మనసులలో చొచ్చి ఉన్నవాడా!

త్వత్-స్మృతేః, మామ్, జుష్ట-శ్రియమ్, కురు = నిన్ను తలచుకోవటం ద్వారా, నన్ను శుభాలు కలవాడినిగా చేయి.

ఇది నరకవధకథ.

64. బాణస్యాత్మభవా త్రిదృక్కృతపురత్రాణస్య, నామ్నా హ్యుషా
స్త్రైణప్రీతికరం త్వదాత్మజసుతం ప్రాణప్రియం ప్రాప సా.
బాణ స్తం తు బబంధ, పౌత్రకపరిత్రాణం చికీర్ష న్నయాః
శోణం త్వం నగరం, విజిత్య సహరం బాణం, సపౌత్రో గతః

టీక: త్రిదృక్-కృత-పుర-త్రాణస్య, బాణస్య, ఆత్మభవా, నామ్నా, ఉషా,హి = శివుడు పురరక్షణ చేసే బాణుడి కూతురు, ఉష అనే పేరుగలది ఉన్నదిగదా!

సా, స్త్రైణ-ప్రీతి-కరం, తవ, ఆత్మజ-సుతమ్, ప్రాణప్రియమ్, ప్రాప = ఆమె, స్త్రీలకు ఆనందం కలిగించే నీ మనుమడిని (=అనిరుద్ధుడిని) భర్తగా పొందింది.

తమ్, తు, బాణః, బబంధ = అతడినేమో బాణుడు బంధించాడు.

పౌత్రక-పరిత్రాణం, చికీర్షుః, త్వం, శోణం,పురం, అయాః = మనుమడి రక్షణ చేయగోరిన నీవు, శోణపురాన్ని చేరావు.

స-హరం, బాణం, విజిత్య, స-పౌత్రః, గతః = శివునితో సహ బాణుడిని జయించి, మనుమడితో సహ వెళ్ళిపోయావు.

ఇది బాణగర్వభంగకథ.

65. ఊఢం నామ మమ , త్వయాంకసహితం బాఢం, జహీత్యుచ్చకై-
ర్మూఢ స్త్వాం సమదేశయత్, త్వయి వహన్ గాఢక్రుధం పౌండ్రకః,

రూఢక్రోధ ఉపేత్య తం యమపదారూఢం వ్యధా స్త్వం రణే,

ప్రౌఢర్షిస్తుత పాహి  మాం  సుజనధీగూఢస్థిత! ప్రార్థినమ్.

టీక:     త్వయి, గాఢ-క్రుధం, వహన్, మూఢః, పౌండ్రకః = నీ పట్ల గాటమైన కోపాన్ని పూనుతూ, మూఢుడైన పౌండ్రకుడు/పౌండ్రకవాసుదేవుడు.

'అంక-సహితం,మమ,నామ,త్వయా,బాఢం,ఊఢం,జహి',ఇతి,ఉచ్చకైః = చిహ్నాలతో సహా నా పేరు, నీచేత పూర్తిగా పెట్టుకోబడ్డది. వదలివేయి.' అని తీవ్రంగా,

త్వామ్, సమదేశయత్ = నీకు సందేశం పంపాడు.

త్వం, రూఢ-క్రోధః, ఉపేత్య = నీవు, కోపం గలిగినవాడవై పోయి,

తం, రణే, యమపద-ఆరూఢం, వ్యధాః = యుద్ధంలో వానిని, యముడి చోటికి వెళ్ళినవాడినిగా చేసావు.

ప్రౌఢ-ఋషి-స్తుత = గొప్పవాళ్ళైన ఋషుల పొగడబడినవాడా!

సుజన-ధీ-గూఢ-స్థిత = సత్పురుషుల మనసులలో దాగి ఉండేవాడా1

ప్రార్థినమ్, మామ్, పాహి = వేడుకొంటున్న నన్ను  కాపాడు.

ఇది పౌండ్రకవాసుదేవవధకథ.

66. బాంధవ్యం తవ పాండవై శ్చ సఖితాబంధం మహాంతం;  జరా-

సంధ స్యాచరితక్షితీశగణనిర్బంధస్య కార్యం వధం,

స్వం ధర్మం చ సమీక్ష్య ; తస్య హననం  త్వం , ధర్మజేష్టిక్షణా-

సంధః సమ్యగకారయః  ప్రథితదోర్గంధస్య భీమేన హి

టీక: పాండవైః, తవ, బాంధవ్యం, చ, సమీక్ష్య= పాండవులతో నీ చుట్టరికాన్ని చూచి,

మహాంతం,స్వ-సఖితా-బంధం,చ, సమీక్ష్య = వాళ్ళతో నీయొక్క గొప్ప మైత్రీబంధాన్ని కూడ చూచి,

ఆచరిత-క్షితీశ-గణ-నిర్బంధస్య, జరాసంధస్య, వధం, చ, కార్యం, సమీక్ష్య = రాజుల గుంపులను  నిర్బంధించిన  జరాసంధుని వధ చేయదగ్గదని కూడ చూచి,

స్వం, ధర్మం, చ, సమీక్ష్య = నీ సొంత ధర్మాన్ని కూడ చూచి,

పాండవులకు సాయంచేయటం, జరాసంధుడిని చంపటం, ఈ రెండూ తన కర్తవ్యాలే అని ఆలోచించుకొని, అని అర్థం.

ధర్మజ-ఇష్టి-క్షణ-ఆసంధః,త్వం=ధర్మరాజు యాగం సమయంలో ప్రతిన చేసిన నీవు,

ప్రథిత-దోః-గంధస్య, తస్య, హననమ్ = పేరుగన్న భుజగర్వంగల ఆ జరాసంధుని వధను,

భీమేన, సమ్యక్ , అకారయః, హి = భీమునిచేత చక్కగా చేయించావు గదా!

ఇది జరాసంధవధకథ.

67. ' ఆద్యం నార్హసి పూజనం, నిగద మే యద్యస్తి తే సాఽర్హతా
నాద్య త్వం ఖలు ముచ్యసే నృపకులావద్యః ఖలే' త్యుద్ధతః
చైద్యః పాండవరాజసూయసదసి ప్రోద్యన్మద స్త్వాం వదన్
సద్యస్త్వత్కరముక్తచక్రనిహతో వాద్యధ్వనౌ వర్తితే

టీక: పాణ్డవ-రాజసూయ-సదసి = పాండవుల రాజసూయయాగ సభలో,

ఆద్యం, పూజనం, న, అర్హసి = 'అగ్రపూజకు నీవు తగవు....'

యది, తే, సా, అర్హతా, మే, నిగద, ఖల! = 'ఒకవేళ నీకు ఆ అర్హత ఉంటే, నాకు చెప్పు. నీచుడా!...'

నృప-కుల-అవద్యః, త్వం, అద్య, న, ముచ్యసే, ఖలు. ఇతి = ' రాచకొలంలో హీనుడవైన నీవు ఈ నాడు వదలిపెట్టబడవు సుమా!' అని (= 'నేడు నిన్ను వదలను సుమా!' అని.)

ప్రోద్యత్-మదః, ఉద్ధతః, చైద్యః, త్వాం, వదన్ = పొగరెక్కి చెలరేగిన శిశుపాలుడు నిన్ను అంటూ,

వాద్య-ధ్వనౌ, వర్తితే = వాద్యధ్వని ప్రవర్తిల్లుతూ ఉండగా,

సద్యః-త్వత్-కర-ముక్త-చక్ర-నిహతః = అప్పటికప్పుడే నీ చేతినుండి వెలువడిన చక్రంతో చంపబడ్డాడు.

ఇది శిశుపాలవధకథ.

68. సౌభం సాళ్వనృపో విమాన మసమానాభం సమారుహ్య, గో
శోభం త్వన్నగరం నిగృహ్య బహుధా క్షోభం వ్యధా ద్దుర్దమః,
త్వం భంక్త్వా చ విమాన ముగ్రగదయా భ్రూభంగరౌద్రో, రిపు
శ్రీభంగాఢ్యసుదర్శనేన విదయారంభం జగంథాథ తం.

టీక: సాళ్వ-నృపః= సాళ్వుడు అనేరాజు,

అ-సమాన-ఆభం, సౌభం, విమానం, ఆరుహ్య, దుర్దమః = సాటి లేని కాంతిగల సౌభం అనే విమానాన్ని ఎక్కి, ఆపరానివాడై,

గో-శోభం, త్వత్-నగరమ్, నిగృహ్య, బహుధా, క్షోభం, వ్యధాత్ =స్వర్గంవంటి శోభ గలిగిన నీ నగరాన్ని (ద్వారకను) ముట్టడించి, రకరకాలుగా అలజడి చేసాడు.

భ్రూ-భంగ-రౌద్రః, త్వమ్ = బొమముడితో భీకరుడవైన నీవు,

ఉగ్ర-గదయా, విమానం, భంక్త్వా, చ = భయంకరమైన గదతో విమానాన్ని విరుగగొట్టి,

అథ,రిపు-శ్రీ-భంగ-ఆఢ్య-సుదర్శనేన = తరువాత, శత్రువుల సంపదను చెడ గొట్టటంలో గొప్పదైన సుదర్శనచక్రంతో,

వి-దయా-ఆరంభం,తం,జగంథ=నిర్దయమైన ప్రయత్నం గల ఆ సాళ్వుడిని చంపావు.

ఇది, సౌభం/సౌంభకం అనే విమానం ఎక్కి ద్వారకమీదకు దాడికి వచ్చి, 27 దినాల పాటు పోరిన సాళ్వుడిని కృష్ణుడు సంహరించిన కథ.

69. శత్రుత్వం త్యజ పాణ్డవేష్వితి ముహు ర్మాత్రుక్తి మధ్యాయతః ,
పిత్రుక్తిం చ న శృణ్వతః , కురుపతేః క్షత్రు క్త్యసంమానినః ,

ధాత్రుద్దేశవశా ద్భవాదృశజగత్త్రాత్రుజ్ఝిత స్యాంతతః

శత్రుభ్యః కిమభూ? దుదాహృతి రియం పాత్రుక్తిధిక్కారిణామ్.

టీక: 'పాణ్డవేషు, శత్రుత్వమ్, త్యజ' ఇతి ="పాండవులపట్ల వైరభావం వదలు." అని ముహుః, మాతృ-ఉక్తిమ్, న-ధ్యాయతః = మరల మరల చెప్పే తల్లి మాటను తలవని వాడు (*వాడికి*),

పితృ-ఉక్తిమ్, చ, న, శృణ్వతః = తండ్రి మాటను కూడ విననివాడు(*వాడికి*),

క్షత్తృ-ఉక్తి-అ-సమ్మానినః = విదురుడి మాటను లక్ష్యపెట్టని వాడు(*వాడికి*),

ధాతృ-ఉద్దేశవశాత్, భవాదృశ-జగత్-త్రాతృ-ఉజ్ఝితస్య = విధివశాత్తు నీ వంటి లోకరక్షకుడు సైతం వదలివేసినవాడు(*వాడికి*), ఐన

కురుపతేః, అంతతః, శత్రుభ్యః, కిమ్, అభూత్? = దుర్యోధనుడికి, చివరకు శత్రువుల వలన ఏమైంది? *(సర్వనాశనం ఐంది.)*

పాతృ-ఉక్తి-ధిక్కారిణామ్, ఇయమ్, ఉదాహృతిః = తమను కాపాడే వాళ్ళ మాటలను ధిక్కరించే వాళ్ళకు ఇది ఒక ఉదాహరణ.

దీనిలో, దుర్యోధనుడు తన తల్లిదండ్రుల మాటలను, పెద్దల బోధనలను,కృష్ణుడి ఉపదేశాన్ని, పెడచెవిన పెట్టిన సంగతుల ప్రసక్తి ఉన్నది.

70. విష్ణావర్పితచేతసాం సుమనసాం నిష్ణాత ఏవావనే,

జిష్ణౌ వర్థిని యంతృతా ముపగతో, ముష్ణాతి యోఽరిశ్రియం,

కృష్ణాఖ్యో జగదేకదేశికవర, స్సృష్ణాజితా మాశ్రయః,

కృష్ణాంభోదసమానదేహరుచిమాన్, పుష్ణాతు సౌఖ్యాని సః.

టీక: యః = ఎవడైతే

విష్ణౌ, అర్పిత-చేతసామ్, సుమనసామ్,అవనే, నిష్ణాతః, ఏవ = విష్ణుని పట్ల మనస్సును అర్పించిన సజ్జనులను కాపాడటంలో ఎల్లప్పుడు నేర్పరి ఐనవాడో,

జిష్ణౌ, అర్థిని యంతృతామ్, ఉపగతః = అర్జునుడు కోరగా సారథ్యాన్ని తీసుకొన్నాడో,

అరి-శ్రియమ్, ముష్ణాతి = శత్రువుల సంపదలను హరిస్తాడో,
 తృష్ణా-జితామ్, ఆశ్రయః = ఆశలను జయించిన వాళ్ళకు ఆశ్రయమో,
కృష్ణ-అంభోద-సమాన-దేహ-రుచిమాన్ = నీలమేఘంతో సమానమైన శరీరకాంతి గలవాడో,
జగత్-ఏక-దేశిక-వరః = లోకాలన్నిటికి ముఖ్యమైన గురుశ్రేష్ఠుడో,
కృష్ణ-ఆఖ్యః, సః, సౌఖ్యాని, పుష్ణాతు = కృష్ణుడు అనే పేరున్న అతడు, సుఖాలను పెంపొందించాలి.
ఇది, కృష్ణుడు పార్థసారథి ఐన కథ.

71. ఏతాన్ హన్మి న మిత్రబాంధవగురువ్రాతానితి ప్రేమతో
జాతాశంక మవేక్ష్య ఫల్గున మహంధీతాపితం, తత్కృతే
ఖ్యాతా యేన మహోన్నతా భగవతా గీతా విరాణ్మూర్తినా,
జేతాఽభూ ద్విజయోఽపి యస్య వచనాత్, త్రాతా విభు ర్మేఽస్తు సః.

టీక: 'మిత్ర-బాంధవ-గురు-వ్రాతాన్, ఏతాన్, న, హన్మి', ఇతి = 'మిత్రులు, బంధువులు, గురువులు ఐన వీళ్ళను నేను చంపను.' అని,
ప్రేమతః, జాత-ఆశంకం, అహంధీ-తాపితం, ఫల్గునం,అవేక్ష్య, తత్కృతే = ప్రేమకొద్ది శంక గలిగిన, అహంకారంతో వేగిపోయిన, అర్జునుడిని చూచి, అతడికొరకు,
విరాట్-మూర్తినా, యేన, భగవతా, మహోన్నతాః, గీతాః ఖ్యాతాః = విశ్వరూపం తాల్చిన ఏ భగవంతుని చేత ఎంతో గొప్పవైన గీతలు చెప్పబడ్డవో,
యస్య వచనాత్, విజయః, అపి, జేతా,అభూత్, సః, విభుః, మే, త్రాతా, అస్తు = ఎవని మాట విని అర్జునుడు విజేత ఐనాడో, ఆ స్వామి నాకు రక్షకుడు కావాలి.
ఇది భగవద్గీతోపదేశకథ.

72. ప్రత్యాసన్నరణే హరి ర్జయకరో న త్యాగయోగ్యో ఽస్త్యసా-
విత్యాగత్య భవంత, మర్థిని జయంప్రత్యాశయా ఫల్గునే,

ప్రీత్యా తద్రథసారథి స్త్వ మభవో భీత్యావహో విద్విషాం ,

స్తుత్యాస్ సో౽పి రిపూస్ జఘాన, సకలం సత్యాపతే త్వత్కృపా

టీక: ప్రత్యాసన్న-రణే, జయ-కరః, హరిః. = చేరువైన యుద్ధంలో, గెలుపు గలిగించేవాడు కృష్ణుడు.

అసౌ, త్యాగ-యోగ్యః, న, అస్తి, ఇతి = 'ఇతడు వదలుకోదగ్గవాడు కాడు' అని,

భవంతమ్, ఆగత్య = నీ దగ్గరకు వచ్చి,

జయమ్, ప్రతి, ఆశయా, ఫల్గునే, అర్థిని = గెలుపు మీది ఆశతో అర్జునుడు వేడుకొంటే,

ప్రీత్యా, త్వమ్, విద్విషామ్, భీతి-ఆవహః, తత్-రథ-సారథిః, అభవః = ఆదరంతో నీవు, శత్రువులకు భీతిగొలుపుతూ అతడికి (అర్జునుడికి) రథసారథి వైనావు.

సః, అపి, స్తుత్యాస్, రిపూస్, జఘాన = అతడు (అర్జునుడు) కూడ, ఎన్నదగ్గ వాళ్ళైన తన శత్రువులను చంపాడు.

సత్యాపతే! సకలమ్, త్వత్-కృపా = సత్యాపతీ! అంతా నీ దయ.

దీనిలో, కృష్ణుడు పార్థసారథి ఐన ఘట్టం ప్రసక్తి ఉంది. 70 వ పద్యంలో ఉన్నదే ఇది.

73. అత్యంతం యుధి భీష్మబాణవిహతః, సత్యక్షమే ఫల్గునే,

' సత్యం పార్థ ! హతో౽స్త్యసౌ ' వితి వదస్ ప్రత్యర్థిని త్వం పతస్,

' కృత్యం నాస్తి తవే' తి పార్థవచసా సంత్యక్తరోషో౽భవో,

నిత్యం స త్వముపాస్య ఏవ హి మయా గత్యంతరం నేచ్ఛతా.

టీక: యుధి, అత్యంతమ్, భీష్మ-బాణ-విహతః, త్వమ్ = యుద్ధంలో భీష్ముడి బాణాలకు బాగా దెబ్బ తిన్న నీవు,

ఫల్గునే, అక్షమే, సతి = అర్జునుడు అశక్తుడై ఉండగా,

పార్థ! సత్యమ్, అసౌ, హతః, అస్తి, ఇతి, వదస్,ప్రత్యర్థిని, పతస్ = "అర్జునా! నిజంగా

వీడు చచ్చాడే. ” అని అంటూ, శత్రువు మీదకు దూకుతూ ఉన్న నీవు,

తవ, కృత్యమ్, న, అస్తి, ఇతి, పార్థ-వచసా, సంత్యక్త-రోషః, అభవః = “నీ పని కాదు.” అనే అర్జునుడి మాటమేరకు, కోపాన్ని వదలిపెట్టావు.

గతి-అంతరమ్, న, ఇచ్ఛతా, మయా = వేరే మార్గం కోరని నాకు/నాచేత,

సః, త్వమ్, నిత్యమ్, ఉపాస్యః, ఏవ, హి = అటువంటి నీవు, ఎల్లప్పుడూ కొలువదగ్గవాడవే.

ఇది, యుద్ధంలో విజృంభించిన భీష్ముడి చేతిలో దెబ్బ తిన్న కృష్ణుడు, చక్రం పట్టుకొని అతడిమీదకు దూకిన ఘట్టం.

74. సూర్యే ఽనస్తమితే జయద్రథవధే కార్యే ఽర్జునేనాహవే,
వార్యేయం విపది త్యపహ్నుతరవి ర్వర్యేణ చక్రేణ యః,
శౌర్యేడ్యే నిహతాహితేఽథ విజయే తూర్యేషు సన్నాదిషు
ద్యౌ ర్యేనార్కయుతా కృతా పున, రసౌ వార్యేప్సితః పాతు నః

టీక: సూర్యే,న-అస్తమితే, ఆహవే, అర్జునేన, జయద్రథ-వధే, కార్యే = సూర్యుడు క్రుంకకముందు, యుద్ధంలో అర్జునుడు జయద్రథవధం చేయాల్సి ఉండగా,

ఇయమ్, విపత్, వార్యా, ఇతి, యః, వర్యేణ, చక్రేణ, అపహ్నుత-రవిః = ’ఈ ఆపదను తొలగించాలి’ అని, ఎవడు శ్రేష్ఠమైన చక్రంతో సూర్యుడిని కప్పివేసాడో,

అథ, శౌర్య-ఈడ్యే, విజయే, నిహత-అహితే = తరువాత, మెచ్చదగ్గ శౌర్యం గల అర్జునుడు తన శత్రువును చంపగా,

తూర్యేషు, సంనాదిషు = తూర్యవాద్యాలు మ్రోగుతూ ఉండగా,

యేన, ద్యౌః, పునః, అర్క-యుతా, కృతా = ఎవడు ఆకాశాన్ని మళ్ళీ సూర్యుడితో కలసి కనబడేటట్లు చేసాడో,

ఆర్య-ఈప్సితః, అసౌ,నః, పాతు = పెద్దలంతా కోరుకొనే (=శిష్టులకు ఇష్టమైనవాడు) అతడు, మమ్ములను కాపాడాలి.

దీనిలో, భారతయుద్ధంలో జయద్రథవధ నాడు కృష్ణుడు సూర్యుడిని చక్రంతో కప్పిన ఘట్టం ప్రసక్తి ఉన్నది.

75. నానాయుద్ధవిశారదాః కురుపతేః కేనా ప్యజయ్యా మహా
సేనాన్యః ఖలు పాండవై ర్యుధి హతాః కేనాప్యుపాయేన తే,
భూనాథా ఇతరే బలాఢ్యకృతసంమానా శ్చ, తేషా మిదం
యేనాభూత్ సుకరం దురాప మపి, స శ్రీనాయకః పాతు మామ్.

టీక: కురుపతేః, మహా-సేనాన్యః = దుర్యోధనుడియొక్క గొప్ప సేనానులు, నానా-యుద్ధ-విశారదాః, కేన, అపి, అజయ్యాః = రకరకాల యుద్ధాలలో నిపుణులు, ఎవరికీ గెలువరానివారు.

తే, కేన, అపి, ఉపాయేన, పాండవైః, యుధి, హతాః, ఖలు = ప్రసిద్ధులైన ఆ సేనానులు, ఏదో ఒక ఉపాయంతో పాండవులచేత యుద్ధంలో చంపబడ్డారు గదా!

బల-ఆఢ్య-కృత-సంమానాః, ఇతరే, భూనాథాః, చ హతాః = బలశాలుల మెప్పును పొందిన ఇతరరాజులు కూడ చంపబడ్డారు.

దురాపమ్, అపి, ఇదమ్, తేషామ్, యేన, సుకరమ్, అభూత్ = పొందరాని దైనప్పటికి, ఇది వాళ్లకు ఎవని కారణంగా సుకరమైనదో,

సః, శ్రీనాయకః, మాం, పాతు = ఆ శ్రీపతి నన్ను కాపాడాలి.

ఇది భారతయుద్ధంలో కౌరవవీరులను చంపటానికి పాండవులకు కృష్ణుడు చేసిన సాహాయ్యాన్ని సంగ్రహంగా చెపుతున్నది.

76. ప్రాణత్యాగనిరీక్షణో, గళగతప్రాణః, శితేషుక్షతి-
క్షీణః, శాంతనవః శరాగ్రశయన, స్త్రాణం యయౌ యం స్మరన్,
బాణప్రోద్ధతిశైలభేదభిదురః, ప్రాణప్రియో గోకుల-
స్త్రైణస్యా స్తు స మే మన స్యఖిలదిక్కోణప్రభూణాం ప్రభుః

టీక: శిత-ఇషు-క్షతి-క్షీణః = పదునైన బాణాల దెబ్బలకు బలహీనపడ్డవాడు,
గళ-గత-ప్రాణః = ప్రాణాలు గొంతులోనికి వచ్చినవాడు,
శర-అగ్ర-శయనః = బాణాల ములుకుల మీద శయనించి ఉన్నవాడు,
ప్రాణ-త్యాగ-నిరీక్షణః, శాంతనవః = ప్రాణాలను వదలటానికి ఎదురు చూస్తూ ఉన్నవాడు, ఐన భీష్ముడు,
యం, స్మరన్, త్రాణమ్, యయౌ = ఎవనిని స్మరిస్తూ రక్షణ పొందాడో,
బాణ-ప్రోద్ధతి-శైల-భేద-భిదురః = బాణాసురుడి గర్వం అనే కొండను పగులగొట్టటంలో వజ్రంవంటి వాడు,
గోకుల-స్త్రైణస్య, ప్రాణప్రియః = గోకులం లోని స్త్రీలకు తమ ప్రాణాలంత ఇష్టమైనవాడు,
అఖిల-దిక్-కోణ-ప్రభూణామ్, ప్రభుః, సః = అన్ని దిక్కుల, మూలల ఏలికలకు ప్రభువు, ఐన అతడు (కృష్ణుడు),
మే, మనసి, అస్తు = నా మనసులో ఉండుగాక.

*దీనిలో, శరతల్పం మీద ఉన్న భీష్ముడు కృష్ణుడి శరణు పొందిన సంగతి ఉన్నది.*

77. క్రుద్ధద్రౌణిశరేణ మాతు రుదరే విద్ధం చ జాతవ్యసుం
బద్ధస్నేహవశః పరీక్షిత మసంబద్ధ స్తు యో ఽజీవయత్,
యద్ధన్యా వయ మి త్యతీవ ముదితాః ఇద్ధశ్రియః పాణ్డవాః,
శుద్ధబ్రహ్మ హరిం పరం త,మచలశ్రద్ధ స్సదా భావయే.

టీక: మాతుః, ఉదరే = తల్లి కడుపులో (ఉండగా),
క్రుద్ధ-ద్రౌణి-శరేణ, విద్ధమ్ = కోపించిన అశ్వత్థామ బాణం దెబ్బ తిన్నవాడును,
జాత-వి-అసుమ్, చ, పరీక్షితమ్ = ప్రాణాలు లేకుండ పుట్టినవాడును, ఐన పరీక్షిత్తును,
అ-సంబద్ధః, అపి, బద్ధ-స్నేహ-వశః, యః, అజీవయత్ = దేనికీ కట్టుబడని వాడైనప్పటికి, స్నేహబంధానికి లోనై, ఎవడు బ్రదికించాడో,

యత్, ఇద్ధ-శ్రియః, పాణ్డవాః, “వయం, ధన్యాః ”, ఇతి, అతీవ, ముదితాః = దేని వలనైతే, గొప్ప సంపదగల పాణ్డవులు “మేము ధన్యులం” అని మురిసిపోయారో, శుద్ధ-బ్రహ్మ, పరమ్, తమ్, హరిమ్ = శుద్ధబ్రహ్మస్వరూపము, అత్యున్నతుడు, ఐన ఆ హరిని,

అ-చల-శ్రద్ధః, సదా, భావయే = చెదరని శ్రద్ధగలిగి ఎల్లప్పుడు తలచుకొంటాను.

ఇందులో, నిర్జీవుడై పుట్టిన పరీక్షిత్తును శ్రీకృష్ణుడు ఉజ్జీవింపజేసిన వృత్తాంతం ప్రసక్తం.

78. దుర్వాసఃప్రహతే ఽమ్బరీషనృపతౌ దుర్వారయా కృత్యయా
సర్వాఢ్యం తవ చక్ర మాశ్వశమయత్ , దుర్వారి కీలీవ తాం
గర్వాంధే పతితం మునౌ చ, స భియా సర్వాసు దిక్షు ద్రుతః,
శర్వాద్యైశ్చ న రక్షిత స్తవ పదం చార్వాశ్రితః శ్రేయసే.

టీక: అంబరీష-నృపతౌ, దుర్వారయా, కృత్యయా, దుర్వాసః-ప్రహతే = అంబరీషుడనే రాజు దుర్వాసుడిచేత దుర్వారమైన కృత్య చేత కొట్టబడితే,

సర్వ-ఆఢ్యమ్, తవ, చక్రమ్ = అన్నిటికంటే బలవంతమైన నీ చక్రం,

కీలీ, దుర్వారి, ఇవ, తామ్, ఆశు, అశమయత్ = అగ్ని, స్వల్పమైన నీటిని లాగా, ఆ కృత్యను వెంటనే అణగగొట్టింది.

గర్వ-అంధే. మునౌ, చ, పతితమ్ = గర్వంతో కన్నుగానని ముని మీద గూడ పడింది ఆ చక్రం.

సః, భియా, సర్వాసు, దిక్షు, ద్రుతః = ఆ ముని భయంతో అన్ని దిక్కులకూ పరుగులు తీసాడు.

శర్వ-ఆద్యైః, చ, న, రక్షితః = శివుడు మొదలైనవాళ్ళు కూడ మునిని రక్షించలేదు.

శ్రేయసే, తవ, చారు, పదం, ఆశ్రితః = ( ఆ ముని ), తన క్షేమం కోసం నీ అందమైన పాదాన్ని ఆశ్రయించాడు.

ఇది, దుర్వాసుడు అంబరీషుడిపై కోపగించి, చివరకు అతడినే శరణు చొచ్చిన కథ.

79. రాధేష్టోఽపి సహస్రషోడశసతీయూధే చ భిన్నాకృతిః
సౌధే షూత్తమగార్హమేధికవిధానాధేయచర్యాపరః
మేధేడ్యోత్తమదేవమౌనిమతిదుర్బోధే చరిత్రే స్థితో
బాధేయం సుఖమేతదితి త్యపమతే రోధేన మాం రక్షతు.

టీక: రాధా-ఇష్టః, అపి = రాధకు ఇష్టుడైనప్పటికి,

సహస్రషోడశ-సతీ-యూధే, చ, భిన్న-ఆకృతిః = పదారువేల భార్యల సమూహంలో కూడ వేరు వేరు రూపాలతో ఉన్నవాడు,

సౌధేషు, ఉత్తమ-గార్హమేధిక-విధాన-ఆధేయ-చర్యా-పరః = అన్ని ఇళ్లలో, ఉత్తమమైన గృహస్థవిధులలో చేయదగ్గ పనులను చేస్తూ ఉన్నవాడు,

మేధా-ఈడ్య-ఉత్తమ-దేవమౌని-మతి-దుర్బోధే, చరిత్రే, స్థితః = పొగడదగ్గ తెలివిగల వారిలో ఉత్తముడైన నారదుడి బుద్ధికి సైతం తెలియరాని నడవడికలో ఉన్న వాడు,

*అంటే కృష్ణుడు,*

ఇయమ్, బాధా, ఇదమ్, సుఖమ్, ఇతి, అపమతేః, రోధేన = "ఇది కష్టం, ఇది సుఖం." అనే పాడు బుద్ధిని నివారించటం ద్వారా,

మామ్, రక్షతు = నన్ను కాపాడాలి.

*దీనిలో, పదారు వేల భార్యలతో కృష్ణుడు నడిపే గృహస్థజీవితాన్ని చూచి నారదుడు అచ్చెరువు పడిన సంగతి ప్రసక్తం.*

80. అత్రాలింగ్య కుచేల మాగత మహో మిత్రాగ్ర్య, మాదాయ త-
న్మిత్రానీతపటాగ్రబద్ధపృథుకాన్ ద్విత్రాశనాస్వాదతః,
చిత్రానేకవిభూతిమంత మకరోత్ తత్రాలయం తస్య యో,
ధాత్రాద్యై ర్వినుతః స నః కరుణయా పుత్రాన్ పితేవావతు.

టీక: అహో!= ఆశ్చర్యం గదా!

అత్ర= ఇక్కడ *(ద్వారకలో)*,

ఆగతమ్, మిత్ర-అగ్ర్యమ్, కుచేలమ్, ఆలింగ్య = దగ్గరకు వచ్చిన మిత్రాగ్రణి ఐన కుచేలుడిని కౌగిలించుకొని,

తత్-మిత్ర-ఆనీత-పట-అగ్ర-బద్ధ-పృథుకాన్, ఆదాయ = ఆ మిత్రుడు తెచ్చిన, కొంగుచివరన మూట కట్టి ఉన్న అటుకులను తీసుకొని,

ద్విత్ర-అశన-ఆస్వాదతః = రెండు మూడు సార్లు తినటంతో రుచి చూడటంవలన,

తత్ర, తస్య, ఆలయమ్ = అక్కడ (*కుచేలుడి గ్రామంలో, కుచేలుడి*) అతడి ఇంటిని,

చిత్ర-అనంత-విభూతిమంతమ్, యః, అకరోత్ = చిత్రమైన అంతు లేని ఐశ్వర్యం కలిగినదానినిగా ఎవడు చేసాడో,

ధాతృ-ఆద్యైః, వినుతః, సః = బ్రహ్మాదులు స్తుతించిన అతడు (కృష్ణుడు),

నః, కరుణయా, పితా, పుత్రాన్, ఇవ, అవతు = మమ్ములను దయతో, తండ్రి కొడుకులను కాపాడినట్లు, కాపాడుగాక.

దీనిలో, కృష్ణుడు తనబాల్యమిత్రుడైన కుచేలుడు తెచ్చిపెట్టిన అటుకులను రెండు పిడికిళ్ళు తిని అతడికి గొప్ప ఐశ్వర్యాన్ని ఇచ్చిన కథ ఉన్నది

81. యాతా స్తీర్థపదం త్వయా సహ సురాపీతాధికక్రుత్ఖలీ-
భూతా స్తాపసశాపజాతముసలోద్భూతా గృహీత్వైరకాః
నీతాః కర్మబలైః, పరస్పరహతాః స్తీతాగ్రహ యాదవాః,
భూతార్థం విదతా, కృతాత్మవిలయోపేతా స్త్వ యోపేక్షితాః.

టీక: త్వయా, సహ, తీర్థ-పదం, గతాః, యాదవాః = నీతోపాటు తీర్థస్థానానికి వెళ్ళిన యాదవులు,

సురా -పీత-అధిక-క్రుధ్-ఖలీభూతాః = మద్యంత్రాగటంతో ఎక్కువైన కోపంతో చెడ్డవాళ్ళైపోయి,

స్ఫీత-ఆగ్రహాః, కర్మ-బలైః, నీతాః = దిట్టమైన పట్టుదలలు గలిగి, కర్మబలాలచేత నడుపబడి,

తాపస-శాప-జాత-ముసల-ఉద్భూత-ఏరకాః, గృహీత్వా = మునుల శాపంవలన పుట్టిన ముసలంనుండి మొలచిన తుంగలను పట్టుకొని,

పరస్పర-హతాః= ఒకరిచేత ఒకరు చంపబడ్డారు (ఒకరినొకరు చంపుకొన్నారు).

భూత-అర్థం, విదతా, త్వయా = ఉన్న విషయం తెలిసిన నీచేత,

కృత-ఆత్మ-విలయ-ఉపేతాః, ఉపేక్షితాః = తమ నాశనాన్ని తామే చేసుకొన్న వాళ్ళు, ఉపేక్షించబడ్డారు(తమవాళ్ళను తామే చంపుకొనే వాళ్లను, నీవు చంపుకోనిచ్చావు.)

ఇది యాదవనాశనకథ.

82. పుంస్థానో భవ మేత్య యాదవకులే, క్ష్మాం స్థాపయిత్వా ఽభయాం,
సంస్థానా ద్బహుదుష్కృతాం భువి పునః సంస్థాప్య ధర్మం స్థిరం,
స్వం స్థానం వ్రజితం నమోఽస్త్వితి నభఃసంస్థా ముదా తుష్టువు-
ర్యం స్థాణుద్రుహిణాదయో, మనసి మే తం స్థాపయామ్యచ్యుతమ్

టీక: పుం-స్థానః, యాదవ-కులే, భవమ్, ఏత్య = పురుషస్థాయివై యాదవ కులంలో జన్మను పొంది,

క్ష్మామ్, అభయామ్, స్థాపయిత్వా = (బరువును తొలగించటంవలన) భూమిని భయం లేనిదానినిగా నిలిపి,

బహు-దుష్కృతామ్, సంస్థానాత్, భువి, ధర్మమ్, పునః, స్థిరమ్, సంస్థాప్య= పెక్కురు దుర్మార్గుల చావు ద్వారా భూమిమీద ధర్మాన్ని మరల దృఢంగా నిలబెట్టి,

స్వం, స్థానం, వ్రజితం, యం = తన చోటికి పోయినవానిని ఎవనినైతే,

నభః-సంస్థాః, స్థాణు-ద్రుహిణ-ఆదయః, నమః, అస్తు, ఇతి, తుష్టువుః = అంతరిక్షంలో నిలిచి ఉన్న శివుడు బ్రహ్మ మొదలైనవాళ్ళు, 'నమస్కారం' అని స్తుతించారో,

తం, అచ్యుతమ్, మే, మనసి, స్థాపయామి = ఆ అచ్యుతుడిని, నా మనసులో

నిలుపుకొంటాను.

ఇది కృష్ణనిర్యాణఘట్టం.

83. స్వస్థానం త్వయి భాజి, ఖిన్నహృదయావస్థాం గతాః పాణ్డవాః
దుఃస్థా భూ రితి చాదదు ర్నిజహరిప్రస్థా న్మహాప్రస్థితిమ్
ద్యుఃస్థానాయనగై శ్చ తై ర్హృది సదా సాస్థాత్మభి, ర్యో ధృతః ,
స్వస్థాం స త్వ మతాపపాతకతమఃసంస్థాం మతిం మే కురు.

టీక: త్వయి, స్వ-స్థానం, భాజి = నీవు నీ ధామం చేరగా,

పాణ్డవాః, ఖిన్న-హృదయ-అవస్థాం, గతాః = పాండవులు, ఖేదించిన మనసులు గల దశను పొంది,

భూః, దుఃస్థా, ఇతి, చ = భూమి నివసింపదగ్గది కాదు అని కూడ (అనుకొని) ,

నిజ-హరిప్రస్థాత్, మహాప్రస్థితిమ్, ఆదదుః = తమ ఇంద్రప్రస్థంనుండి మహాప్రస్థానాన్ని చేపట్టారు.

ద్యుః-స్థాన-అయనగైః, తైః, చ, స- ఆస్థా-ఆత్మభిః, = స్వర్గమార్గంలో పోతూ ఉన్న వాళ్ళు కూడ, ప్రయత్నపూర్వకమైన మనసులతో

హృది, సదా, యః, ధృతః = హృదయంలో ఎప్పుడూ ఎవరిని నిలుపుకొన్నారో,

సః, త్వం = ఆ నీవు,

మే, మతిం = నా మనసును,

అ-తాప-పాతక-తమః-సంస్థాం స్వస్థాం, కురు = తాపాలకు, పాపాలకు, అజ్ఞానానికి ఉనికి లేని దానినిగా, కుదుటపడ్డదానినిగా, చేయి.

ఇది పాండవస్వర్గారోహణకథ.

ఇక రాబోయే దాదాపు 55 పద్యాలలో రామస్తుతి.

84. అక్షోభ్యం రిపుభి, ర్ధృషత్ప్లవకళాశిక్షోపనీతాంబుధిం,
రక్షోభీతసమస్తసాధుజనతారక్షోద్యతం రాఘవం

భూక్షోభక్షమరాక్షసాస్త్రపతనక్ష్మాక్షోదశాంత్యావహం ,

త్వాం క్షోణీతనయాపతిం హృది భజే మోక్షోపలబ్ధీచ్ఛయా

ఇక్కడనుండి దాదాపు 55 పద్యాలలో రామస్తుతి.

టీక: రిపుభిః, అక్షోభ్యం = శత్రువులచేత కలచరానివానిని

దృషత్-ప్లవ-కళా-శిక్షా-వినీత-అంబుధిమ్ = రాళ్ళు తేలటం అనే శాస్త్రం నేర్పటానికి శిష్యునిగా చేసుకొన్న సముద్రం గలవానిని,

రక్షః=భీత-సమస్త-సాధు-జనతా-రక్షా-ఉద్యతం = రాక్షసులకు వెరచిన సాధుజనుల నందరను కాపాడటానికి ఉద్యమించినవానిని,

రాఘవమ్ = రఘువంశంలో పుట్టినవానిని,

భూ-క్షోభ-క్షమ-రాక్షస-అస్త్ర-సమితి-క్ష్మా-క్షోద-శాంతి-ఆవహమ్ = భూమికి క్షోభ కలిగించగలిగిన రాక్షసుల రక్తాలతో సమరభూమిలోని దుమ్ముయొక్క అణచివేతను కలిగించేవానిని,

క్షోణీతనయా-పతిమ్, త్వామ్ = సీతకు భర్త ఐనవానిని, నిన్ను,

మోక్ష-ఉపలబ్ధి-ఇచ్ఛయా= మోక్షాన్ని పొందటంమీద కోరికతో,

హృది, భజే = మనసులో సేవిస్తాను.

85. అక్షాసుక్షపణార్చితం భజదఘప్రక్షాళనప్రాభవం ,

వీక్షాఽఽసేచనకాకృతిం , క్షితిసుతాఽపేక్షాక్షతోగ్రాయుధమ్,

అక్షామక్షమిణం క్షపాచరకులాధ్యక్షాసుహృద్దీక్షితం ,

త్ర్యక్షాదిప్రణుతాక్షయాత్మవిభవం సాక్షాత్ భజే రాఘవమ్.

టీక: అక్ష-అసు-క్షపణ-అర్చితమ్ = అక్షుడి ప్రాణాలను హరించిన హనుమంతునిచేత పూజింపబడిన వానిని,

భజత్-అఘ-ప్రక్షాళణ-ప్రాభవమ్ = సేవించేవాళ్ళ పాపాలను పోగొట్టే శక్తి కలవానిని,

వీక్షా-ఆసేచనక-ఆకృతిమ్ = చూపులకు ఎంతసేపటికీ తృప్తి కలిగించని రూపం

కలవానిని,

క్షితిసుతా-అపేక్షా-క్షత-ఉగ్ర-ఆయుధమ్ = సీతమీది కోరికతో శివుని ఆయుధాన్ని భంగపరచినవానిని,

అ-క్షామ-క్షమిణమ్ = గొప్ప క్షమావంతుడిని,

క్షపా-చర-కుల-అధ్యక్ష-అసు-హృత్-దీక్షితమ్ = రాక్షసరాజు ప్రాణాలను హరించే దీక్షాబద్ధుడిని,

త్ర్యక్ష-ఆది-ప్రణుత-అక్షయ-ఆత్మ-విభవమ్ = శివుడు మున్నగువారు స్తుతించిన తన అంతులేని శక్తిగలవానిని,

సాక్షాత్,రాఘవమ్, భజే = సాక్షాత్తూ రాముడిని, నేను సేవిస్తాను.

ఇది రాముని మహత్తను చెప్పేది.

86. యానుత్కృష్టబలై ర్న జేతు మసురేశానుద్యతాన్ శక్యతే
తానుగ్రై ర్విశిఖై ర్జఘాన కపిభిః స్వానుప్రయాతైః సహ
యోఽనుష్ఠాయ సమార్ధయత్ స్వజనుషా భానుప్రభూతాన్వయం
ధానుష్కః స నతార్థిలోకదివిషద్ధేనుః సదా నోఽవతు.

టీక: ఉద్యతాన్, యాన్, అసుర-ఈశాన్, జేతుం = సంసిద్ధులైన ఏ రాక్షసపతులను గెలవటానికి

ఉత్కృష్ట-బలైః, న, శక్యతే, తాన్ = మహాబలవంతులకుకూడ వల్లగాదో, వాళ్ళను,

స్వ-అనుప్రయాతైః, కపిభిః, సహ, యః, ఉగ్రైః, విశిఖైః, జఘాన = తనను అనుసరించి వచ్చిన కపులతో కలసి, ఎవడైతే తీక్ష్ణమైన బాణాలతో చంపాడో,

యః, స్వ-జనుషా, భాను-ప్రభూత-అన్వయమ్,అనుష్ఠాయ, సమార్ధయత్= ఎవడైతే, తన పుట్టుకతో సూర్యవంశాన్ని అధిష్ఠించి వర్ధిల్లజేసాడో,

నత-అర్థి-లోక-దివిషత్-ధేనుః, సః, ధానుష్కః = తనకు వినతులైన అర్థిజనుల పాలిటి కామధేనువైన ఆ ధానుష్కుడు (రాముడు),

సదా, నః, అవతు = ఎప్పుడూ మమ్ములను కాపాడాలి.

87. పిత్రాజ్ఞాం శిరసా వహన్, కరగతం గోత్రాధిపత్యం త్యజన్,
పుత్రాచారగురుః సదార మగమత్ సత్రానుజేనాటవీమ్,
భ్రాత్రా యో ౽నునయైః పురం న గమితో మాత్రాపి, ధర్మాంకుర-
క్షేత్రాభ స్త్రిజగద్వరేణ్యచరితః క్షత్రాగ్రణీః పాతు సః

టీక: యః = ఎవడైతే,

పుత్ర-ఆచార-గురుః = కొడుకుల నడవడికి ఆచార్యుడై,

పితృ-ఆజ్ఞాం, శిరసా, వహన్ =తండ్రి ఆనతిని తలదాల్చుతూ,

కర-గతమ్, గోత్ర-ఆధిపత్యమ్, త్యజన్ = చేతికందిన రాజత్వాన్ని వదలుకొంటూ,

స-దారమ్,అనుజేన, సత్రా, అటవీమ్, అగమత్ = భార్యతో సహా, తమ్ముడితో కలసి అడవికి వెళ్ళాడో,

భ్రాత్రా, వా, మాత్రా, అపి, అనునయైః, పురమ్, న, గమితః = తమ్ముడు గాని, తల్లి గాని, బతిమాలినా నగరానికి వెళ్ళలేదో,

ధర్మ-అంకుర-క్షేత్ర-ఆభః, త్రి-జగత్-వరేణ్య-చరితః = ధర్మం అనే మొలకలకు భూమి వంటి వాడు, ముల్లోకాలు మెచ్చిన నడవడి గలవాడు, ఐన

సః, క్షత్ర-అగ్రణీః, పాతు = ఆ క్షత్రియశ్రేష్ఠుడు మమ్ములను కాపాడాలి.

*ఇది, రాముడు తండ్రి మాటమేరకు రాజ్యాన్ని వదలుకొని అడవులకు పోయిన కథ.*

88. నాకీశారిపురప్రయాణహతిరోషాకీలితాస్త్రాహతి
స్తోకీభూతపయోధివారినికరో యః కీశసేనావృతః,
శ్లోకీ రావణకుంభకర్ణహననాత్, దోఃకీలితేష్వాసన
వ్యాకీర్ణాశుగభీతదైత్యఫణిభుక్కేకీశ్వరః పాతు సః.

టీక: నాకి-ఈశ-అరి-పుర-ప్రయాణ-హతి-రోష-ఆకీలిత-అస్త్ర-ఆహతి-స్తోకీభూత-

పయోధి-వారి-నికరః =దేవతల రాజుకు శత్రువైనవాని (రావణుడి) పురానికి చేసే ప్రయాణానికి అడ్డంకివలన వచ్చిన కోపం కారణంగా తొడిగిన అస్త్రం దెబ్బకు అల్పావశేషమైపోయిన సముద్రపు నీరు గలవాడు,

(లంకాప్రయాణంలో దారికి  అడ్డుగా ఉన్న సముద్రం మీద కోపంతో అస్త్రం ప్రయోగిస్తే, దాని దెబ్బకు సముద్రపు నీరు ఇంకినంత పనైందని భావం.)

కీశ-సేనా-వృతః. యః = వానరుల సైన్యం తన చుట్టూ చేరి ఉన్నవాడు, ఎవడో,

రావణ-కుంభకర్ణ- హననాత్, శ్లోకీ, యః = రావణుని, కుంభకర్ణుని, చంపటంవలన కీర్తిశాలి ఐనవాడు ఎవడో,

దోః-కీలిత-ఇషు-ఆసన-వ్యాకీర్ణ-ఆశుగ-భీత-దైత్య-ఫణి-భుక్-కేకీ-ఈశ్వరః, యః = చేత తాల్చిన వింటినుండి విరజిమ్మిన బాణాలకు భయపడ్డ రాక్షసులు అనే పాములను భుజించే నెమలి వంటివాడు, ఎవడో (పాములు నెమళ్ళకు జడుస్తాయి.),

సః, పాతు = అతడు (మనలను) రక్షించాలి.

89. కైకేయీవచనా ద్గృహీకృతవనం సాకేతరాజాత్మజం,
లోకే ఽపూర్వ మివానుజస్య వచనా ల్లోకేశ్వరత్పాదుకమ్,
ఏకేషుక్షతసప్తసాలవలయం, నాకేశతోకాంతకం,
శోకేభ్యో మునినో ఽప్యవంత  మగతి ర్త్వే కేశవ త్వాం భజే .

టీక:	హే, కేశవ! = ఓ హరీ!

కైకేయీ-వచనాత్, గృహీకృత-వనమ్ = కైకేయి మాట మేరకు, అడవినే ఇంటిగా చేసుకొన్నవానిని,

అనుజస్య, వచనాత్ = తమ్ముడి మాటమేరకు,

లోకే, అపూర్వమ్, ఇవ, లోకేశ్వరత్-పాదుకమ్ = లోకంలో అంతకు ముందెన్నడు లేనట్లు, ప్రజలకు ఏలికగా ఔతున్న పాదుకలు గలవానిని,

ఏక-ఇషు-క్షత-సప్త-సాల-వలయమ్ = ఒక్క బాణంతో ఏడు మద్ది చెట్లను కూల్చిన

వానిని,

నాకేశ-తోక-అంతకమ్ = ఇంద్రుడి కొడుకును (వాలిని) చంపినవానిని,

మునినః, అపి, శోకేభ్యః, అవంతమ్ = మునులను సైతం, దుఃఖాలబారినుండి కాపాడుతున్నవానిని,

సాకేత-రాజ-ఆత్మజమ్ = అయోధ్యాపురరాజసుతుడిని,

త్వామ్ , అగతికః, భజే =నిన్ను, ఏ దిక్కూ లేని నేను, సేవిస్తాను.

*దీనిలో రామావతారంలోని కొన్ని ఘట్టాల ప్రసక్తి ఉన్నది.*

90. **రోషా త్తే వ్యథితః సరిత్పతి రభూత్, తోషాత్ ఖగో మోక్షగః**
**పాషాణం భవదంఘ్రిసంగవిభవా ద్యోషాఽభవత్ భాసురా,**
**దోషాటేశవినాశనార్జితయశోభూషావిశేషాన్వితో**
**భాషానాథయుతామరస్తుత! సతాం కేషాం న పూజ్యో భవాన్?**

టీక: తే, రోషాత్, సరిత్-పతిః, వ్యథితః, అభూత్ = నీ కోపంవలన, సముద్రుడు వ్యథ చెందాడు..

తే, తోషాత్, ఖగః, మోక్షగః, అభూత్ = నీ సంతోషంవలన, పక్షి మోక్షానికి పోయింది.

భవత్-అంఘ్రి-సంగ-విభవాత్, పాషాణమ్, భాసురా, యోషా, అభవత్ = నీ పాదం తాకిన గొప్పదనంవలన రాయి, సుందరస్త్రీగా ఐంది.

భాషానాథ-యుత-అమర-స్తుత! = బ్రహ్మతో సహ ఉన్న దేవతలు స్తుతించినవాడా!

దోషా-అట-ఈశ-వినాశన-ఆర్జిత-యశః-భూషా-విశేష-అన్వితః,భవాన్= రాక్షసరాజును నాశనం చేయటం ద్వారా సంపాదించిన కీర్తి అనే ఒకానొక భూషణంతో కూడిన నీవు,

సతామ్, కేషామ్,న, పూజ్యః= మంచివారికి ఎవరికి పూజ్యుడవు కావు?

అందరకూ పూజ్యుడవే అని భావం.

దీనిలో, సముద్రక్షోభణం, జటాయుమోక్షప్రాప్తి, అహల్యాశాపమోక్షం, బ్రహ్మ దేవతలతో కలసి వచ్చి రాముడిని స్తుతించిన సందర్భం, ప్రసక్తాలు.

91. పశ్వాదీన్ విహగాదికానవతి సప్తాశ్వాన్వయో యో విభుః,

విశ్వామిత్రసవావనో నవయువా, విశ్వాధినాథ శ్చ యః,

విశ్వామిత్రనికాయతోయదమరుత్, మా౽శ్వాదరా త్సో౽వతీ-

త్యాశ్వాసాంత మచంచలో మనసి మే విశ్వాస ఉద్భాసతామ్.

టీక: సప్తాశ్వ-అన్వయః, యః, విభుః = సూర్యవంశీయుడైన ఏ స్వామి,

పశు-ఆదీన్. విహగ-ఆదికాన్, అవతి = పశువులు మొదలైనవానిని, పక్షులు మొదలగువానిని కూడ కాపాడుతాడో,

విశ్వామిత్ర-సవ-అవనః, నవ-యువా, యః = విశ్వామిత్రుడి యాగాన్ని రక్షించిన నవయువకుడు ఎవడో,

విశ్వ-అధినాథః, చ, యః = విశ్వాలకు అధిపతి కూడ ఎవడో,

విశ్వ-అమిత్ర-నికాయ-తోయద-మరుత్, యః, సః = సమస్తశత్రువులనే మేఘాల పాలిటి వాయువు ఎవడో, వాడు,

మా, ఆశు, ఆదరాత్, అవతి, ఇతి = నన్ను త్వరగా దయతో కాపాడుతాడు అని,

ఆ-శ్వాస-అంతమ్, మే, మనసి, అ-చంచలః, విశ్వాసః, ఉద్భాసతామ్ = ఊపిరి ఉడిగేఅంతవరకు, నా మనసులో దృఢమైన నమ్మకం భాసించుగాక!

రాముడి ప్రభావాన్ని గురించి చెప్పేది ఇది.

92. యః కూటాహవశాలిరాక్షసవరాళీకూటవజ్రాన్ శరాన్,

ఆకూలాగ్రవహత్సరిత్సమగతాన్ సాకూత మాజౌ వ్యధాత్,

నాకూద్భూతమహర్షికోకిలభవత్కూకూగిరామాశ్రయో ,

భూకూర్మాయితబాహు రస్తు స సదా మే కూహహారోద్యతః

టీక: యః =ఎవడైతే,

కూట-ఆహవ-శాలి-రాక్షస-వర-ఆళీ-కూట-వజ్రాయితాన్= మాయాయుద్ధనిపుణులైన

రాక్షసశ్రేష్ఠుల సమూహం అనే కొండ కొమ్ముపాలిటి వజ్రంలాగా ఐనవి,

ఆ-కూల-అగ్ర-వహత్-సరిత్-సమ-గతాన్, శరాన్ = ఒడ్డు అంచుల దాకా ప్రవహిస్తూ ఉన్న నదితోసమానమైన పోకడగలవి, ఐన బాణాలను,

ఆజౌ, స-ఆకూతమ్, వ్యధాత్ = యుద్ధంలో వేడుకగా కల్పించాడో (వదలాడో)

నాకు-ఉద్భూత-మహర్షి-కోకిల-భవత్-కూకూ-గిరామ్, ఆశ్రయః = పుట్టనుండి పుట్టిన మహర్షి (వాల్మీకి) అనే కోకిలనుండి పుట్టే కూకూ అనే మాటలకు (రామకథకు) ఆధారమో,

భూ-కూర్మాయిత-బాహుః = భూమికి కూర్మంలాగా ఐన బాహువులు గలవాడో (కూర్మం భూభారాన్ని భరించినట్లు, రాజైన రాముడి బాహువులు కూడ భూభారాన్ని భరించాయని భావం).

సః, సదా, మే, కు-ఊహ-హార-ఉద్యతః, అస్తు = అతడు, ఎల్లప్పుడూ నా చెడు ఆలోచనలను పోగొట్టటానికి ఉద్యుక్తుడై ఉండాలి.

ఇది, రాముడు చేసిన రాక్షససంహారాన్ని, వాల్మీకి రామకథను వ్రాయటాన్ని, చెప్పుతుంది.

93. శిక్షాయై ఇవ రక్షసాం నిహననే, రూక్షాం వనే యో ఉ_వధీత్
    ప్రేక్షాభీకరరాక్షసాకృతిగతాం యక్షాత్మజాం తాటకాం
    రక్షాం మే స కరో, త్వగాత్ముకశికజా దక్షామరక్షోగణా
    ధ్యక్షానీకసమూలనాశనకృతే దీక్షా మివాస్త్రాణి యః.

టీక: యక్ష-ఆత్మజామ్ = యక్షుడి కూతురైనది, ప్రేక్షా-భీకర-రాక్షస-ఆకృతి-గతాం = చూడటానికి భీకరమైన రాక్షసరూపాన్ని పొందినది,

రూక్షామ్, తాటకామ్ = కోపంతో ఉన్నది, ఐన తాటకను

రక్షసాం, నిహననే, శిక్షాయై, ఇవ = రాక్షసులను చంపటంలో అభ్యాసంకొరకు అన్నట్లు,

ఎవడైతే, యః, వనే, అవధీత్ = అడవిలో చంపాడో,

యః = ఎవడైతే

అ-క్షామ-రక్షః-గణ-అధ్యక్ష-అనీక-స-మూల-నాశనకృతే, దీక్షామ్, ఇవ = గొప్పవైన

రాక్షసగణనాయకుల సైన్యాల సమూలనాశనంకోసం దీక్షను తీసుకొన్నట్లు,

కుశికజాత్, అస్త్ర-ఆవళిమ్, అగాత్ = విశ్వామిత్రుడినుండి అస్త్రాలను

తీసుకొన్నాడో/పొందాడో,

సః, మే, రక్షామ్, కరోతు = అతడు, నా రక్షణను చేయాలి.

దీనిలో, రాముడు తాటకావధం చేసి విశ్వామిత్రుడినుండి దివ్యాస్త్రాలను పొందిన

సంగతి ప్రసక్తం.

94. భూరీషుక్షతిభి ర్నిపాత్య జలధౌ మారీచ, మాద్యర్పితా
మూరీకృత్య సుబాహు మాహుతి మమర్త్యారీశనాశక్రతౌ,
హారీ వైరిజయేన కౌశికజటాధారీష్టకృ ద్య స్తు తం
నారీలోకమనోహరం శరకళాపారీణ మేవాశ్రయే

టీక: భూరి-ఇషు-క్షతిభిః, మారీచం, జలధౌ, నిపాత్య = గొప్ప బాణాల దెబ్బలతో

మారీచుడిని సముద్రంలోపలకు పడగొట్టి,

సుబాహుమ్ = సుబాహుడిని ,

అమర్త్య-అరి-ఈశ-నాశ-క్రతౌ, ఆది-అర్పితామ్, ఆహుతిమ్, ఊరీకృత్య = రాక్షస

రాజుయొక్క నాశనం అనే యాగంలో తొలి ఆహుతిగా అంగీకరించి (=చేసి),

కౌశిక-జటాధారి-ఇష్ట-కృత్ = విశ్వామిత్రుడి కోరికను నెరవేర్చినవాడు,

వైరి-జయేన, హారీ = శత్రువులమీద గెలుపుతో వెలుగొందుతున్న వాడు,

యః, తు = ఎవడైతే ఉన్నాడో,

శర-కళా-పారీణమ్ = బాణవిద్యనంతా తెలుసుకొన్నవాడు,

నారీ-లోక-మనః-హరమ్, తమ్, ఏవ,ఆశ్రయే = స్త్రీల మనస్సులను హరించే

వాడు,ఐన అతడినే ఆశ్రయిస్తాను.

ఇది, విశ్వామిత్రయాగరక్షణకొరకు రాముడు చేసిన మారీచవిద్రావణాన్ని సుబాహువధను తెలుపుతుంది.

95. త్రాతే రాక్షసతో ఽ ధ్వరే కుశికజే ప్రీతే, ధనుర్యాగసం
జ్ఞాతేష్టేష్టియియక్షమాణజనకాహూతే మునౌ, తేన యః,
యాతే, ష్టానుజయుక్, మునీరితకథావ్రాతేన హృష్టః , పథి
స్వేతే, గౌతమదారకిల్బిషహర స్త్రేతేశ్వరః పాతు సః

టీక: రాక్షసతః, అధ్వరే, త్రాతే, ప్రీతే, కుశికజే, మునౌ = రాక్షసులబారినుండి యాగం కాపాడబడగా సంతోషించిన విశ్వామిత్రముని

ధనుః-యాగ-సంజ్ఞాత-ఇష్ట-ఇష్టి-యియక్షమాణ-జనక-ఆహూతే = ధనుర్యాగం అనే పేరున్న, తాననుకొన్న యాగాన్ని చేయబోయే జనకునిచేత ఆహ్వానించబడగా,

ఇష్ట-అనుజ-యుక్, తేన, యాతా, యః = తనతమ్మునితోపాటు ఆ మునితో పోతూ ఉన్నవాడు ఎవడో,

ముని-ఈరిత-కథా-వ్రాతేన, హృష్టః, యః = ముని చెప్పిన కథలకు సంతోషించినవాడు ఎవడో,

స్వ-ఇతే, పథి, గౌతమ-దార-కిల్బిష-హరః, యః = తన పోయే దారిలో గౌతమమహర్షి భార్య ఐన అహల్యయొక్క పాపాన్ని పోగొట్టినవాడు ఎవడో,

త్రేతా-ఈశ్వరః, యః, సః, పాతు = త్రేతాయుగంలో రక్షకుడైనవాడు ఎవడో, అతడు కాపాడాలి. ('త్రేతాయాం రఘునందనః' అని - త్రేతాయుగంలో రాముడు రక్షకుడు.)

దీనిలో రాముడు తన తమ్మునితోపాటు విశ్వామిత్రునివెంట మిథిలకు పోవటము, దారిలో అహల్యాశాపమోక్షణం చేయటము, ఉన్నవి.

96. పూర్వానేకనృపావలేపహరణం శర్వాయుధం యో ధనుః,
గుర్వాజ్ఞేత్యవతోల్య సంసది దృశాం పర్వావహస్ పశ్యతామ్,

గుర్వాకర్షణవేగభగ్న మకరోత్ సర్వాన్స్చ సంమోహయన్,

చార్వాకారయుతా మగా జ్జనకజాం సర్వావన స్సో ౽వతు.

టీక: గురు-ఆజ్ఞా, ఇతి = 'గురువైన విశ్వామిత్రుని ఆనతి' అని,

సంసది, పశ్యతామ్, దృశామ్, పర్వ, ఆవహన్, యః = సభలో చూస్తూ ఉన్నవాళ్ళకు కన్నుల పండువును కలిగిస్తూ, ఎవడైతే

పూర్వ-అనేక-నృప-అవలేప-హరణమ్ = ఎందరో పూర్వరాజుల గర్వాన్ని హరించినదైన,

శర్వ-ఆయుధం, ధనుః అవతోల్య = శివుని ఆయుధమైన ధనుస్సును పైకెత్తి,

సర్వాన్, చ, సంమోహయన్ = అందరినీ సమ్మోహపరుస్తూ

గురు-ఆకర్షణ-వేగ-భగ్నమ్, అకరోత్ = బలంగా లాగిన ధాటికి విరిగిపోయినదానినిగా చేసాడో,

చారు-ఆకార-యుతాం, జనకజామ్, యః,అగాత్ = అందమైన రూపం గల సీతను ఎవడైతే పొందాడో,

సర్వ-అవనః, సః, అవతు =అందరనూ కాపాడే అతడు, కాపాడాలి.

దీనిలో, రాముడు శివచాపాన్ని విరచటము, సీతను పరిణయం చేసుకోవటము, ఉన్నవి.

97. బాహూత్కృత్తిజితార్జునేన మునినా ప్రాహూయమాణస్య యః

స్యాహూ రాజితవిష్ణుచాపభరణోద్బాహూజ్జ్వల స్యాసమౌ

బాహూ తద్భృగురామకీర్తిశశభృద్గ్రాహూయమాణౌ బుధాః,

హూహూనాయకగాతృగీతవిభవం సాహూతికం తం స్తువే

టీక: బాహు-ఉత్-కృత్తి-జిత-అర్జునేన, మునినా = చేతులను నరకటంద్వారా కార్తవీర్యార్జునుని జయించిన మునిచేత (పరశురామునిచేత)

ప్రాహూయమాణస్య = యుద్ధానికి ఆహ్వానింపబడుతూ ఉన్న,

రాజిత-విష్ణు-చాప-భరణ-ఉద్బాహు-ఉజ్జ్వలస్య = ప్రకాశించే విష్ణుచాపాన్ని ధరించటానికై చేతులు చాచి ఉజ్జ్వలుడై ఉన్న,

యస్య,అ-సమౌ, బాహూ = ఎవనియొక్క సాటిలేని చేతులను,

తత్-భృగురామ-కీర్తి-శశభృత్-రాహూయమాణౌ, బుధాః ఆహుః = ప్రసిద్ధుడైన ఆ పరశురాముని కీర్తి అనే చంద్రునిపాలిటి రాహువులు అని పండితులు చెప్పుతారో,

హూహూ-నాయక-గాతృ-గీత-విభవమ్,తం = హూహూముఖ్యగంధర్వగాయకులు పాడి పొగడిన విభవం గల అతడిని,

స-ఆహూతికం, సంస్తువే = పేరెత్తి పిలచి స్తుతిస్తాను.

ఇది పరశురామనిగ్రహం.

98. 'యాస్యగ్రాత్మజ యౌవరాజ్య' మితివా ౽నస్యం పితు, 'స్త్వం వనం
యాస్యద్యే'తి కనిష్ఠమాతు రపివో-, పాస్యం చ శ్రుత్వా వచః,
ఆస్యం నిర్వికృతం మనో ౽ప్యవికలం యస్య, క్షమాయాం సమ
స్తస్య క్వాపి భవిష్యతీతి వచనం హాస్యస్య పాత్రం పరం.

టీక: అగ్ర-ఆత్మజ, యౌవరాజ్యం, యాసి, ఇతి = పెద్ద కొడుకా! 'యువరాజపదాన్ని పొందుతున్నావు.' అనే

పితుః, అనస్యం,వచః, వా = తండ్రియొక్క త్రోసివేయరాని మాటనుగాని,

త్వం, అద్య, వనం, యాసి, ఇతి = 'నేడు నీవు అడవికి పోతున్నావు.' అనే,

కనిష్ఠ-మాతుః, ఉపాస్యం, వచః, చ, అపి, వా = పినతల్లియొక్క ఆచరింపదగ్గ మాటనైనగాని,

శ్రుత్వా = విని,

యస్య, ఆస్యం, నిర్వికృతం = ఎవని ముఖం నిర్వికారంగా ఉన్నదో,

యస్య మనః, అపి, అవికలమ్ = ఎవని మనస్సు కూడ చెదరకుండ ఉన్నదో,

తస్య,సమః = వానికి సమానుడైనవాడు ,

క్షమాయాం, క్వ, అపి, భవిష్యతి, ఇతి, వచనమ్ = భూమిమీద ఎక్కడో ఒకచోట ఉండబోతాడు అనే మాట,

పరమ్, హాస్యస్య, పాత్రమ్ = కేవలం/మిక్కిలి హాస్యానికి గురి అయ్యేది.

లేదా, 'క్షమాయాం, తస్య, సమః = సహనంలో అతనికి సాటి ఐనవాడు...' అని కాని.

యువరాజును చేస్తానని తండ్రి అన్న మాటను, అడవికి పొమ్మని కైక చెప్పిన మాటను, నిర్వికారంగా సమంగా అనుసరించిన రాముడి నిశ్చలత్వాన్ని ఇది చెపుతున్నది.

99. పిత్రోక్తం శిరసా వహన్, గురురుషా భ్రాత్రోదితం కుత్సయన్,
తత్రోద్విగ్నపురీజనా ననుగతాన్ పాత్రోక్తిభి ర్వారయన్,
సత్రోర్వీసుతయా ఽనుజేన చ వనీయాత్రోద్యతో రాఘవః,
పుత్రోదాహరణీయతా మధిగతో జైత్రో మమాస్తు ప్రభుః.

టీక: పిత్రా, ఉక్తమ్, శిరసా, వహన్ = తండ్రి మాటను తల దాల్చుతూ,

గురు-రుషా, భ్రాత్రా, ఉదితమ్, కుత్సయన్ = ఎంతో కోపంతో తమ్ముడు అన్నదానిని నిరసిస్తూ,

లేదా, 'గురు-రుషా, భ్రాత్రా, ఉదితమ్ = తండ్రిపట్ల కోపంతో తమ్ముడు పలికిన దానిని...' అని గాని.

తత్ర, అనుగతాన్, ఉద్విగ్న-పురీ-జనాన్, పాత్ర-ఉక్తిభిః, వారయన్ = అక్కడ అలజడిపడి వెంట వచ్చిన పౌరులను తగిన మాటలతో వారిస్తూ,

ఉర్వీసుతయా, అనుజేన, చ, సత్రా, వనీ-యాత్రా-ఉద్యతః = సీతతోను, తమ్ముడితోను కలసి అడవికి పోవటానికి సిద్ధమైనవాడు,

పుత్ర-ఉదాహరణీయతామ్, అధిగతః = కొడుకు అంటే ఉదాహరణగా చెప్పదగిన లక్షణాన్ని పొందినవాడు,

జైత్రః, రాఘవః, మమ, ప్రభుః, అస్తు = జయశీలుడైన రాముడు నాకు రక్షకుడు కావాలి.

దీనిలో రాముడు తన తండ్రి మాట మేరకు వనవాసానికి పోవటం ఉన్నది.

100. జ్ఞాత్వా యస్య వనప్రవాస మనుజో హిత్వా పురం, ప్రాపితాం
నత్వాదృత్య మహీశతాం చ, భరతో గత్వా స్వయం కాననం
స్థిత్వా యస్య పురో విలప్య బహుధా, భృత్వాऽऽదరాత్ పాదుకే
దత్వా రాజపదం తయో,ర్మని రభూత్, ధ్యాత్వా త మాప్నోమి శం.

టీక: యస్య, వన-ప్రవాసమ్, జ్ఞాత్వా,అనుజః, భరతః = ఎవని వనవాసాన్ని గురించి తెలుసుకొని, తమ్ముడైన భరతుడు,

ప్రాపితామ్, మహీ-ఈశతామ్, చ, న, తు, ఆదృత్య = తనకు పొందించబడిన రాజత్వాన్ని కూడ ఆదరించనే ఆదరించక,

పురమ్, హిత్వా, స్వయం, కాననం, గత్వా=నగరాన్ని వదలి తానే అడవికి పోయి,

యస్య, పురః, స్థిత్వా, బహుధా, విలప్య= ఎవని ముందు నిలచి ఎంతో దుఃఖించి,

ఆదరాత్, యస్య,పాదుకే, భృత్వా, తయోః, రాజ-పదం, దత్వా = గౌరవంతో ఎవని పాదుకలను మోసుకొని, వాటికి రాజపదాన్ని ఇచ్చి

మునిః, అభూత్ = తాను మునిగా ఐనాడో,

తమ్, ధ్యాత్వా, శమ్, ఆప్నోమి = అతనిని ధ్యానించి మేలును పొందుతాను.

అడవిలో ఉన్న రాముడిని ప్రార్థించి భరతుడు అతడి పాదుకలను తెచ్చి వాటికి రాజ్యాధికారాన్ని ఈయటం దీనిలో ఉన్నది.

101. రూక్షోక్తం నిగృహీతభూమితనయం రక్షో విరాధాభిధం,
దక్షో దండకకాననే ऽనుజయుతో యోऽక్షోభచిత్తో ऽవధీత్,

ప్రక్షోద్వేగకరం నిఖాతవివరే సక్షోదకే ప్రాక్షిపత్,

స క్షోణీతనయావనో మదవనాపేక్షో వసే న్మే హృది.

టీక: దండక-కాననే = దండకారణ్యంలో,

రూక్ష-ఉక్తం, నిగృహీత-భూమితనయమ్, విరాధ-అభిధం, రక్షః = పరుషమైన మాటలుగలవానిని, సీతను పట్టుకొన్నవానిని, విరాధుడు అనే పేరున్న రాక్షసుడిని,

దక్షః, యః, అ-క్షోభ-చిత్తః, అనుజ-యుతః, అవధీత్ = సమర్థుడైన ఎవడు, కలతపడని మనసుతో తమ్మునితో కలసి చంపాడో,

స-క్షోదకే, నిఖాత-వివరే, యః, ప్రాక్షిపత్ = మట్టితోకూడిన, త్రవ్వబడిన, గుంటలో ఎవడు విసరివేసాడో,

క్షోణీ-తనయా-అవనః, సః = సీతను కాపాడినవాడైన అతడు,

మత్-అవన-అపేక్షః,మే, హృది, వసేత్ = నన్ను కాపాడే కోరికతో నా మనసులో ఉండాలి.

ఇది విరాధవధను చెపుతున్నది.

102. సద్భావం శరభంగ ముత్తమపదం సద్భావ్య మారోప్య, వి-
ద్ధృద్భా, క్తద్వనవాసిమున్యసురభీహృద్భాషణం , రక్షకః,
ఉద్భావ్యాశరసర్వనాశపిశునప్రోద్భాసితం యో ఽభణత్,
మద్భావస్థిరవర్తిపాతకతమోభిద్భానువ ద్భాతు సః.

టీక: సత్-భావం, శరభంగం, సత్-భావ్యం, ఉత్తమపదమ్, ఆరోప్య = మంచిమనసుగల శరభంగమునిని సజ్జనులు కోరుకోదగ్గ ఉత్తమగతిని పొందించి,

విత్-హృత్-భాక్, రక్షకః, యః = పేత్తలైనవాళ్ళ మనసులను చేరేవాడు, రక్షకుడు ఐన ఎవడైతే,

తత్-వన-వాసి-ముని-అసుర-భీ-హృత్-భాషణం = ఆ అడవిలో నివసించే మునులకు రాక్షసభయాన్ని పోగొట్టే మాటను,

ఉద్భావ్య-ఆశర-సర్వ-నాశ-పిశున-ప్రోద్భాసితం, అభణత్ = కాబోయే రాక్షససర్వ నాశనాన్ని సూచించే శకునంవలె  ప్రకాశించే దానిని, పలికాడో,

సః = అతడు,

మత్-భావ-స్థిర-వర్తి-పాతక-తమః-భిత్-భానువత్-భాతు = నా మనసులో కదలకుండ ఉండే పాపాలు అనే చీకట్లను తొలగించే సూర్యుడిలాగున వెలగాలి.

శరీరత్యాగం చేస్తున్న శరభంగుడిని చూచిన తరువాత, తనను దర్శించుకొన్న అక్కడి మునులకు రాక్షసభయం తొలగిస్తానని రాముడు అభయం ఇచ్చిన విషయం ఇది.

103. ఆర్యాచార్యపరాన్ మునీన్ దృఢతపోధుర్యాన్  సురారాతిదు-
శ్చర్యాజాతభియ స్త్రయోదశసమాః  శౌర్యాధికో యః పపౌ
పర్యాయేణ తదాశ్రమేషు నివసన్ భార్యాయుతః సానుజః,
సూర్యారాధనరాజితో ఽవతు స మాం, సూర్యాన్వవాయోద్భవః .

టీక:    ఆర్య-ఆచార్య-పరాన్= సదాచారపరాయణులు,

దృఢ-తపః-ధుర్యాన్ =తీవ్రమైన తపస్సుచేసుకొనేవాళ్ళు,

సుర-అరాతి-దుః-చర్యా-జాత-భియః= రాక్షసుల పాడు పనులవలన భయం కలిగిన వాళ్ళు, ఐన

మునీన్ = మునులను,

భార్యా-యుతః, స-అనుజః, తత్-ఆశ్రమేషు, పర్యాయేణ, నివసన్ = భార్యతోను తమ్ముడితోను కలసిఉండి, వారి ఆశ్రమాలలో వంతుల చొప్పున ( ఒక్కొక్క చోట కొంత కొంత కాలం) నివసిస్తూ,

శౌర్య-అధికః, యః, త్రయోదశ-సమాః, పపౌ = శౌర్యాధికుడైన ఎవడు, పదమూడేళ్ళపాటు కాపాడాడో,

సూరి-ఆరాధన-రాజితః, సూర్య-అన్వవాయ-ఉద్భవః,సః =పండితుల పూజలతో వెలుగొందినవాడు, సూర్యవంశీయుడు, అందమైన రూపం గలవాడు ఐన, అతడు,

మాం, అవతు = నన్ను కాపాడాలి.

రాముడు పెక్కు మున్యాశ్రమాలలో కొంత కొంత కాలం ఉంటూ, వాళ్ళను కాపాడుతూ, వనవాసం దాదాపు పూర్తి చేసిన విషయం ఇది.

104. ఆప్యాగస్త్యమునిం ద్విజాశ్యసురతో జప్యాపదో వారకం,
‘ ప్రాప్యా పంచవటీ త్వయే’ తి మునినా గోప్యాశయేనోదితే
చాప్యాఢ్యః సహ భార్యయా చ సహజే నాప్యావసత్ తత్ర యో ,
రౌప్యాగాలయపూజితో ౨వతు స మాం కో ౨ప్యాగమాంతస్తుతః

టీక: ద్విజ-ఆశి-అసురతః, జపీ-ఆపదః, వారకమ్ = బ్రాహ్మణులను తినే (వాతాపి, ఇల్వలుడు అనే) రాక్షసులవలన మునులయొక్క ఆపదను వారించిన అగస్త్య-మునిమ్,ఆప్య = అగస్త్యమునిని చేరి,

పంచవటీ త్వయా, ప్రాప్యా, ఇతి గోప్య-ఆశయేన, మునినా, ఉదితే = ‘పంచవటి నీచేత చేరదగ్గది.’ అని గూఢాలోచనగల ఆ మునిచేత చెప్పబడగా,

చాపీ-ఆఢ్యః, యః = చాపధారులలో గొప్పవాడైన ఎవడు,

భార్యయా, సహ, చ, సహజేన, అపి, సహ, సః, తత్ర, ఆవసత్ = భార్యతోను తమ్ముడితోను కలసి అక్కడ నివసించాడో,

రౌప్య-అగ-ఆలయ-పూజితః, ఆగమ-అంత-స్తు = శివుడిచేత పూజింపబడ్డవాడు, ఉపనిషత్తులలో స్తుతింపబడినవాడు ఐన,

సః,కః, అపి, సః, మామ్, అవతు = ఆ ఒకానొక అనిర్వాచ్యుడు, నన్ను కాపాడాలి.

ఇది, అగస్త్యుడి సూచన మేరకు రాముడు పంచవటిలో నివసించటం.

105. ప్రారంభే వనవర్తనాంత్యశరదః, స్వైరం చరంతీ వనే
వీరం శూర్పణఖా విలోక్య రుచిరాకారం స్మరార్త్యా ౨౨గతా,

వారం వార ముపేత్య యం, తదనుజేనారం వినాసాకృతా,

ఘోరం రూపమవాప్య విద్రుతవతీ, శ్రీరంజితం తం భజే.

టీక: వన-వర్తన-అంత్య-శరదః, ప్రారంభే = వనవాసపు చివరి (పదునాలుగవ ) యేటి మొదట,

వనే, స్వైరం, చరంతీ, శూర్పణఖా =అడవిలో స్వేచ్ఛగా తిరుగుతూ ఉన్న శూర్పణఖ,

వీరం, రుచిర-ఆకారం, యం,విలోక్య, స్మర-ఆర్తా, ఆగతా = వీరుడు, అందగాడు ఐన ఎవడిని చూచి ఐతే కామవికారంతో వచ్చిందో,

వారం, వారం, యం, ఉపేత్య = మరల మరల ఎవడి చెంతకు చేరి,

తత్-అనుజేన, అరమ్, వినాసా, కృతా = అతడి తమ్ముడిచేత వెంటనే ముక్కు పోయేటట్లు చేయబడ్డదై ( = ముక్కు కోయబడినదై),

ఘోరం, రూపం, అవాప్య, విద్రుతవతీ =వికారమైన రూపాన్ని పొంది పారిపోయిందో,

శ్రీ-రంజితం,తం, భజే =లక్ష్మిచేత ఆనందింప జేయబడ్డ అతడిని సేవిస్తాను.

ఇది శూర్పణఖాదండనం.

106. గర్వాంధాన్ భగినీపరాభవరుషా గుర్వాగ్రహేణాగతాన్

దుర్వారాన్ ఖరదూషణత్రిశిరసో దుర్వాదినః సానుగాన్,

కుర్వాణో నిహతాన్ నిరంతరధనుర్నిర్వాంతబాణైః క్షణాత్,

చార్వాలోకసతీక్షితో హరతు మే సర్వాపదో రాఘవః .

టీక: భగినీ-పరాభవ-రుషా, గురు-ఆగ్రహేణ-ఆగతాన్ = చెల్లెలి(శూర్పణఖ) పరాభవంవలన రోషంతో, ఎంతో పట్టుదలతో వచ్చినవాళ్ళను,

దుర్వారాన్, గర్వ-అంధాన్, దుర్వాదినః, స-అనుగాన్ = అడ్డగించరాని వాళ్ళను, గర్వంతో కన్నుగాననివాళ్ళను, పలుగు మాటలు పలికే వాళ్ళను,

స-అనుగాన్ = అనుచరులతో కలసి ఉన్న వాళ్ళను,

ఖర-దూషణ-త్రిశరసః = ఖరదూషణత్రిశిరులను,

నిరంతర-ధనుః-నిర్వాంత-బాణైః = తెంపు లేకుండ తన ధనుస్సు వదలిన బాణాలతో,
క్షణాత్, హతాన్, కుర్వాణః = క్షణంలో హతం(=హతులనుగా) చేస్తూ ఉన్నవాడు,
చారు-ఆలోక-సతీ-ఈక్షితః, రాఘవః = అందమైన చూపులుగల భార్యచేత
చూడబడ్డవాడు ఐన రాముడు,
మే, సర్వ-ఆపదః, హరతు = నా అన్ని ఆపదలను పోగొట్టాలి.
ఇది ఖరదూషణత్రిశిరుల వధ.

107. హారీ స్వర్ణమృగః స మే, తదనుసంచారీ గృహాణే తి యో
నారీనైజధియా ఽ ర్థితో దయితయా, వారిణ్యపి భ్రాతరి,
వారీప్సు ర్మృగతృష్ణికామివ గతో మారీచమాయావశః
వైరీ త్యభ్యుపగమ్య య స్తమవధీత్, సో ఽరీభసింహో ఽవతు .

టీక: సః, స్వర్ణ-మృగః, మే, హారీ = ఆ బంగరు జింక నాకు మనోహరంగా ఉన్నది.
తత్-అనుసంచారీ, గృహాణ, ఇతి = దాని వెనుక వెళ్ళి పట్టుకో. అని,
నారీ-నైజ-ధియా, దయితయా, అర్థితః, యః = స్త్రీసహజమైన బుద్ధికొలది భార్యచేత
అడుగబడినవాడు ఎవడు,
భ్రాతరి, వారిణి,అపి = తమ్ముడు వారిస్తున్నప్పటికి,
వారి-ఈప్సుః, మృగతృష్ణికామ్, ఇవ, మారీచ-మాయా-వశః, గతః = నీటిని కోరేవాడు
ఎండమావులనుగురించి పోయినట్లు, మారీచుడి మాయకు లోబడి వెళ్ళాడో,
వైరీ, ఇతి, అభ్యుపగమ్య, తమ్, యః, అవధీత్ = శత్రువు అని తెలుసుకొని
దానిని(జింకను) ఎవడు చంపాడో,
అరి-ఇభ-సింహః, సః, అవతు = శత్రువులు అనే ఏనుగులపాలిటి సింగమైన అతడు,
కాపాడాలి.
ఇది మారీచవధ.

108. స్వాపాకర్షదలభ్యదంభహరిణాంతాపాదకత్వన్మహా-
రోపాఘాతపతన్మృగాంగనరభుగ్వ్యాపారితార్తారవాత్ ,
కో౽ పాయః సమభూ న్ను పత్యు రితి సంతాపాకులా దేవరం
పాపాలాపపరా ప్రయాప్య విగతిః ప్రాపాపదం త్వత్సతీ.

టీక: స్వ-అపాకర్షత్-అలభ్య-దంభ-హరిణ-అంత-ఆపాదక-త్వత్-మహత్-రోప-ఆఘాత-పతత్-మృగ-అంగ-నరభుక్-వ్యాపారిత-ఆర్త-ఆరవాత్ = నిన్ను దూరంగా తొలగదీసుకొనిపోతూ అందరాకుండ ఉన్న మాయ జింకయొక్క చావును కలిగించే నీ గొప్ప బాణపుదెబ్బకు పడిపోతూ ఉన్న మృగరూపరాక్షసుడిచేత (మారీచునిచేత) చేయబడిన ఆర్తనాదంవలన,

'పత్యుః, కః, అపాయః, సమభూత్, ను', ఇతి, సంతాప-ఆకులా, త్వత్, సతీ= భర్తకు ఏ ఆపద వచ్చిందో అని బాధతో అల్లాడినదై, నీ భార్య,

పాప-ఆలాప-పరా, దేవరం, ప్రయాప్య = పాపపు మాటలు పలుకుతున్నదై, మరదిని (లక్ష్మణుడిని) పంపి,

విగతిః-ఆపదమ్, ప్రాప = దిక్కులేనిదై, ఆపదపాలైంది.

( ఇక్కడ, విగతిః అంటే, 'విగతా గతిః యస్యాః సా= గతి/కాపాడేవారు లేకపోయినది ఎవరికో ఆమె' అనే కాక, 'విః, గతిః, యస్యాః, సా= పక్షి ఎవరికి గతియో ఆమె = జటాయువు దిక్కుగా ఉన్నది' అని కూడ చెప్పి చమత్కరించ వచ్చు. )

మారీచుడి మాయార్తనాదాలను విన్న సీత,రామునికి అపాయం కలిగిందని శంకించి, బలవంతంగా లక్ష్మణుడిని పంపి ఒంటరిగా మిగిలి,ఆపదపాలైన విషయం ఇది.

109. సారంగాయ గతే త్వయి, త్వదనుజే దూరం త్వదర్థం గతే,
తం రంధ్రం కపటీ సమీక్ష్య, హృదయే వైరం వహన్ రావణః,

స్వైరం భిక్షు రివాగత స్తదను రౌద్రారంభవాన్, త్వత్సతీం
ఘోరం వింశతిబాహుకం దశముఖాకారం దధానో ఽ హరత్.

టీక: త్వయి, సారంగాయ, గతే =నీవు జింకకొరకు పోగా,
త్వత్-అనుజే, త్వత్-అర్థం, దూరం, గతే =నీ తమ్ముడు నీకొరకని ఎడంగా రాగా,
హృదయే, వైరం, వహన్, కపటీ, సః,రావణః తం, రంధ్రం, సమీక్ష్య = మనసులో పగ పెట్టుకొని ఉన్న కపటి ఐన ఆ రావణుడు,
భిక్షుః, ఇవ, స్వైరం, ఆగత్య= భిక్షువులాగ స్వేచ్ఛగా/అడ్డులేక వచ్చి,
తదను, రౌద్ర-ఆరంభవాన్ = ఆ పిమ్మట రౌద్రమైన ప్రయత్నం గలవాడై,
వింశతి-బాహుకం, ఘోరమ్ దశ-ముఖ-ఆకారం, దధానః = ఇరవై చేతులుగల భయంకరమైన పది మొగాల రూపాన్ని ధరించినవాడై,
త్వత్-సతీం, అహరత్ = నీ భార్యను అపహరించాడు.
ఇది, రామలక్ష్మణుల పరోక్షాన రావణుడు భిక్షువేషంలో వచ్చి సీతాహరణం చేయటం.

110. సాక్షీ రావణదుష్కృతస్య జరఠః పక్షీ జటాయు ర్జవే-
నాక్షీణేన సముద్గతః క్షితిసుతారక్షీ దశాస్యే ఽ పతత్,
ప్రేక్షీష్టో నఖరైః స రాక్షసతనుస్తక్షీ చిరాయాసతః
ప్రక్షీణో ఽ సురఖణ్డిత స్తవశుభాపేక్షీ పపాత క్షితౌ.

టీక: రావణ-దుష్కృతస్య, సాక్షీ, జరఠః, పక్షీ, జటాయుః = రావణుడి పాడు పనిని చూచిన ముదుసలి పక్షి ఐన జటాయువు
క్షితిసుతా-రక్షీ, అక్షీణేన, జవేన, సముద్గతః, దశాస్యే, అపతత్ = సీతను కాపాడేవాడై, గొప్ప వేగంతో(బలంతో) పైకి ఎగిరి, రావణుడిమీద పడ్డాడు.
తవ, శుభ-అపేక్షీ, ప్రేక్షీ-ఇష్టః, సః = నీ మేలు కోరేవాడు, చూస్తూ ఉన్న వాళ్ళకు నచ్చినవాడు, ఐన ఆ జటాయువు,

నఖరైః, రాక్షస-తనుః-తక్షీ = గోళ్ళతో రాక్షసుడి శరీరాన్ని చీల్చుతూ ఉన్నవాడై,
చిర-ఆయాసతః, ప్రక్షీణః = చాల సేపు శ్రమపడటంవలన, సత్తువ తగ్గినవాడై,
అసుర-కృత్త-పక్ష-యుగళః, క్షితౌ, పపాత = రాక్షసుడిచేత నరకబడిన రెక్కలు
గలవాడై, నేల మీద పడి పోయాడు.

ఇది, సీతను కాపాడబోయిన జటాయువు రావణుడి చేతిలో పడిపోవటం.

111. త్వాం ప్రాప్తం సహజం విలోక్య, విజనే సా ప్రాంచితా భూమిజా
కాం ప్రాప్తా ఽఽపదమి త్యహృష్టమనసా త్వం ప్రాప్య శీఘ్రం కుటీం
తాం ప్రాంతే న గృహే చ వీక్ష్య వివశః కంప్రాంగకైః ప్రారుదః,
త్వాం ప్రాజ్ఞః సమసాంత్వయ త్సముచితైః సంప్రార్థనై ర్లక్ష్మణః.

టీక: త్వాం, ప్రాప్తం, సహజం, విలోక్య = నీ దగ్గరకు వచ్చిన తమ్ముడిని చూచి,
ప్రాంచితా, సా, భూమిజా, విజనే, కాం, ఆపదమ్, ప్రాప్తా, ఇతి, త్వం = పూజ్యురాలైన
ఆ సీత, ఒంటరిగా ఏ గతి పొందిందో! అని, నీవు
అహృష్ట-మనసా, శీఘ్రం, కుటీం, ప్రాప్య = సంతసించని మనసుతో త్వరగా కుటీరాన్ని
చేరుకొని,
ప్రాంతే, గృహే, చ, తాం, న, వీక్ష్య = చుట్టుపక్కలగాని ఇంటిలోగాని, ఆమెను చూడక,
వివశః, కంప్ర-అంగకైః, ప్రారుదః = వశం తప్పి, వణకుతున్న అవయవాలతో, బాగా
దుఃఖించావు.
ప్రాజ్ఞః, లక్ష్మణః, సముచితైః, సంప్రార్థనైః, త్వామ్, అసాంత్వయత్ = వివేకి ఐన
లక్ష్మణుడు, తగిన అనునయింపులతో నిన్ను ఊరడించాడు.

సీతాపహరణాన్ని గుర్తించి దుఃఖిస్తున్న రాముడిని లక్ష్మణుడు ఊరడించటం ఇది.

112. అజ్ఞాతారిహృతాత్మదారపదవీజిజ్ఞాసయా ఽఽర్త శ్చరన్
విజ్ఞాయాపహృతాం జటాయుముఖతో ఽ వజ్ఞాకృతా రక్షసా

యజ్ఞాలభ్యపదం ప్రయాప్య తమథ ప్రాజ్ఞార్చిత త్వం గతః
కో జ్ఞాతా ను దశాననస్య జన ఇ త్యజ్ఞానతో దుఃఖితః.

టీక: అజ్ఞాత-అరి-హృత-ఆత్మ-దార-పద-జిజ్ఞాసయా, ఆర్తః, చరన్, త్వం = (నీకు) తెలియని శత్రువులు అపహరించిన నీ భార్య జాడ తెలుసుకోవాలని బాధతో తిరుగుతూ ఉన్న నీవు,

అవజ్ఞా-కృతా, రక్షసా, అపహృతామ్, జటాయు-ముఖతః, విజ్ఞాయ = అవమానం చేసే రాక్షసుడిచేత (రావణుడిచేత) అపహరించబడినదని జటాయువు నోటివెంట చెప్పటం ద్వారా తెలుసుకొని,

ప్రాజ్ఞ-అర్చిత = ఎరుకగలవాళ్ళచేత పూజింపబడ్డవాడా!

తమ్, యజ్ఞ-అలభ్య-పదమ్, ప్రయాప్య, అథ = ఆ జటాయువును యజ్ఞాల ద్వారా అందరాని స్థానానికి పంపి, ఆ తరువాత,

దశాననస్య, జ్ఞాతా, జనః, కః, ను, ఇతి, అజ్ఞానతః, దుఃఖితః, గతః = రావణుడిని ఎరిగినవాడు ఎవడా అని తెలియకపోవటంతో దుఃఖపడుతూ వెళ్ళావు.

రావణుడు చేసిన సీతాహరణాన్ని జటాయువుద్వారా విన్న రాముడు, జటాయువుకు అగ్నిసంస్కారం చేసి రావణుడి జాడ తెలియక వ్యథ పడుతూ వెళ్ళటం ఇది.

113. వీతప్రీతి రథానుజేన సహితో యాత స్త్వ, మారాచ్చరత్-
భూతగ్రాహికబంధదీర్ఘకరభి జ్జాత శ్చ, తచ్ఛాపహృత్.
భాత స్స్వ్యయపదం వ్రజన్ సమవదత్ ప్రీతః స, 'సుగ్రీవ ఇ-
త్యేతం వానర మేహి పూర్వజకృతాత్ భీతం, శుభం స్యా' దితి.

టీక: అథ, వీతప్రీతిః,అనుజేన, సహితః, యాతః, త్వమ్ = ఆ తరువాత, సంతోషం తొలగిపోయి, తమ్ముడితోపాటు వెళ్ళిన నీవు,

ఆరాత్, చరత్- భూత-గ్రాహి-కబంధ-దీర్ఘ-కరభిత్,జాతః = చుట్టుప్రక్కల తిరిగే

జీవులను పట్టుకొనే కబంధుడి పొడవైన చేతులని నరకినవాడవైనావు,

తత్-శాపహృత్,చ,జాతః = అతడియొక్క శాపాన్ని పోగొట్టినవాడవు కూడ ఐనావు.

భాతః,స్వీయ-పదం,వ్రజన్,ప్రీతః,సః = వెలిగిపోతూ, తన స్వస్థానికి చేరుకొంటూ, సంతసించిన ఆ కబంధుడు,

పూర్వజ-కృతాత్,భీతం = ' అన్న చేసినపనికి భయపడి ఉన్న...'

సుగ్రీవః,ఇతి, ఏతం,వానరం,ఏహి,శుభం,స్యాత్ = ' సుగ్రీవుడు అనే ఈ వానరుడిని చేరు. మేలు కలుగుతుంది.'

ఇతి,సమవదత్= అని చెప్పాడు.

ఇది, కబంధశాపమోక్షము, కబంధోపదేశము.

114. దూరే ఽజ్ఞాతపదస్థితేషు నితరాం దారేషు, ఖిన్నస్య తే,
నీరే నౌ రివ తత్కబంధవచనం ఘోరే ఽభవత్ సంకటే,
ధీరేణ వ్రజతా త్వయా గిరినదీవారే ఽథ, పంపాసర-
స్తీరే సా శబరీ సమేత్య సుగతిం పారేభవం ప్రాపితా

టీక: దారేషు ,నితరాం,దూరే,అజ్ఞాత-పద-స్థితేషు = భార్య ఎంతో దూరంలో తెలియని చోట్ల ఉండగా (సతి సప్తమి),

ఘోరే,సంకటే, ఖిన్నస్య,తే = ఆ దారుణమైన కష్టంలో, బాధపడిఉన్న నీకు,

కబంధ-వచనం,తత్, నీరే,నౌః,ఇవ,అభవత్ = ఆ కబంధుడి మాట, నీటిలో పడవలాగ ఐంది.

అథ, గిరినదీవారే,వ్రజతా,ధీరేణ, త్వయా = ఆ తరువాత, కొండలు నదుల సమూహంలో నిబ్బరంగా తిరుగుతున్న నీచేత,

పంపా-సర-స్తీరే, సా, శబరీ, సమేత్య, పారేభవం,సుగతిం, ప్రాపితా = పంపాసరస్సు ఒడ్డున శబరి చేరుకొని (=చేరిన శబరి ) జన్మలకు అందకుండ, సద్గతిని పొందించబడ్డది. ఇది, శబరీదర్శనం.

115. సుగ్రీవానుమతోపయాతహనుమద్వాగ్రీతితుష్టో, 'మనో
రుగ్రీణాస్తు తవే' తి మంత్రిసహితం సుగ్రీవ ముక్త్వా ఽకరోః,
అగ్రీభూతశుచౌ సఖాయ మథ తం దృగ్రీతిభి స్తోషయన్,
వాగ్రీఢాజ్యజయాపహాగ్రజభయవ్యగ్రీభవచ్చేతసమ్.

టీక: సుగ్రీవ-అనుమత-ఉపయాత-హనుమత్-వాక్-రీతి-తుష్టః (త్వం)= సుగ్రీవుడి చేత అనుమతుడై వచ్చిన హనుమంతుడి మాటతీరుకు సంతసించిన నీవు,
మంత్రి-సహితం,సుగ్రీవం = మంత్రులతోపాటు ఉన్న సుగ్రీవుడిని ఉద్దేశించి,
తవ,మనః-రుక్,రీణా,అస్తు,ఇతి,ఉక్త్వా = 'నీ మనోవ్యథ జారిపోనీ.' అని పలికి,
అథ= పిమ్మట,
వాక్-రీఢా-ఆజి-అజయ-ఆహవ-అగ్రజ-భయ-వ్యగ్రీభవచ్చేతసమ్= మాటలతో తిరస్కారాన్ని, యుద్ధంలో ఓటమిని, కలిగించే తన అన్నకు భయపడ్డ అతడిని,
దృక్-రీతిభిః,తోషయన్ = నీ చూపులతీరులతో సంతసపరుస్తూ,
అగ్రీభూత-శుచౌ = అగ్ని ఎదురుగా/ప్రధానంగా ఉండగా (= అగ్నిసాక్షికంగా)
సఖాయమ్, అకరోః = మిత్రుడిగా చేసుకొన్నావు.
ఇదం రాముడు సుగ్రీవునితో చెలిమి చేసుకోవటం.

116. తూలప్రాయనిరస్తదుందుభితనుః సాలద్రుమచ్ఛేదనో
మూలప్రత్యయ మేవ వాలిదమనాయాలం సుఖం దర్శయన్
ఫాలస్పృష్టభువా స్తుతో రవిభువా ప్రాలంబిహారేణ యో
వ్యాలధ్వంసిరథో ఽస్తు ధన్వినివహైకాలంకృతిః స శ్రియే.

టీక: తూల-ప్రాయ-నిరస్త-దుందుభి-తనుః = దూది పింజలాగ దుందుభి కళేబరాన్ని ఎగురగొట్టినవాడు,
సాల-ద్రుమ-ఛేదనః = మది చెట్లను నరకినవాడు,

వాలి-దమనాయ, మూల-ప్రత్యయం,ఏవ, అలం, దర్శయన్,యః = వాలిని అణచటానికి నిక్కమైన నమ్మికను చూపుతున్న వాడు ఐన, ఎవడైతే, ఫాలస్పృష్ట-భువా,ప్రాలంబి-హారేణ,రవిభువా,స్తుతః = నుదురు నేలకు సోకిన, ప్రేలాడుతున్న హారములుగల, సుగ్రీవునిచేత పొగడబడ్డాడో , వ్యాల-ధ్వంసి-రథః,ధన్వి-నివహ-ఏక-అలంకృతిః,సః = గరుత్మంతుడు రథంగా ఉన్నవాడు, విలుకాండ్ర సమూహానికే ప్రధానమైన అలంకారము, ఐన అతడు, శ్రియే,అస్తు = శుభంకొరకు అగుగాక! (= శుభాన్ని కలిగించుగాక!) ఇది, వాలివధవిషయమై నమ్మిక కలిగించటానికి నిదర్శనం చూపిన రాముడిని సుగ్రీవుడు స్తుతించటం.

117. యుద్ధాహ్వానవశాగతేన విజితం క్రుద్ధాత్మనా వాలినా
విద్ధాంగం దృఢమర్దితం మిహిరజం యుద్ధాపయాతం చ యః,
యోద్ధా స్యా ఇతి భేదచిహ్నసుమనోనద్ధాత్మమూర్తిం పునః
శ్రద్ధాయుక్త మధాత్ యుధే, మమ మతిం శుద్ధాం స కుర్యా ద్విభుః

టీక: యుద్ధ-ఆహ్వాన-వశ-ఆగతేన, క్రుద్ధ-ఆత్మనా, వాలినా = పోరిపిలుపునకు లోబడి కోపంతో వచ్చిన వాలిచేత

విజితం, దృఢ-మర్దితం, విద్ధ-అంగం = ఓడింపబడ్డ వానిని, బాగా చిదుకగొట్టబడ్డ వానిని, దెబ్బతిన్న అవయవాలు గలవానిని,

యుద్ధ-అపయాతం, చ, మిహిరజం = యుద్ధంనుండికూడ పారిపోయిన వానిని , సుగ్రీవుడిని,ి

భేద-చిహ్న-సుమనః-నద్ధ-ఆత్మ-మూర్తిం = వేరుపరచే గుర్తుగా పూలతో చుట్టిన తన శరీరం గలవానిని,

యోద్ధా,స్యాః,ఇతి = ' పోరేవాడవు కా (=యుద్ధం చేయి.).' అని

యః, పునః, యుధే, శ్రద్ధా-యుక్తం, అధాత్, సః, విభుః= ఎవడైతే, మరల యుద్ధంమీద ఆసక్తి కలవానినిగా చేసాడో, ఆ స్వామి,

మమ,మతిం, శుద్ధాం,కుర్యాత్ = నా మనస్సును స్వచ్ఛమైనదానినిగా చేయాలి.

ఇది, వాలిచేతిలో ఓడి పారిపోయిన సుగ్రీవుడికి పూలతీగ గుర్తుగా చుట్టి , రాముడు మరల యుద్ధానికి పంపటం.

118. బాఢం యుద్ధనిమగ్న మర్యమసుతానోఢం శరేణేంద్రజం
గాఢం ప్రాణహృతా ఽవధీ స్తరుతతౌ గూఢ స్త్వమన్యైః సహ,
ప్రౌఢం భావ మపాస్య తీవ్రకరుణాలీఢం తతో భానుజం
మూఢం భ్రాతృవధాత్, కపీశ్వరపదారూఢం వ్యధాః సాంత్వితం,

టీక: బాఢం,యుద్ధ-నిమగ్నమ్ = బాగుగా పోరిలో మునిగి ఉన్నవానిని,

అర్యమ-సుత-అ-సోఢం,ఇంద్రజం = సుగ్రీవుడిచేత తట్టుకోబడనివాడైన వాలిని,

అన్యైః,సహ,తరు-సంతతౌ,గూఢ,త్వం = ఇతరులతోపాటు చెట్లగుంపు మాటున డాగి ఉన్న నీవు,

ప్రాణ-హృతా,శరేణ,అవధీః = అసువులను బాపే బాణంతో చంపావు.

తతః, భ్రాతృ-వధాత్, మూఢం = పిమ్మట, సోదరుడిని చంపినందుకు మతి వశం తప్పి ఉన్నవాడిని,

ప్రౌఢం, భావ్యం, అపాస్య, తీవ్ర-కరుణ-ఆలీఢం, సాంత్వితం, = ఎరుకగల బుద్ధిని వదలి, మిక్కిలి కరుణచేత ఆక్రమించబడ్డవానిని, ఓదార్చబడ్డవాడిని,

సుగ్రీవం = ( అలాంటి వాడైన) సుగ్రీవుడిని ,

కపి-ఈశ్వర-పద-ఆరూఢం, వ్యధాః = వానరరాజపదవిని పొందినవానినిగా చేసావు.

ఇది, వాలివధానంతరం బాధపడుతున్న సుగ్రీవుడిని రాముడు ఓదార్చి వానరరాజును చేయటం.

119. శస్తానేకసుఖోపభోగరససంగ్రస్తాత్మకీశప్రభోః ,
ప్రస్తావోచితవాక్యవాద్యనుజవాక్త్రస్తాత్మన శ్చోదకః,
యస్తావ న్మహిజాగవేషణవచో నిస్తారణాయాభవత్
సస్తాన్మే శుభదో మరుత్సుతకరన్యస్తాంగులీభూషణః.

టీక: యః = ఎవడైతే,

శస్త-అనేక-సుఖ-ఉపభోగ-రస-సంగ్రస్త-ఆత్మ-కీశప్రభోః = ప్రశస్తమైన పెక్కు సుఖాలను అనుభవించే ఆసక్తికి చిక్కిన మనసు గల సుగ్రీవుడికి,

ప్రస్తావ-ఉచిత-వాక్య-వాది-అనుజ-వాక్-త్రస్త-ఆత్మనః = సందర్భానికి తగ్గ మాటలు పలికే తన తమ్ముడి మాటలకు భయపడ్డవాడికి,

మహిజా-గవేషణ-వచః-నిస్తారణాయ, చోదకః, తావత్,అభవత్= సీతాన్వేషణవిషయపు మాటను నిలబెట్టుకొనటానికి చోదకుడు ఐనాడో,

యః, మరుత్-సుత-కర-న్యస్త-అంగులీ-భూషణః,సః = ఎవడైతే, హనుమంతుడి చేతిలో ఉంగరాన్ని ఉంచాడో, అతడు,

మే, శుభదః, భవతు = నాకు మేలుకలిగించేవాడు కావాలి..

ఇది, సుఖాలలో మునిగిపోయిన సుగ్రీవుడిని రాముడు లక్ష్మణుడి ద్వారా ఎచ్చరించి సీతాన్వేషణ చేయించటాన్ని, హనుమంతుడికి తన ఉంగరాన్ని ఆనవాలుగా ఇవ్వటాన్ని, చెప్పుతున్నది.

120. ఇష్టామేవ హృది స్మరన్ విరహసంక్లిష్టాత్మనా ఽఽధ్రౌ వసన్,
దృష్టాసేతి వదత్యుపేయుషి భృశం హృష్టాత్మకే మారుతౌ
దుష్టారే ర్దహనం నిశమ్య చ పురః , పుష్టాశయో రాఘవో,
నష్టా మే ఽద్య సఖే శుగిత్యపి వదన్ స్పష్టాం ప్రశంసా, మవేత్.

టీక: ఇష్టాం , ఏవ, హృది, స్మరన్ = భార్యనే మనసులో తలచుకొంటూ, విరహ-

సంకిష్ట-ఆత్మనా = విరహంతో బెంగటిల్లిన మనసుతో ,

అద్రౌ, వసన్ = కొండమీద ( ప్రస్రవణగిరిమీద) ఉంటున్నవాడు,

సా,దృష్టా,ఇతి, వదతి,భృశం, హృష్ట-ఆత్మకే,మారుతౌ,ఉపేయుషి='ఆమె కనబడ్డది.'

అని అంటూ కడు సంతసించిన మనసుతో హనుమ దగ్గరకు రాగా (సతి సప్తమి),

దుష్ట-అరేః, పురః, దహనం, చ, నిశమ్య = చెడ్డ వాడైన (తన) శత్రువుయొక్క

నగరాన్ని తగులబెట్టటాన్ని కూడ విని,

పుష్ట-ఆశయః = బలపరచబడిన కోరిక గలవాడై ,

సఖే, అద్య, మే, శుక్, నష్టా, ఇతి = 'మిత్రమా! ఇప్పుడు, నా శోకం పోయింది.' అని

స్పష్టాం, ప్రశంసాం, అపి, వదన్= స్పష్టమైన మెచ్చుకోలును కూడ పలుకుతున్న,

రాఘవః, అవేత్ = రాఘవుడు కాపాడాలి.

ఇది, ప్రస్రవణగిరిమీద ఉన్న రాముడు హనుమంతునిద్వారా సీతాదర్శనలంకాదాహ విషయాలను విని సంతసించటం.

121. సర్వాశాంతరపూరణోచ్చరవణై ర్దుర్వారదేవద్విష-
ద్గర్వాసుక్షపణోత్సుకైః కపివరైః పర్వాయితాయోధనైః
తై ర్వారాశితటే నివిశ్య , నియమీ, స్వర్వాహినీజన్మప-
ద్భా, ర్వాహిన్యధిపం శ్రయ న్నవతు మాం శర్వార్చితో రాఘవః.

టీక: సర్వ-ఆశా-పరిపూరణ-ఉచ్చ-రవణైః = అన్ని దిక్కులను నింపుతున్న పెద్ద కేకలు పెట్టుతున్నవాళ్ళు ( =వాళ్ళతో),

దుర్వార-దేవ-ద్విషత్-గర్వ-అసు-క్షపణ-ఉత్సుకైః = వారింపరాని రాక్షసులయొక్క గర్వాలను ప్రాణాలను, నశింపజేయటానికి ఉత్సుకులైన వాళ్ళు (=వాళ్ళతో),

పర్వాయిత-ఆయోధనైః= యుద్ధం అంటే పండుగ ఐన వాళ్ళు( =వాళ్ళతో), ఐన,

తైః,కపివరైః = ఆ ప్రసిద్ధులైన వానరవరులతో,

వారాశి-తటే, నివిశ్య = సముద్రతీరాన విడిసి,

నియమీ, వాహినీ-అధిపం,శ్రయన్ = నియమం తాల్చి , నదులకు అధిపుడగు సముద్రుడిని ఆశ్రయిస్తున్న (వాడు),

స్వః-వాహినీ-జన్మ-పత్-భూః = ఆకాశగంగయొక్క పుట్టుక గల పాదప్రదేశం ఉన్న (వాడు),

శర్వ-అర్చితః, రాఘవః, మాం, అవతు = శివునిచేత అర్చింపబడ్డవాడు, ఐన రాఘవుడు నన్ను కాపాడాలి.

ఇది, రాముడు వానరసేనతో పోయి సముద్రతీరాన విడిసి, సముద్రుడిని దారి ఇమ్మని వేడటం.

122. మిత్రోద్భూతియుతం విరోధినగరీయాత్రోన్ముఖం త్వాం శ్రితం
మైత్రోక్తేన విభీషణం, హనుమతా తత్రోదితం రక్షతః
శత్రో రప్యనుజే దయాం నిదధతో గోత్రోన్నతిం తన్వతః
కుత్రోదాహృతి రస్తి తాదృశమతేః స్తోత్రోచితాయా స్తవ?

టీక: మిత్ర-ఉద్భూతి-యుతమ్ = (సూర్యుడికొడుకుతో) సుగ్రీవుడితో కలసి (ఉన్న),

విరోధి-నగరీ-యాత్రా=ఉన్ముఖమ్, త్వామ్ = శత్రువు (రావణుడి) నగరంమీదకు దండు పోవటానికి సిద్ధంగా ఉన్న నిన్ను,

మైత్ర-ఉక్తేన, శ్రితమ్ = స్నేహపు మాటలతో చేరిన (విభీషణుడిని),

తత్ర, హనుమతా, ఉదితమ్,విభీషణమ్, రక్షతః =అక్కడ హనుమంతునిచే చెప్పబడ్డ, విభీషణుడిని రక్షించే,

శత్రోః, అనుజే,అపి, దయామ్,నిదధతః= పగవాని తమ్మునిమీద గూడ దయ ఉంచే,

గోత్ర-ఉన్నతిమ్, తన్వతః, తవ = కులపు కీర్తిని పెంచే, నీ యొక్క

స్తోత్ర-ఉచితాయాః, తాదృశ-మతేః = పొగడదగ్గ అటువంటి మనసుకు,

ఉదాహృతిః, కుత్ర, అస్తి ? = ఉదాహరణ ఎక్కడ ఉంది? లేదు.

ఇది, రాముడు విభీషణుడికి ఆశ్రయం ఇచ్చిన ఘట్టం.

123. నిష్ఠాప్రార్థననిష్ఫలీకృతిజలాధిష్ఠానశోషేచ్ఛయా
కాష్ఠామధ్యనివాసిభూతభయకృత్ శ్రేష్ఠాస్త్ర మాయుక్తవాన్ ,
తిష్ఠాహో! విరమేత్యుపేత్య వదతి ప్రేష్ఠానుజే యో ఽశమత్,
ప్రష్ఠానాం ప్రథమో రణేషు స సురజ్యేష్ఠాశ్రితో రక్షతు

టీక: నిష్ఠా-ప్రార్థన-నిష్ఫలీకృతి-జల-అధిష్ఠాన-శోష-ఇచ్ఛయా = నియమంతో అడగటానిని వ్యర్థం చేసిన సముద్రం ఎండిపోవాలనే ఉద్దేశంతో, (నిష్ఠా అంటే, అడగటం అని కూడ. )

కాష్ఠా-మధ్య-నివాసి-భూత-భయకృత్-శ్రేష్ఠ-అస్త్రం, ఆయుంక్తవాన్, యః = దిక్కుల మధ్యన నివసించే జీవులకు వెరపు కలిగించే ఉత్తమాస్త్రాన్ని తొడిగిన ఎవడైతే,

ప్రేష్ఠ-అనుజే, ఉపేత్య = ప్రియమైన తమ్ముడు (లక్ష్మణుడు) వచ్చి (సతి సప్తమి),

అహో!,తిష్ఠ,విరమ,ఇతి,వదతి,అశమత్ = 'ఓహో!ఆగు,మానుకో.' అని పలుకుతూ ఉండగా (సతి సప్తమి) శాంతించాడో,

రణేషు,ప్రష్ఠానాం, ప్రథమః =యుద్ధాలలో ముందు ఉండేవారిలో మొట్టమొదటి వాడు,

సురజ్యేష్ఠ-ఆశ్రితః, సః,రక్షతు = బ్రహ్మచేత ఆశ్రయించబడ్డ వాడు, ఐన అతడు, రక్షించాలి.

ఇది, సముద్రాన్ని దాటాటానిలి తనకు దారిని ఈయని సముద్రుడిమీద రాముడు కోపించటము, లక్ష్మణుడు శాంతింపజేయటము.

124. రామం కీశసమాహృతోపలతరుస్తోమం , సముద్రప్రియా-
సీమన్తాయితసేతునిర్మితిచణశ్రీమన్నలశ్లాఘినమ్,

క్షేమం దేవపతే శ్చ కర్తు మసురగ్రామస్య హర్తుం గతం
శ్యామం తం వపుషి శ్రితో ఽస్మి వినమత్భూమణ్డలీరాజకం

టీక: కీశ-సమాహృత-ఉపల-తరు-స్తోమం = వానరులచేత తేబడిన రాళ్ళ, చెట్ల సమూహములుగలవానిని,
సముద్ర-ప్రియా-సీమంతాయిత-సేతు-నిర్మితిచణ-శ్రీమత్-నల-శ్లాఘినమ్= సముద్రుడి భార్యకు పాపటలాగ ఐన సేతువునునిర్మించటంతో పెరెక్కిన నలుడిని మెచ్చుకొంటున్నవాడిని,
దేవపతేః,క్షేమ, కర్తుం,చ = ఇంద్రుడియొక్క క్షేమాన్ని కలిగించటానికిని, అసుర-గ్రామస్య, క్షేమం, హర్తు, చ,గతం = అసుర సమూహపు క్షేమాన్ని పోగొట్టటానికిని, పెళ్ళిన వాడిని,
వినమత్-భూమండలీ-రాజకమ్=మ్రొక్కుతున్న భూమండలపు రాజులు గలవానిని, వపుషి,శ్యామం, తం,రామ, శ్రితః,అస్మి= శ్యామదేహుడిని, ప్రసిద్ధుడైన ఆ రాముడిని ఆశ్రయించుకొన్నాను.
ఇది సేతుబంధనం, సముద్రతరణం

125. ఖాదంతం ప్లవగాన్ ముఖోద్గతబృహన్నాదం కృతారాతిభీ-
ఖేదం సంయతి కుంభకర్ణ, మహితక్ష్వేదంకరం దుర్గమం ,
యో దంతీవ తరుం న్యపాతయ దహో! మోదం కపీనాం దధత్,
శ్రీదం తం భవభావితం భవహరం కోదణ్డరామం భజే.

టీక: సంయతి= యుద్ధంలో, ప్లవగాన్,ఖాదంతం= వానరులను తింటున్న వాడు (వాడిని), ముఖ-ఉద్గత-బృహత్-నాదం= నోటినుండి పెడబొబ్బలు వస్తున్నవాడు, కృత-అరాతి-భీ-ఖేదమ్= శత్రువులకు భయాన్ని, విషాదాన్ని కలిగించిన వాడు ,

అహిత-క్షోదంకరమ్ = శత్రువులను దుమ్ము దుమ్ము చేస్తున్న వాడు, దుర్గమం, కుంభకర్ణమ్= చేరరానివాడు - ఐన కుంభకర్ణుడిని, అహో! = ఆహా! ఆశ్చర్యం! కపీనాం,మోదం,దధత్ ,యః = వానరులకు సంతోషం కలిగిస్తూ, ఎవడైతే దంతీ, తరుం,ఇవ, అపాతయత్ = ఏనుగు చెట్టును పడగొట్టినట్లు పడగొట్టాడో, శ్రీదం,భవ-భావితం, భవ-హరం = సంపత్ప్రదుడు, శివుడిచేత తలచుకొనబడ్డవాడు, పాపాలను పోగొట్టే వాడు, ఐన తం, కోదండరామమ్,భజే =ఆ కోదండరాముడిని సేవిస్తాను. ఇది కుంభకర్ణవధం.

126. వక్రాత్మన్యథచేంద్రజి త్యరిజయోపక్రాంతహోమే హతే
విక్రాంతేన తవానుజేన, దధతా శక్రారిచిత్తవ్యథామ్,
'ప్రక్రాంతో దశకంఠనాశ' ఇతి హర్షాక్రాంతచిత్తో వదన్,
శుక్రాంతేవసదంతకో విజయతే చక్రాయుధాంశో భవాన్

టీక: అథ= తరువాత, అరి-జయ-ఉపక్రాంత-హోమే, వక్ర-ఆత్మని,ఇంద్రజితి,చ (సతి సప్తమి)= శత్రువులను గెలవటానికి హోమాన్ని ఆరంభించిన కుటిలబుద్ధి ఐన ఇంద్రజిత్తు కూడ , శక్ర-అరి-చిత్త-వ్యథామ్,దధతా, విక్రాంతేన,తవ,అనుజేన, హతే (సతి సప్తమి )= రాక్షసులకు వ్యథను కలిగిస్తూ ఉన్న నీ తమ్ముడిచేత చంపబడగా, దశకంఠ-నాశః,ప్రక్రాంతః,ఇతి, హర్ష-ఆక్రాంత-చిత్తః, వదన్ = 'రావణుడి నాశం మొదలైంది.' అని సంతోషం నిండిన మనస్సుతో అంటూ ఉన్న, శుక్ర-అంతేవసత్-అంతకః,చక్రాయుధ-అంశః = శుక్రుడి శిష్యులను (రాక్షసులను) అంతం చేసేవాడవూ, విష్ణువు అంశమూ ఐన,
భవాన్, విజయతే = నీవు సర్వోత్కృష్టంగా ఉన్నావు.

127. ఇంద్రాశన్యభిభావిరాక్షసపతే స్తంద్రావహా నాశుగాన్
రుంద్రాంభోదనిరంతనిష్పతితవాఃసాంద్రాన్ విముంచన్ రణే
మంద్రాలాపిసురైః స్తుతః సురగణారీన్ ద్రావయన్; త్రాయతాం
చంద్రార్కాగ్నిమరున్నియామకవిభు ర్మాం ద్రాగఘాద్రాఘవః.

టీక: రణే = యుద్ధంలో,
ఇంద్ర-అశని-అభిభావి-రాక్షసపతేః,తంద్రా-ఆవహాన్ = ఇంద్రుడి వజ్రాయుధాన్ని లెక్క చేయని రావణుడికి భయం కలిగించే ( వాటిని) ,
రుంద్ర-అంభోద-నిరంత-నిష్పతిత-వాః-సాంద్రాన్ = పెద్ద మేఘాలనుండి అంతు లేకుండ వెలువడ్డ నీటిలాగ దట్టమైన,
ఆశుగాన్, విముంచన్ = బాణాలను వదలుతున్నవాడు,
సుర-గణ-అరీన్, ద్రావయన్ = రాక్షసులను పారద్రోలుతున్నవాడు,
మంద్ర-ఆలాపి-సురైః,స్తుతః = మెల్లగా మాటాలాడుతున్న దేవతలచేత పొగడబడ్డవాడు ( రావణుడు వింటాడేమో అని భయంతో బిగ్గరగా అనటం లేదు),
చంద్ర-అర్క-అగ్ని-మరుత్-నియామక-విభుః,రాఘవః= చంద్రుడిని సూర్యుడిని అగ్నిని వాయువును శాసించే స్వామి, ఐన రాముడు,
మాం, అఘాత్, ద్రాక్, త్రాయతామ్ =నన్ను పాపంబారినుండి వెంటనే కాపాడు గాక!

128. భార్యాం యో ఽ పజహార తే రహసి, తం చార్యాధ్వదూరం రిపుం,
పుర్యాజౌ సువధం ముమోచిథ, 'పున ర్నిర్యాహి పశ్చా' దితి!
చర్యా సా తవ కీదృశీ ను! జగదాశ్చర్యాహవౌదార్యవాన్
మర్యాదాపురుషోత్తమ స్త్వమసి భోః కార్యా తవైవానతిః

టీక: యః, రహసి, తే, భార్యామ్, అపజహార = ఎవడు చాటుగా నీ భార్యను

అపహరించాడో,

ఆర్య-అధ్వ-దూరమ్, తమ్, రిపుమ్, చ = సత్పురుషుల దారికి/పద్ధతికి  దూరమైన ఆ శత్రువును సైతం,

పురి, ఆజౌ, సువధమ్ = నగరంలో, యుద్ధంలో, సుకరంగా చంపటానికి వీలుగా ఉన్నవాడిని,

"పశ్చాత్, పునః, నిర్యాహి", ఇతి, ముమోచిథ = "తరువాత మరల యుద్ధానికి బయలుదేరి రా." అని, వదలిపెట్టావు.

తవ, సా, చర్యా, కీదృశీ, ను! = నీవు చేసిన ఆ పని ఎటువంటిదో కదా!

భోః, జగత్-ఆశ్చర్య-ఆవహ-ఔదార్యవాన్, త్వమ్ = అయ్యా! లోకాలకు ఆశ్చర్యం కలిగించే ఔదార్యం గల నీవు,

మర్యాదా-పురుష-ఉత్తమః, అసి =పద్ధతులను పాటించటంలో ఉత్తమపురుషుడవు.

తవ, ఏవ, ఆనతిః, కార్యా = నీకే నమస్కారం చెయ్యాలి.

*యుద్ధంలో ఓడిన రావణుడిని చంపక, మరల రమ్మని రాముడు వదలిపెట్టిన ఘట్టం ప్రసక్తి ఇది.*

129. ప్రాప్తే మాతలియంతృకే సురపతే ర్దీప్తే త్వయా స్యందనే,
క్లృప్తే యుద్ధజయప్రదార్కనవనే, గుప్తేషు గుల్మేషు చ,
ఆప్తేష్టానుజసూనునాశనశుచా తప్తేన రుష్టో హృదా,
దీప్తేషూన్ దశకంధరస్త్వభిముఖే దృప్తే త్వయి ప్రాకిరత్.

టీక:  మాతలి-యంతృకే, సురపతేః, దీప్తే, స్యందనే, త్వయా, ఆప్తే ( సతి సప్తమి) = మాతలి సారథిగా ఉన్న, ఇంద్రుడి వెలుగొందిన రథాన్ని నీవు  పొందగా ( = నీచేత పొందబడగా),

యుద్ధ-జయప్రద-అర్క-నవనే, త్వయా, క్లృప్తే ( సతి సప్తమి)= యుద్ధంలో

గెలుపును ఇచ్చే సూర్యస్తోత్రాన్ని నీవు చేసి ఉండగా ( = నీచేత చేయబడగా )

గుల్మేషు, త్వయా, గుప్తేషు, చ ( సతి సప్తమి) = సేనాస్థానాలను కూడ నీవు కాచుకొని ఉండగా ( = నీచేత కాయబడి ఉండగా)

ఆప్త-ఇష్ట-అనుజ-సూను-నాశన-శుచా, తప్తేన, హృదా = తనకు కావలసిన వాళ్ళు ఇష్టులైనవాళ్ళు ,తమ్ముడు, కొడుకులు, చావటంతో కుమిలిన మనసుతో,

రుష్టః, దశకంధరః, తు = కనలిన రావణుడు,

దృష్టే,అభిముఖే,త్వయి = దర్శించి ఎదురై నిలచిన నీ మీద,

దీప్త-ఇషూన్, ప్రాకిరత్ = పదునైన బాణాలను విరజిమ్మాడు.

130. విత్రస్తామరమర్త్యనాగభువనం సత్రక్రియాధ్వంసినం,
పుత్రభ్రాతృవధాకులం దశముఖం గోత్రక్షయాపాదినమ్,
చిత్రం! ఛిన్నసముత్థశీర్ష మసకృత్, జేత్రగ్రణీ స్త్వం ప్రభో!
ధాత్రస్త్రేణ జఘంథ దైవతముదే, వృత్రం యథేంద్రః పురా.

టీక: విత్రస్త-అమర-మర్త్య-నాగ-భువనమ్ = దేవమనుష్యపాతాళలోకాలను భయపెట్టిన (వాడిని),

సత్ర-క్రియా-ధ్వంసినమ్ = యజ్ఞచర్యలను చెడగొట్టే(వాడిని),

గోత్ర-క్షయ-ఆపాదినమ్ = కులనాశనాన్ని కలిగించుకొనే(వాడిని),

పుత్ర-భ్రాతృ-వధ-ఆకులమ్ = కొడుకులు, తమ్ముడు, చావటంతో కలగిపోయి ఉన్న(వాడిని),

చిత్రం! = ఆశ్చర్యం!

అసకృత్, ఛిన్న-సముత్థ-శీర్షమ్, ,దశముఖమ్ = పెక్కు మారులు నరకబడి మొలచిన తలలుగల, దశకంఠుడిని,

ప్రభో!జేతృ-అగ్రణీః ,త్వం = స్వామీ! విజేతలలో అగ్రగామివైన నీవు,

దైవత-ముదే = దేవతల సంతోషంకొరకు (=దేవతలకు సంతోషం కలిగిస్తూ)
పురా, వృత్రమ్, వాసవః, యథా = మునుపు  వృత్రుడిని ఇంద్రుడు చంపినట్లు,
ధాతృ-అస్త్రేణ, (దశముఖమ్) జగంథ = బ్రహ్మాస్త్రంతో (రావణుడిని) చంపావు.

131. యుద్ధానంతర మాగతాం తవ పదం, బద్ధానురాగాం సదా,
శుద్ధామ, ప్యహితాసురేశగృహనిర్బద్ధా మనిచ్ఛన్నివ,
ఇద్ధాం జగ్రహిథా గ్ని శుద్ధిలసితాం వృద్ధాత్మతోషేణ తామ్-,
అద్ధావాక్ప్రచురాంబరస్థదివిజైః శ్రద్ధాళుభిః సంస్తుతామ్,

టీక: యుద్ధ-అనంతరం, తవ,పదం,ఆగతాం,సతీమ్ =యుద్ధం తరువాత నీ దగ్గరకు వచ్చిన భార్యను,
సదా,బద్ధ-అనురాగాం,శుద్ధాం,అపి = నిత్యమూ నీపట్ల అనురాగం  కలది, స్వచ్ఛమనస్కురాలు ఐనప్పటికి,
అహిత-అసుర-ఈశ-గృహ-నిర్బద్ధాం,న-ఇచ్ఛన్,ఇవ =శత్రువైన రాక్షసరాజుగృహంలో నిర్బంధింపబడిన ఆమెను ఒల్లనివాడిలాగ ఉండి,
అగ్ని-శుద్ధి-లసితాం,ఇద్ధాం = అగ్నిశోధనముతో విలసిల్లిన  గొప్పది,
అద్ధా-వాక్-ప్రచుర-అంబర-స్థ-దివిజైః,శ్రద్ధాళుభిః, సంస్తుతామ్, తామ్ = 'ఓహో!' అనే శబ్దాలతో నిండిన ఆకాశంలో నిలచిన, శ్రద్ధాయుతులైన, దేవతలచేత పొగడబడిన ఆమెను,
వృద్ధ-ఆత్మ-తోషేణ, జగ్రహిథ = వర్ధిల్లిన మనస్సంతోషంతో, నీవు చేపట్టావు.

132. శంకామోచితదార! రామ! సహగై ర్లంకాపురాత్ స్వాం పురీం,
లంకాపాలకదత్తపుష్పకగతి స్త్వం కాలవిజ్ఞో గతః

పంకాపేతహృదం, దురుద్ధరమహాహంకారదూరస్థితం,

మాం కార్పణ్యవిహీన మేవ కురు భోః! కిం కామ్య మస్మాత్పరమ్ !

టీక: శంకా-మోచిత-దార ! రామ!= సందేహంబారినుండి భార్యను విడిపించిన వాడా!

రామా!

కాల-విజ్ఞః, (త్వం ) = సమయాన్ని బాగా తెలిసిన (నీవు),

( తిరిగి ఇంటికి చేరవలసిన సమయాన్ని ఎరిగిన వాడవు.)

లంకా-పాలక-దత్త-పుష్పక-గతిః=విభీషణుడు ఇచ్చిన పుష్పకవిమానపు గమనంతో,

సహగైః,లంకాపురాత్,స్వాం,పురీం,గతః,త్వం = అనుచరులతో, లంకానగరంనుండి

నీ అయోధ్యానగరానికి వెళ్ళిన, నీవు,

మాం = నన్ను,

పంక-అపేత-హృదమ్, చ = పాపాలుతొలగిన మనసు గలవానినిగాను,

దురుద్ధర-మహత్-అహంకార-దూర-స్థితమ్ = పెకలింప రానంత గొప్పదైన

అహంకారానికి దూరంగా ఉన్న వానినిగాను,

కార్పణ్య-విహీనమ్, ఏవ,కురు = దైన్యం లేని వానినిగాను, చేయి.

అస్మాత్,పరం,కామ్యమ్,కిం? = ఇంతకంటే వేరేది కోరదగ్గది ఏమున్నది?

133. ఆజ్యావిష్కృతవిక్రమో నరపతివ్రజ్యాస్తవోద్భాసితః ,

పూజ్యాచార్యవసిష్ఠదర్శితవిధే ప్రాజ్యానురక్తప్రజః

సజ్యాజః సహోసోదరో విజయతే రాజ్యాభిషేకే భవాన్

ఇజ్యాకృద్వర! రామ! మాం కురు సదాప్యత్యాజితార్యక్రమమ్ !

టీక: ఆజి-ఆవిష్కృత-విక్రమః = యుద్ధంలో ప్రదర్శించబడిన పరాక్రమం గలవాడవు,

నరపతి-వ్రజ్యా-స్తవ-ఉద్భాసితః = రాజుల సమూహంయొక్క పొగడితలతో

వెలుగొందిన వాడవు, ప్రాజ్య-అనురక్త-ప్రజః, భవాన్ = ఎంతో అనురక్తులైన ప్రజల గలవాడవు,ఐన నీవు, పూజ్య-ఆచార్య-వసిష్ఠ-దర్శిత-విధే, రాజ్యాభిషేకే = పూజ్యుడు,ఆచార్యుడు ఐన వసిష్ఠుడు చెప్పిన విధంగా జరిగిన రాజ్యాభిషేకంలో, స-జ్యా-జః, సహ-సోదరః = సీతతో కలసిఉన్న వాడవు, సోదరులతో కూడి ఉన్న వాడవు ఐ, విజయతే = సర్వోత్కృష్టుడవై ఉన్నావు. ఇజ్యా-కృత్-వర!రామ! = యజ్ఞాలు చేసే వాళ్ళలో శ్రేష్ఠుడా! రామా! మాం, అ-త్యాజిత-ఆర్య-క్రమమ్,కురు! = నన్ను, పెద్దల పద్ధతిని వదలని వాడిని చేయి

134. పాపాచారనిశాచరేశ్వరవశా స్త్రీ పాలనీయా కథం?
నా ऽపాస్తా విభునా, ऽऽదృతేతి జనతాలాపాన్మహీజాం ప్రతి,
తాపా త్త్వం దయితో ऽపి, దౌహృదవతీం భూపావనీం తాం వనే
శాపాస్త్రోత్తమవాటికా స్వదురితాలేపామపి త్యక్తవాన్.

టీక: పాప-ఆచార-నిశాచర-ఈశ్వర-వశా, స్త్రీ,కథం,పాలనీయా ?= ' చెడు పనులు చేసే రాక్షసరాజు అధీనతలో ఉన్న స్త్రీ ఎలా ఏలుకొన దగ్గది?...'
విభునా,న, అపాస్తా. ఆదృతా.ఇతి= 'రాజుచేత వదలబడలేదు. ఆదరించబడ్డది.' అని, మహీజాం, ప్రతి, జనతా-ఆలాపాత్=అని, సీతనుగురించి ప్రజలయొక్క మాటవలన బాధతో,
త్వం,దయితః,అపి = నీవు ఆమె పట్ల ఇష్టుడవే ఐనప్పటికి,
అ-దురిత-ఆలేపామ్, అపి = పాపపు మరక లేని దానినే ఐనా
భూ-పావనీం, దౌహృదవతీం, తాం = భూమిని పావనం చేసేది, గర్భవతిగా ఉన్నది, ఐన ఆమెను,
వనే, శాపాస్త్ర-ఉత్తమ-వాటికాసు, త్యక్తవాన్ = అడవిలో, మునిశ్రేష్ఠుల వాడలలో వదలిపెట్టావు.

135. పశ్చాత్ త్వం హయమేధ మాచరితవాన్ స్వశ్చారిరాడ్వైభవో,
యశ్చాథాత్మసుతోపగీత మశృణో, గ్గీశ్చారు రామాయణం,
దుశ్చారిత్రపరీక్షితాం తవ సతీం ద్యుశ్చారణప్రస్తుతాం
భూశ్చాత్మాలయమాపయత్, బత! తదా ఽభూ శ్చాలితః శుగ్వశః

టీక: పశాత్, స్వః-స్చారి-రాట్-వైభవః, త్వం , హయమేధమ్, ఆచరితవాన్ = తరువాత, ఇంద్రవైభవంగల నీవు అశ్వమేధాన్ని చేసావు.
యః, త్వం, చ, అథ = ఏ నీవైతే ( = నీవు) , ఆ పిమ్మట,
ఆత్మ-సుత-ఉపగీతం,గీః, చారు, రామాయణమ్,అశృణోః =నీ కొడుకులు పాడిన, శబ్దరమణీయమైన రామాయణాన్ని విన్నావో (=విన్నావు).
దుశ్చారిత-పరీక్షితాం, ద్యుః-చారణ-ప్రస్తుతామ్, తవ,సతీమ్ = చెడు నడవడి విషయంలో పరీక్షింపబడి, ఆకసంలో చారణులచేత పొగడబడ్డ నీ భార్యను,
భూః, చ, ఆత్మ-ఆలయమ్, ఆపయత్ = భూదేవేమో తన నిలయానికి తీసుకొనిపోయింది.
బత! తదా, శుక్-వశః, చాలితః, అభూత్ = అయ్యో! అప్పుడు దుఃఖానికి లోగి, నీవు కదలించివేయబడ్డావు!

136.భూత్రాతా ఽథ దశాయుతాధికసమాః కుత్రాప్యతుల్యో ఽభవత్,
పుత్రాధీనకృతావని ర్జిగమిషుః సత్రానుగైః స్వం పదమ్,
యాత్రాం క్షేత్రవిమోచనార్థ మకరోత్ ధాత్రార్థితో, యః ప్రభుః,
సుత్రామాదినుతః స్వధిష్ణ్య మగమత్ స త్రాయతాం మాం సదా.

టీక: అథ, యః,ప్రభుః = ఆ తరువాత, ఏ స్వామి ఐతే,
కుత్ర,అపి, అ-తుల్యః = ఎక్కడ కూడ సాటి లేని వాడై,

దశ-అయుత-అధిక-సమాః భూ-త్రాతా-అభవత్ = పదివేల ఏళ్ళ పైగా రాజుగా ఉన్నాడో ,

ధాత్రా, అర్థితః, స్వం,పదమ్, జిగమిషుః = బ్రహ్మ కోరగా, తన స్థానానికి పోగోరిన వాడై,

అనుగైః, సత్రా, క్షేత్ర-విమోచనాయ,యాత్రాం,చక్రే = అనుచరులతో పాటు శరీరత్యాగానికి (మహాప్రస్థాన)యాత్రను చేసాడో,

సుత్రామ-ఆది-నుతః, స్వ-ధిష్ణ్యమ్, అగమాత్ = ఇంద్రాదులు పొగడగా, తన స్వస్థానానికి చేరాడో,

సః, మాం, సర్వదా, త్రాయతామ్ = అతడు నన్ను ఎల్లప్పుడు కాపాడాలి.

137. చాపారోపితరోపదీపితకరో, రూపాధికో, రాక్షస
స్త్రీపాళీగళరాత్రిసూత్రహరణః, శాపాయుధోపాసితః ,
క్ష్మాపాలాన్వయరత్నహారతరళత్వాపాదిచర్యాద్భుతః ,
పాపాళిక్షపణో మమాస్తు దురితక్షేపాయ భూపాగ్రణీః.

టీక: చాప-ఆరోపిత-రోప-దీపిత-కరః = వింట తొడిగిన బాణంతో వెలుగొందుతున్న చేయిగలవాడు, రూప-అధికః = రూపంలో అధికుడు, రాక్షస-స్త్రీ-పాళీ-గళ-రాత్రి-సూత్ర-హరణః = రాక్షసస్త్రీల మెడలలోని పసపు త్రాళ్ళను పోగొట్టేవాడు, శాపాయుధ-ఉపాసితః = మునులచేత ఆరాధించబడ్డవాడు, క్ష్మా-పాల-అన్వయ-రత్న-హార-తరళత్వ-ఆపాది-చర్యా-అద్భుతః = రాజవంశం అనే మణిహారానికి (తనను) మధ్యమణిగా చేసే చరిత్రతో అద్భుతమైనవాడు, పాప-ఆళి-క్షపణః, భూప-అగ్రణీః = పాపాలను నాశనం చేసేవాడు ఐన రాజాగ్రగణ్యుడు,

మమ,దురిత-క్షేపాయ,అస్తు = నా పాపాలను పోగొట్టు గాక (నా పాపాలను తూలగొట్టటానికి ఉండు/అగు గాక! )

138. కుత్సార్హం సుతదారమందిరధనం మృత్సాసమం నేహతే,
సోత్సాహం తవ చింతనే రఘువరాపత్సాగరోత్తారణ!
త్వత్సాయుజ్యసమాప్తిముఖ్యకరణం హృత్సారసంపత్స్ఫురత్-
సత్సాంగత్య మపేక్షతే మమ మన స్త త్సాంప్రతం దేహి మే

టీక: రఘూవర! ఆపత్-సాగర-ఉత్తారణ! = రఘువరా! ఆపదలనే సముద్రాలను దాటించే వాడా!

తవ-చింతనే,స-ఉత్సాహమ్,మమ,మనః = నీ ధ్యానంలో ఉత్సుకమైన నా మనసు,

కుత్సా-అర్హమ్, మృత్స్నా-సమమ్ = నిందింపదగ్గది, మట్టితో సమానమైనది, ఐన,

సుత-దార-మందిర-ధనమ్, న, ఈహతే = పిల్లలు,భార్య,ఇల్లు,ధనం, అనే సమూహాన్ని కోరటం లేదు.

త్వత్-సాయుజ్య-సమాప్తి-ముఖ్య-కరణం = నీతో ఐక్యాన్ని పొందటానికి ముఖ్యసాధనమైన ,

హృత్-సార-సంపత్-స్ఫురత్-సత్-సాంగత్యమ్, అపేక్షతే = మనోబలంతో విలసిల్లే సజ్జనుల సాంగత్యాన్ని కోరుతున్నది.

సాంప్రతం మే,తత్,దేహి= ఇప్పుడు నాకు దానిని (సత్సాంగత్యాన్ని)ఇవ్వు.

139. స్వత్రాణాయ కళత్రపుత్రభరణాయా త్రార్థలిప్సావశాః
పాత్రాపాత్రవివేకశూన్యమతయో విత్రాసచర్యా అపి,
మిత్రామిత్రవిభేదహీనమతినా మిత్రాన్వయోద్భూతినా
ధాత్రాద్యై ర్వినుత! త్వయైవ జగతాం త్రాత్రా వయం రక్షితాః

టీక: ధాతృ-ఆద్యైః,వినుత! = బ్రహ్మాదులు పొగడిన వాడా!

వయం, అత్ర = మేము, ఈ లోకంలో,

స్వ-త్రాణాయ = మమ్ములను మేము కాచుకొనటానికి,

కళత్ర-పుత్ర-భరణాయ = ఆలుబిడ్డలను పోషించుకొనటానికి,

అర్థ-లిప్సా-వశాః, = ధనాశకులోబడినవాళ్ళమై,

పాత్ర-అపాత్ర-వివేక-శూన్య-మతయః = అవుగాముల తెలివి లేని వాళ్ళమై,

విత్రాస-చర్యాః,అపి = జంకులేని పనులు చేసిన వాళ్ళమైనప్పటికి,

మిత్ర-అన్వయ-ఉద్భూతినా = సూర్యవంశంలో పుట్టిన వాడవైన,

మిత్ర-ఆమిత్ర-విభేద-హీన-మతినా = మిత్రము,శత్రువు, అనే భేదం లేని మనసు గలవాడవైన,

త్రాత్రా,త్వయా,ఏవ,రక్షితాః = సంరక్షకుడవైన, నీచేతనే రక్షించబడ్డాము.

140. **నీలప్రాంశుతనుం విశాలనయనం కాలస్ఫురత్కేశ, ము-**
**న్మీలద్దంతరుగర్ధహాసక, మురఃప్రాలంబిహారోజ్జ్వల మ్,**
**స్థూలప్రాయతబాహుయుగ్మ, మవలగ్నాలగ్నపీతాంశుకం,**
**శ్రీలం, వాయుసుతాశ్రితాంఘ్రి, మురుసచ్ఛీలం భజే రాఘవమ్.**

టీక: నీల-ప్రాంశు-తనుమ్ = నీలపురంగుతో పొడవైన శరీరం గలవానిని,

విశల-నయనమ్ = వెడలుపైన కన్నులు గలవానిని,

కాల-స్ఫురత్-కేశమ్ = నల్లగా నిగనిగలాడే జుట్టు గలవానిని,

ఉన్మీలత్-ద్దంత-రుక్-అర్ధ-హాసకమ్ = దంతాల కాంతి వెలువడుతూ ఉండే అర నవ్వు గలవానిని,

ఉరః-ప్రాలంబి-హార-ఉజ్జ్వలమ్ = గుండె మీద వ్రేలుతున్న ముత్యాల గొలుసులతో విరాజిల్లే వానిని,

స్థూల-ప్రాయత-బాహు-యుగ్మమ్ = లావైన పొడవైన కేలు దోయి గలవానిని,

అవలగ్న-ఆలగ్న-పీత-అంసుకమ్ = నదుమునకు చుట్టుకొని ఉన్న పచ్చని పట్టువస్త్రం గలవానిని,

వాయుసుత-ఆశ్రిత-అంఘ్రిమ్ = ఆంజనేయుడు ఆశ్రయించిం అపాదాలు గలవానిని, ఉరు-సత్-శీలమ్, శ్రీలమ్= గొప్ప సత్ప్రవర్తన గలవానిని, సంపదలను ఇచ్చే వానిని, రాఘవమ్, భజే = (అట్టి) రాముడిని, సేవిస్తాను.

141. ఆశ్రిత్య స్వేచ్ఛయోచ్చై రురసి కృతపదా యస్య విద్యోతతే మా
వామే నేత్రే స్వకే యః శశధర మదధా దీక్షణే దక్షిణేఽర్కం
తస్మిన్ లీలావిలోకప్రసరణజనితాఽసంఖ్యవేధోఽణ్డభాణ్డే
లీనం వర్తేత నిత్యం నిరవధికముదే మన్మనో నామ భూయః

- ఇతి సమాప్తోఽష్టప్రాసహరిస్తవనామాఽయం గ్రంథః.-*

(అస్మిన్ శ్లోకే పాదాంతాక్షరేషు 'మార్కణ్డేయః' ఇతి కవే ర్నామ నిబద్ధం.)

టీక: స్వేచ్ఛయా,ఆశ్రిత్య, యస్య,ఉరసి,కృత-పదా, మా,ఉచ్చైః,విద్యోతతే = తానై వచ్చి చేరి, ఎవని ఉరమున చోటు చేసుకొని, లక్ష్మి మిక్కిలి ప్రకాశిస్తూ ఉంటుందో, యః, స్వకే, వామే, నేత్రే శశధరమ్,దక్షిణే, ఈక్షణే, అర్కమ్, అదధాత్ = ఎవడైతే తన ఎడమ కంట చంద్రుడిని, కుడి కంట సూర్యుడిని ధరించాడో, లీలా-విలోక-ప్రసరణ-జనిత-అశేష-వేధస్-అండ-భాండే, తస్మిన్ = లీలగా చూచిన చూపుల ప్రసరణంనుండి సమస్త బ్రహ్మాండాలను పుట్టించిన అతడియందు, నిరవధిక-ముదే, మమ, మనః, నామ, భూయః, లీనం, వర్తేత= శాశ్వతానందంకొరకు నా మనస్సు మిక్కిలి లీనమై ఉండుగాక.

అష్టప్రాసహరిస్తవః అనే పేరున్న ఈ గ్రంథం ముగిసింది.

*-*-ఇతి శ్రీః-*-*

## ఉపసంహారః

ఉచ్యతే కవివృత్తాంతం గ్రంథస్యాంతే సమాసతః,

ప్రపంచవ్యవహారాయ, జిజ్ఞాసూనాం కృతే ఽస్త్వితి.

ఆంధ్రః, కుత్ససగోత్రో,

జోగాంబాసుబ్బరాయయోః పుత్రః,

నందవరవంశవిప్రో

మార్కణ్డేయప్రసాదనామా ఽహమ్.

ఋతువేదరత్నచంద్రే (1946)

శాకే ఽబ్దే క్రోధినామ్ని చైత్రే ఽ యమ్ ,

శుక్ల నవమ్యాం గ్రంథః

పూర్ణో వేదాక్షిఖదృశి (2024) హూణే ఽ బ్దే

*-*-ఇతి శమ్ -*-*